RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDiA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 01, సంచిక 354, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -10, గురువారం - 03 - ఏప్రిల్ - 2025 , వెల రూ.5/-

## భారీ నౌకలో వైరస్ కలకలం.. 200 మందికి సోకిన నోరో వైరస్



- సౌతాంప్టన్ నుంచి తూర్పు కరేబియన్ కు బయలుదేరిన 'క్వీన్ మేరీ 2' నౌక
- న్యూయార్క్ చేరుకున్నాక వైరస్ సోకిన విషయం గుర్తింపు
- బాధితులకు చికిత్స అందించి నౌకను శానిటైజ్ చేసిన అధికారులు


## నేపాల్ లో హింస..

### మాజీ రాజు జ్ఞానేంద్రను అరెస్టు చేయాలని ప్రభుత్వ నిర్ణయం!



- ప్రజాస్వామ్య ప్రభుత్వంపై నేపాలీ ప్రజల విముఖత
- మళ్లీ రాచరిక పాలనే కావాలంటూ కొంతకాలంగా ఆందోళనలు
- నిరసన ప్రదర్శనల్లో హింస.. వారం రోజుల కిందట ఇద్దరి మృతి

## ఉగ్రవాద గ్రూపులకు మద్దతు..
## అమెరికాలో విదేశీ విద్యార్థులపై ఏఐ నిఘా



న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత.. అక్కడి విదేశీ విద్యార్థుల పరిస్థితి ఆందోళన కరంగా మారింది. ఎట్నుంచి ఏ ముప్పు వచ్చి మీదపడు తుందోనని వారంతా బిక్కుబిక్కు మంటూ గడుపుతున్నారు. ఈ క్రమంలో దేశ వ్యతిరేక కార్యకలాపాలకు మిగతా..2లో

# రిజర్వేషన్లు కావాలంటే జనాభా తేలాలి: రేవంత్ రెడ్డి

- జంతర్ మంతర్ వద్ద బీసీ సంఘాల ధర్నా
- బీసీల గొంతును వినిపించడానికే కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వెల్లడి
- ఢిల్లీ గద్దెపై ఎప్పుడూ మీరే ఉండరు, వారి ధర్మబద్ధ కోరిక నెరవేర్చండి: సీఎం రేవంత్
- దామాషా ప్రకారం నిధులు, నియామకాలు చేపట్టాలనేది కాంగ్రెస్ నిర్ణయమన్న ముఖ్యమంత్రి



బలహీనవర్గాల లెక్క తేల్చాలని మొరార్జీ దేశాయ్ మండలి కమిషన్ ఏర్పాటు చేశారని, 52 శాతం బలహీనవర్గాలకు 27 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని మండలి కమిషన్ చెప్పిందని తెలిపారు. బీసీల రిజర్వేషన్లకు కేంద్రంలోని బీజేపీ సిద్ధంగా లేదు. మండల్ కమిషన్‌కు వ్యతిరేకంగా బీజేపీ యాత్ర చేసింది. 2025 వచ్చినా జనాభా లెక్కలు తేల్చడం లేదు. బీజేపీ కుట్ర చేసి జనగణన వాయిదా వేస్తూ వచ్చింది..అని సీఎం రేవంత్ ఆరోపించారు.

హైదరాబాద్ : స్థానిక సంస్థలు, చట్ట సభల్లో రిజర్వేషన్లు అమలు చేయాలంటే జనాభా లెక్కలు తేలాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంఘాల ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సందర్భంగా మాట్లాడుతూ, బీసీల గొంతు వినిపించడానికే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జనాభా ఎంత ఉందో మిగతా..2లో

## హెచ్ సీయూ భూముల జోలికి వస్తే ఖబర్దార్..
# ఎంపీ ఈటల హెచ్చరిక





- భూములు అమ్మకపోతే ఒక్కరోజూ కూడా ప్రభుత్వాన్ని నడవలేని పరిస్థితి ఉంది
- యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాలను ఈ ప్రభుత్వం రూ.40 వేల కోట్లకు అమ్మకానికి పెట్టిందని ఫైర్
- యూనివర్సిటీని వదిలి వెనక్కి వెళ్లిపోవాలని, విద్యార్థులపై నమోదు చేసిన కేసులు కొట్టివేయాలని ఆయన డిమాండ్

హైదరాబాద్ : రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా దివాళా తీసిందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. భూములు అమ్మకపోతే ఒక్కరోజూ కూడా ప్రభుత్వాన్ని నడవలేని పరిస్థితి ఉందని ధ్వజమెత్తారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మి ప్రభుత్వాన్ని నడపాలనే సిగ్గుమాలిన పనికి రేవంత్ రెడ్డి సర్కార్ ఒడిగడుతోందని దుయ్యబట్టారు. హెచ్ సీయూ భూముల వేలం నిలిపివేయాలని ఢిల్లీలోని తెలంగాణ భవన్ వద్ద టీ బీజేపీ నేతలు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మిగతా..2లో

## నేను ఏది నమ్ముతానో అదే పాటిస్తాను: జగన్



- తాడేపల్లిలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో జగన్ సమావేశం
- విలువలు, విశ్వసనీయతను నమ్మే వ్యక్తిని నేను అంటూ జగన్ ప్రసంగం
- పార్టీ కూడా అలాగే ఉండాలని ప్రతిక్షణం ఆశిస్తున్నానని వెల్లడి

అమరావతి : వైసీపీ అధినేత జగన్ ఇవాళ తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు.

## లోక్‌సభ ముందుకు వక్ఫ్ బిల్లు...
## విపక్షాలపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు కీలక వ్యాఖ్యలు

- వక్ఫ్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన మంత్రి కిరణ్ రిజిజు
- బిల్లులో లేని అంశాలను లేవనెత్తి ప్రజలను విపక్షాలు తప్పుదోవ పట్టించాయన్న మంత్రి
- మైనారిటీల్లో అనవసర భయాలను సృష్టిస్తున్నారని మండిపాటు





న్యూఢిల్లీ : వివాదస్పద వక్ఫ్ (సవరణ) బిల్లు ఎట్టకేలకు లోక్‌సభ ముందుకు వచ్చింది. విపక్షాల నిరసనల నడుమ బుధవారం మధ్యాహ్నం కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు బిల్లును మిగతా..2లో

## అదే జరిగితే అక్కడికి రేవంత్ బుల్డోజర్లను పంపించాలి..



- 'మై హెూమ్ విహంగ' భూములపై కవిత సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ : : హెచ్‌సీయూ భూముల వివాదంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో 'మై హెూమ్ విహంగ' నిర్మాణానికి భూములు కేటా యించామనడంలో మిగతా..2లో

## ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన నాగబాబు



## సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ప్రారంభమైన టీటీడీ సమావేశం



- చంద్రబాబుతో సమావేశమైన టీటీడీ పెద్దలు బీఆర్ నాయుడు, శ్యామలరావు, వెంకన్న చౌదరి
- టీటీడీకి పలు సూచనలు చేయనున్న చంద్రబాబు
- వివిధ అంశాలను చంద్రబాబు దృష్టికి తీసుకెళతామన్న బీఆర్ నాయుడు

అమరావతి : సచివాలయంలో సీఎం చంద్రబాబు గారి అధ్యక్షతన టీటీడీ సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశానికి టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు,ఈఓ శ్యామలరావు, జేఈవో వెంకన్న చౌదరి తదితర అధికారులు హాజరయ్యారు. వేసవి దృష్ట్యా తిరుమలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చంద్రబాబు పలు సూచనలు చేయనున్నారు. తిరుమలలో పెండింగ్ అంశాలపై చర్చించనున్నారు. సీఎం చంద్రబాబు టీటీడీ పూర్తిస్థాయి ప్రక్షాళన, అభివృద్ధి తో పాటు.... తిరుమల పవిత్రత పెంపుదలపై సమీక్ష నిర్వహించనున్నారు.

## కంచె గచ్చి భూములపై నిజనిర్ధారణ నివేదిక పంపండి.. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం ఆదేశం



- ఇప్పటికే ఉన్న కోర్టు తీర్పులను పరిగణంలోకి తీసుకోని ముందుకు వెళ్లాలని సూచించింది
- వాస్తవధార నివేదికతో పాటు సంబంధిత శాఖ తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని స్పష్టం

హైదరాబాద్ : కంచ గచ్చిబౌలి భూములపై వెంటనే నిజ నిర్ధారణ నివేదిక పంపాలని రాష్ట్ర అటవీశాఖ అధికారులను కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వశాఖ ఆదేశించింది. మిగతా..2లో

## తప్పుడు ప్రచారాలు చేస్తే సహించను...
# రెడ్ బుక్ లోకి ఎక్కిస్తా: మంత్రి లోకేశ్

**రిలయన్స్ సంస్థ ఆధ్వర్యాన ఏర్పాటు చేయనున్న కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంటుకు మంత్రి లోకేశ్ భూమిపూజ**

- సీబీఎన్ పీ4 విధానానికి రిలయన్స్ సీబీజీ ప్లాంట్లతో నాంది అన్న మంత్రి
- అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ సింగిల్ టార్గెట్‌గా వెల్లడి
- కనిగిరి ప్రాంతంలోనే 50 సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామన్న లోకేశ్
- త్వరలోనే కనిగిరి ట్రిపుల్ ఐటీకి శంకుస్థాపన చేస్తామని వ్యాఖ్య
- రిలయన్స్ సీబీజీ ప్లాంట్లతో 2.5 లక్షల మందికి ఉద్యోగావకాశాలన్న మంత్రి

2లో



వివరాలు 2లో..

అమరావతి : సీఎం చంద్రబాబునాయుడు చెప్పిన పీ4 విధానానికి రిలయన్స్ సీబీజీ ప్లాంట్స్ నాంది కాబోతున్నాయని, పేదరికం లేకుండా చేయడంలో ఇదొక ముఖ్యమైన అడుగు కాబోతోందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పిసిపల్లి మండలం దివాకరపురంలో రిలయన్స్ సంస్థ ఆధ్వర్యాన ఏర్పాటు చేయనున్న కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంటుకు మంత్రి లోకేశ్ బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ ప్రసంగించారు.

నైపర్ గడ్డితో గ్యాస్

ఎటువంటి నీటివసతి లేని మెట్టప్రాంతంలోని రైతులకు ఈ ప్లాంట్స్ ద్వారా పెద్ద ఎత్తున మేలు జరుగుతుంది. నైపర్ గడ్డితో గ్యాస్ తయారు చెయ్యబోతున్నారు. మిగతా..2లో

నవ శుభోదయ

గురువారం - 03 - ఏప్రిల్ - 2025

# భారీ నౌకలో వైరస్ కలకలం.. 200 మందికి సోకిన నోరో వైరస్

న్యూఢిల్లీ : అమెరికాలో పర్యటనకు బయలుదేరిన ఓ భారీ నౌకలో నోరో వైరస్ కలకలం రేగింది. దాదాపు 200 మందికి పైగా ఈ వైరస్ బారిన పడ్డారని తేలింది. సౌతాంప్టన్ నుంచి బయలుదేరిన 'క్వీన్ మేరీ 2' నౌకలో ఈ పరిస్థితి తలెత్తింది. మార్గమధ్యలో ఈ నౌక న్యూయార్క్ చేరుకున్న తర్వాత ప్రయాణికులకు నోరో వైరస్ సోకిన విషయాన్ని వైద్య సిబ్బంది గుర్తించారు. దీంతో బాధితులకు చికిత్స అందించడంతో పాటు నౌకను పూర్తిగా శానిటైజ్ చేసినట్లు వెల్లడించారు. నౌకలోని యాత్రికులకు వైరస్ సోకిన విషయాన్ని సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీడీసీ) ధ్రువీకరించినట్లు స్థానిక మీడియా కథనాలు ప్రచురించాయి. ఈ పర్యాటక నౌక మార్చి 8న 2,538 మంది టూరిస్టులు, 1,232 మంది సిబ్బందితో సౌతాంప్టన్ నుంచి తూర్పు కరేబియన్ దీవులకు బయలుదేరింది. మార్చి 18న న్యూయార్క్ లో ఆగింది. అప్పటికే పలువురు ప్రయాణికులు అస్వస్థతకు గురికావడంతో వైద్యులు వారిని పరీక్షించారు. వైద్య పరీక్షలలో 224 మంది ప్రయాణికులు, 17 మంది సిబ్బంది నోరో వైరస్ బారినపడినట్లు నిర్ధారించారు. బాధితులకు చికిత్స అందించి, మిగతా ప్రయాణికులకు వైరస్ సోకకుండా నౌకను శానిటైజ్ చేశామని అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఈ నౌక సౌ ముగుస్తుందని వివరించారు.తాంప్టన్ కు చేరువలో ఉంది, ఏప్రిల్ 6న సౌతాంప్టన్ చేరుకోవడంతో టూర్ కాగా, వామిటింగ్ బగ్ గా పిలిచే నోరో వైరస్ వేగంగా వ్యాప్తి చెందే స్వభావం కలిగి ఉంటుంది. బాధితులు వాడిన పాత్రలు, ఆహారం పంచుకోవడం వల్ల వైరస్ ఒకరి నుంచి మరొకరికి సోకుతుంది. చిన్నా, పెద్దా తేడా లేకుండా అన్ని వయసుల వారికీ ఇది సోకుతుంది. వైరస్ సోకిన 12 గంటల తర్వాత లక్షణాలు బయటపడతాయి. కొందరిలో ఆలస్యంగా కూడా కనిపించవచ్చు. వైరస్ బాధితులు మూడు రోజుల పాటు వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి, వికారం, జ్వరం, తలనొప్పి, ఒళ్లు నొప్పులతో బాధపడతారు. చాలామంది బాధితులు ఎలాంటి చికిత్స అవసరం లేకుండానే కోలుకుంటారని, ఈ వైరస్ ప్రాణాంతకం కాదని వైద్య నిపుణులు తెలిపారు.

## నేపాల్ లో హింస..

### మాజీ రాజు జ్ఞానేంద్రను అరెస్టు చేయాలని ప్రభుత్వ నిర్ణయం!

న్యూఢిల్లీ : నేపాల్ లో రాచరిక పాలనకు మద్దతుగా జరుగుతున్న అల్లర్లు, హింసకు మాజీ రాజు జ్ఞానేంద్ర షానే కారణమని అక్కడి ప్రభుత్వం ఆరోపిస్తోంది. ప్రజలను రెచ్చగొట్టి హింసకు ప్రేరేపిస్తున్నారని విమర్శించింది. అల్లర్లను అణచివేయడానికి జ్ఞానేంద్రను అరెస్టు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ విషయంపై నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలి ఇటీవల పార్లమెంటులో మాట్లాడుతూ.. దేశంలో అల్లర్లకు కారణమైన వారు తప్పించుకోలేరని, మాజీ రాజు జ్ఞానేంద్ర కూడా దీనికి మూల్యం చెల్లించుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వాన్ని కూలదోసేందుకు జ్ఞానేంద్ర కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశానికి మళ్లీ రాజుపాలనను తీసుకురావాలని భావించే వారు ఇప్పుడు జరుగుతున్న హింసకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. అల్లర్లు, హింసను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, విధ్వంసకారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రధాని ఓలి హెచ్చరించారు. కాగా, ఈ విషయంపై మాజీ రాజు జ్ఞానేంద్ర ఓ వీడియో సందేశం విడుదల చేశారు. ప్రజల ఆకాంక్షల, దేశ విస్తృత ప్రయోజనాల కోసం ఏ త్యాగానికైనా తాను సిద్ధమేనని జ్ఞానేంద్ర పేర్కొన్నారు. త్యాగం బలహీనత కాదని చెప్పారు. ఈ రోజుల్లో ప్రజాస్వామ్యం అనేది చేతల్లో కంటే ఎక్కువగా మాటల్లో మాత్రమే కనబడుతోందని ఎద్దేవా చేశారు. నేపాల్ ఆర్థిక పరిస్థితి, యువత వలసలు, విద్యారంగం ఎదుర్కొంటున్న సంక్షోభం తదితర సమస్యలను ప్రస్తావిస్తూ.. గతంలో జరిగిన పొరపాట్లను గుణపాఠంగా ఎప్పుడు సరిదిద్దుకోవాల్సిన సమయం వచ్చిందని జ్ఞానేంద్ర పిలుపునిచ్చారు. దేశం కోసం ఏ త్యాగానికైనా తాను సిద్ధమని ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే సోమవారం నేపాల్ పాలకవర్గ పార్టీలన్నీ సమావేశమై మాజీ రాజును అరెస్ట్ చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం.

## ఉగ్రవాద గ్రూపులకు మద్దతు.. అమెరికాలో విదేశీ విద్యార్థులపై ఏఐ నిఘా

మొదటి పేజీ తరువాయి

పాల్పడుతున్నారని ఆరోపిస్తూ కొందరు విదేశీ విద్యార్థులపై ట్రంప్ యంత్రాంగం బహిష్కరణ వేటు వేసిన విషయం తెలిసిందే. వారు స్వచ్ఛందంగా అమెరికాను వదిలిపెట్టి వెళ్లిపోవాలంటూ వందలాది మందికి యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ (డీఓఎస్) నుంచి ఇటీవలే ఈ-మెయిళ్లు అందాయి. హమాస్ వంటి ఉగ్రవాద గ్రూపులకు మద్దతిస్తున్న విదేశీ విద్యార్థులపై ఏఐ.. ఆందోళనల్లో పాల్గొన్న వారిని, జాతి వ్యతిరేక సందేశాలను సామాజిక మాధ్యమాల్లో షేర్, లైక్ చేసిన వారిని స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లిపోవాలంటూ ఈమెయిల్స్‌లో పేర్కొన్నారు. ఇలా అందుకున్న వారిలో భారతీయులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ట్రంప్ యంత్రాంగం మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. విదేశీ విద్యార్థులపై నిఘా పెట్టేందుకు ఏఐ టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు తెలిసింది. ఉగ్రవాద గ్రూపులకు మద్దతిస్తున్న విదేశీ విద్యార్థులను గుర్తించడంతోపాటు.. సోషల్ మీడియాలో వారికి అనుకూల పోస్టులు పెడుతున్న వారిని గుర్తించేందుకు ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఏఐ టెక్నాలజీతో అంతర్జాతీయ విద్యార్థులపై నిఘా పెట్టే ఈ కార్యక్రమానికి విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో నాయకత్వం వహిస్తున్నారని విదేశాంగ శాఖ సీనియర్ అధికారులు తెలిపారు. 2023 అక్టోబర్ 7న హమాస్ ఇజ్రాయెల్‌పై దాడి చేసిన నాటినుంచి ఇప్పటివరకు వారికి మద్దతుగా ఎవరెవరు సోషల్ మీడియా ఖాతాల్లో పోస్టులు చేశారు, ఎవరు వాటిని లైక్, షేర్ చేశారనే విషయాలు తెలుసుకోవడానికి విదేశీ విద్యార్థుల సోషల్ మీడియా ఖాతాలను స్కాన్ చేస్తున్నట్లు తెలిసింది.

## హెచ్ సీయూ భూముల జోలికి వస్తే ఖబర్దార్.. ఎంపీ ఈటల హెచ్చరిక

మొదటి పేజీ తరువాయి

ఈటల రాజేందర్ యూనివర్సిటీ భూముల అమ్మకం విషయంలో ప్రభుత్వం ఇలాగే ముందుకు వెళ్తే ఖబర్దార్ అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈటల హెచ్చరించారు. ఓ వైపు రాష్ట్రంలో ఆసుపత్రులు, రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించాలంటే స్థలాలు దొరకని పరిస్థితి ఉంటే యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాలను ఈ ప్రభుత్వం రూ.40 వేల కోట్లకు అమ్మకానికి పెట్టిందని ఫైర్ అయ్యారు.

తెలంగాణ భవన్ వద్ద ధర్నా:


హెచ్ సీయూ భూముల విషయంలో తెలంగాణ బీజేపీ ఎంపీలంతా నిన్న కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రధాన్, భూపేంద్రయాదవ్ ను కలిశారని అనుమతులు లేకుండా ఒక్క చెట్టు తొలగించడానికి, పర్యావరణ ధ్వంసం చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని వారు చెప్పారన్నారు. ఇవాళ తెలంగాణ శాసనసభాపక్ష ఆధ్వర్యంలో ఢిల్లీలోని తెలంగాణ భవన్ వద్ద హెచ్ సీయూ భూముల అమ్మకానికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్నామని చెప్పారు. విశ్వవిద్యాలయం భూముల విషయంలో బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు యావత్ పార్టీ శక్తిమేరకు విద్యార్థులకు అండగా నిలుస్తామని చెప్పారు. వెంటనే బుల్డోజర్లు, పోలీసులు యూనివర్సిటీని వదిలి వెనక్కి వెళ్లిపోవాలని, విద్యార్థులపై నమోదు చేసిన కేసులు కొట్టివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

విద్యార్థుల రక్తం కళ్లచూస్తున్నారు:

మా భూములు అమ్మవద్దని, కాంక్రీట్ జంగల్ గా మార్చవద్దని యూనివర్సిటీ విద్యార్థులు మొక్కవోని దీక్షతో పోరాటం చేస్తుంటే రేవంత్ రెడ్డి అక్కడ పోలీసులను ఉసిగొల్పి బుల్డోజర్లతో పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్నారని మండిపడ్డారు. పోలీసుల చేత ఈ ప్రభుత్వం విద్యార్థుల రక్తాన్ని కళ్లచూస్తోందని వారిని ఖైదీలుగా చేస్తున్నారని మండిపడ్డారు. హెచ్ సీయూ విద్యార్థుల పోరాటానికి, యూనివర్సిటీ భూములకు అండగా తెలంగాణలోని మిగతా అన్ని యూనివర్సిటీల విద్యార్థులు సంఘీభావం తెలుపుతున్నారన్నారు.

## నేను ఏది నమ్ముతానో అదే పాటిస్తాను: జగన్

మొదటి పేజీ తరువాయి



కూటమి ప్రభుత్వ ఆగడాలను ధైర్యంగా ఎదుర్కొన్నారంటూ వారిని ఆయన అభినందించారు. "మిమ్మల్ని చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలని నమ్మే వ్యక్తిని. నేను అలాగే ఉంటాను, పార్టీకూడా అలాగే ఉండాలని ప్రతిక్షణం ఆశిస్తున్నాను. నేను ఏది నమ్ముతానో అదే పాటిస్తాను" అని స్పష్టం చేశారు. "ఉప ఎన్నికల్లో మీరు చూసిన తెగువకు, ధైర్యానికి హ్యాట్సాఫ్. మొత్తం 50 చోట్ల ఎన్నికలు జరిగితే, 39 స్థానాలు వైఎస్సార్‌సీపీ గెలిచింది. కార్యకర్తలు తెగింపు చూపారు. తెలుగుదేశం పార్టీకి ఈ స్థానాల్లో ఎక్కడా గెలిచే పరిస్థితి లేదు. వారికి సంఖ్యా బలం లేనే లేదు. కానీ... భయాందోళనల మధ్య ఈ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలనుకుంది. పోలీసులతో భయపెట్టి, బెదిరించారు. ఇన్ని సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నానని చెప్పుకుంటున్న చంద్రబాబుకి బుద్ధిలేదు. వాస్తవంగా ఈ ఎన్నికలను టీడీపీ వదిలేయాలి. కానీ అధికార అహంకారంతో ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని చూశారు. నిజంగా ఇది ధర్మమేనా? న్యాయమేనా?" అని ప్రశ్నించారు. తిరుపతి మున్సిపల్ ఉప ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని, విశాఖపట్నంలో అవిశ్వాస తీర్మానం ద్వారా అక్రమాలకు పాల్పడుతున్నారని జగన్ ఆరోపించారు. రామగిరిలో 10కి తొమ్మిది ఎంపీటీసీ స్థానాలు వైసీపీ గెలుచుకున్నా ఎన్నికలు జరగకుండా అడ్డుకుంటున్నారని, పోలీసులే ఎంపీటీసీలను కిడ్నాప్ చేస్తున్నారని ఆయన అన్నారు. టీపీ నాయకుడు లింగమయ్యను చంపేశారని ఆరోపించారు. ప్రతి నియోజకవర్గంలో చంద్రబాబు ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్నారని జగన్ విమర్శించారు. కుప్పంలో 16 ఎంపీటీసీ స్థానాలకు గాను 16 స్థానాలు వైసీపీ గెలుచుకుంది, అయితే అధికారిని ప్రలోభాలకు గురిచేసి తీసుకెళ్లారని, మిగిలిన 9 మందిని ఎన్నికల కేంద్రానికి వెళ్లనీయకుండా అడ్డుకున్నారని జగన్ ఆరోపించారు. కోరం లేకున్నా గెలిచినట్లు ప్రకటించుకున్నారని ఆయన విమర్శించారు. రాబోయే రోజుల్లో వైసీపీ అఖండ మెజారిటీతో గెలుస్తుందని, కార్యకర్తల కోసం కచ్చితంగా పార్టీ నిలబడుతుందని జగన్ అన్నారు. కోవిడ్ కారణంగా కార్యకర్తలకు తాను చేయాల్సింది చేయలేకపోయానని, జగన్ 2.0లో కార్యకర్తల కోసం గట్టిగా నిలబడతానని హామీ ఇచ్చారు.

# రిజర్వేషన్లు కావాలంటే జనాభా తేలాలి: రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

తెలియకుండా రిజర్వేషన్లు ఇవ్వడానికి వీలులేదని కోర్టులు స్పష్టం చేశాయని ఆయన గుర్తు చేశారు. జనగణనతో పాటు కులగణనను కూడా చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు. దామాషా ప్రకారం నిధులు, నియామకాలు చేపట్టాలనేది తమ పార్టీ విధానమని ఆయన స్పష్టం చేశారు. బీసీలను బలహీనపర్చాలనే ఆలోచన కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి లేదని ఆయన విమర్శించారు. దేశంలో జనగణనతో పాటు కులగణన చేపట్టాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. బీసీల ధర్మబద్ధ కోరిక అయిన 42 శాతం రిజర్వేషన్లను నెరవేర్చాల్సిన బాధ్యత తనపై ఉందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ కమిటీ ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్ మంతర్ వేదికగా బీసీ సంఘాల ధర్నాలో పాల్గొన్న సీఎం రేవంత్ మాట్లాడుతూ.. బీసీల గొంతుక వినిపించడానికి కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. జనాభా తెలియకుండా రిజర్వేషన్లు ఇవ్వడానికి లేదని కోర్టులు చెప్పాయని, స్థానిక సంస్థలు, చట్ట సభల్లో రిజర్వేషన్లు కావాలంటే జనాభా తేలాలని కోరారు. రిజర్వేషన్ల అంశాన్ని రాహుల్‌గాంధీ దృష్టికి తీసుకువచ్చామని, రిజర్వేషన్ల అంశానికి శాశ్వత పరిష్కారం లభించాలని రాహుల్‌గాంధీ చెప్పారని అన్నారు. జనగణనతో పాటు కులగణన చేపట్టాలని, దామాషా ప్రకారం నిధులు, నియామకాలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకున్నదని, అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని రాహుల్‌గాంధీ చెప్పారని అన్నారు. బలహీనవర్గాల లెక్క తేల్చాలని మొరార్జీ దేశాయ్ మండల్ కమిషన్ ఏర్పాటు చేశారని, 52 శాతం బలహీనవర్గాలకు 27 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని మండల్ కమిషన్ చెప్పిందని తెలిపారు. బీసీల రిజర్వేషన్లకు కేంద్రంలోని బీజేపీ సిద్ధంగా లేదు. మండల్ కమిషన్‌కు వ్యతిరేకంగా బీజేపీ యాత్ర చేసింది. 2025 వచ్చినా జనాభా లెక్కలు తేల్చడం లేదు. బీజేపీ కుట్ర చేసి జనగణన వాయిదా వేస్తూ వచ్చింది..అని సీఎం రేవంత్ ఆరోపించారు. బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ కులగణన చేయలేదని, దేశ రాజకీయాలకు దిక్సూచిగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వచ్చిందని తెలిపారు. స్థానిక సంస్థలతో పాటు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని, ప్రభుత్వ పాలన, రాష్ట్ర అభివృద్ధిలో బలహీనవర్గాలు భాగస్వాములు కావాలని అన్నారు. రిజర్వేషన్ల పెంపుదల అనేది కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉందని, అన్ని పార్టీలను సమన్వయం చేసుకుని అసెంబ్లీలో తీర్మానం చేశామని అన్నారు. రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపామని గుర్తు చేశారు. బీజేపీ పాలిత ప్రాంతాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని కోరడం లేదని, తెలంగాణలో బలహీనవర్గాలకు రిజర్వేషన్లు ఇస్తే మోదీకి కష్టమేంటని ప్రశ్నించారు. తెలంగాణలో రిజర్వేషన్లు పెంచుకుంటామని తీర్మానం పంపితే స్పందించలేదని, ప్రధాని తమ ఆలోచనలు పంచుకుంటే గౌరవం ఉంటుందని అన్నారు. గుజరాత్‌లో గుంట భూమి అడగలేదు. మా దగ్గర బలహీన వర్గాల లెక్క ఉంది. ఆమోదం తెలపాలని అడుగుతున్నాం. బీసీ బిల్లుకు ఆమోదం తెలపండి. 10 లక్షల మందితో రాష్ట్రంలో సభ ఏర్పాటు చేసిన సన్నాహం చేస్తాం. ఢిల్లీ గద్దెపై ఎప్పుడూ మీరే ఉంటారని అనుకోవద్దు..అని సీఎం రేవంత్ ఎద్దేవా చేశారు.

## కంచె గచ్చి భూములపై నిజనిర్ధారణ నివేదిక పంపండి.. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం ఆదేశం

మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే ఉన్న కోర్టు తీర్పులను పరిగణలోకి తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించింది. అటవీ చట్టానికి లోబడి వెంటనే చర్యలు తీసుకోవాలని.. వాస్తవధార నివేదికతో పాటు సంబంధిత శాఖ తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జి నగేశ్, రఘునందన్ రావు ఢిల్లీలో కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌ని కలిసిన విషయం తెలిసిందే. కంచె గచ్చిబౌలి భూముల విషయంలో జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తులు అందజేశారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాలు పర్యావరణ, హెరిటేజ్ భూములని తెలిపారు. హైదరాబాద్ పర్యావరణ పరిరక్షణ సమతుల్యతకు ఈ భూములు ఎంతో ప్రయోజనకరం కాబట్టి అనేక రకాల ఔషధ మొక్కలు, వివిధ పక్షి జాతులతో ఆ ప్రాంతమంతా అలరారుతున్నదని చెప్పారు. ఇంతటి విలువైన భూములను రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్‌గా మార్చి రూ.వేలకోట్లు దండుకోవాలని చూస్తున్నదని ఆరోపించారు. హెచ్‌సీయూ విద్యార్థులతో పాటు హైదరాబాద్ ప్రజలంతా ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారని కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌కు తెలిపారు. వెంటనే కంచ గచ్చిబౌలి భూముల విషయంలో జోక్యం చేసుకుని, ఆ భూములను పరిరక్షించాలని కోరిన విషయం తెలిసిందే.

## అదే జరిగితే అక్కడికి రేవంత్ బుల్డోజర్లను పంపించాలి..

మొదటి పేజీ తరువాయి



వాస్తవం లేదన్నారు. ప్రభుత్వ భూముల్లో 'మై హోమ్' నిర్మించినట్లయితే సీఎం రేవంత్‌రెడ్డి బుల్డోజర్ను పంపించాలని డిమాండ్ చేశారు. కానీ మై హోమ్ రామేశ్వర్‌రావు బీజేపీ మనిషి కాబట్టి రేవంత్‌రెడ్డి ఆ ధైర్యం చేయలేరని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి పేదలు, మూగజీవులపైనే బుల్డోజర్లను ప్రయోగిస్తారు.. పెద్ద వాళ్లను మాత్రం ముట్టుకోరని విమర్శించారు. ఇవాళ హైదరాబాద్‌లో ఆమె ఓ న్యూస్ ఏజెన్సీతో మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వ్యవహారంపై పేర్కొంటూ.. హైదరాబాద్‌లో 400 ఎకరాల భూమిని కాపాడింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని చెప్పారు. ఆ భూముల పరిరక్షణ కోసం కేసీఆర్ నిర్ణయం మేరకు న్యాయవాదులు కోర్టులో గట్టిగా వాదనలు వినిపించారని గుర్తు చేశారు. ఇది యూనివర్సిటీ భూమి అని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లవద్దన్న ఉద్దేశంతో బీఆర్ఎస్ ప్రభుత్వం న్యాయ పోరాటం చేసిందన్నారు.

ప్రభుత్వాన్ని నడపలేని స్థితిలో రేవంత్..

ప్రభుత్వాన్ని నడపలేని స్థితిలో సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నారని కవిత ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి చర్యల వల్ల హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పడిపోయింది కాబట్టి 400 ఎకరాల భూమిని విక్రయించాలని నిర్ణయించారని ఆరోపించారు. యూనివర్సిటీ నుంచి తీసుకున్న భూమిని యూనివర్సిటీకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కాంక్రీట్ జంగిల్‌గా మారిన గచ్చిబౌలి ప్రాంతంలో ఈ 400 ఎకరాల్లో కూడా పెద్ద ఎత్తున కంపెనీలు ఏర్పాటు చేస్తే వాతావరణంపై ఎంత ఒత్తిడి పెరుగుతుందో ఆలోచించాలని ప్రభుత్వానికి సూచించారు.

## లోక్‌సభ ముందుకు వక్ఫ్ బిల్లు... విపక్షాలపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు కీలక వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం మంత్రి రిజిజు మాట్లాడుతూ... మంత్రి మండలి ఆమోదం తర్వాతే బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టినట్లు తెలిపారు. బిల్లుపై విపక్షాలు అనవసరంగా వదంతులు ప్రచారం చేశాయని ఆరోపించారు. బిల్లులో లేని అంశాలను లేవనెత్తి ప్రజలను తప్పుదోవ పట్టించాయని మంత్రి విమర్శించారు. మైనారిటీల్లో అనవసర భయాలను సృష్టిస్తున్నారని, 1954లో మొదటిసారి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చిందన్నారు. సవరణ బిల్లుతో మసీదులకు ఎలాంటి నష్టం ఉండబోదని కిరణ్ రిజిజు తెలిపారు. యూపీఏ అధికారంలో ఉంటే ఢిల్లీలోని కీలక స్థలాలు వక్ఫ్ సొంతం అయ్యేవని పేర్కొన్నారు. విలువైన భూములను కాంగ్రెస్ వక్ఫ్‌కు కట్టబెట్టిందని ఆరోపించారు. మసీదుల నిర్వహణపై ఈ చట్టం ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపబోదని స్పష్టం చేశారు. వక్ఫ్ చట్ట సవరణలపై ప్రజల అనుమానాలను నివృత్తి చేస్తామన్నారు.

## ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన నాగబాబు

అమరావతి : : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు జనసేన పార్టీ సీనియర్ నాయకులు, మెగా బ్రదర్ కొణిదెల నాగబాబు . ఎమ్మెల్యే విభాగంలో శాసన మండలికి మెగా బ్రదర్ నాగబాబు ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. ఈ తరుణంలోనే.. ఇవాళ ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేశారు నాగబాబు . శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు ( ).. నాగబాబు చేత ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం శాసనమండలి చైర్మన్ కార్యాలయంలో జరిగింది. జనసేన నాయకులు నాగబాబు తో పాటు మరో నలుగురు సభ్యులు కూడా ఇవాళ ప్రమాణస్వీకారం చేశారు. ఇందులో భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు సోము వీర్రాజు , కావలి గ్రీష్మ, బీద రవిచంద్ర అలాగే బీటీ నాయుడు ఇవాళ ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇది ఇలా ఉండగా... ఇవాళ ప్రమాణ స్వీకారం చేసిన మెగా బ్రదర్ నాగబాబుకు త్వరలోనే బంపర్ ఆఫర్ దక్కనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఏపీ కేబినెట్ లో నాగబాబుకు అవకాశం రాబోతుందని... సమాచారం అందుతుంది. ఎమ్మెల్సీ అయిన నేపథ్యంలో ఆయనకు పర్యాటక శాఖ ఇస్తారని కూడా.. జోరుగా ప్రచారం అయితే సాగుతోంది. ఇప్పటికే ఈ విషయం పై సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు. దీనిపై త్వరలోనే క్లారిటీ రానుంది.

## సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ప్రారంభమైన టీటీడీ సమావేశం



మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఏఐ టెక్నాలజీ తో శ్రీవారి దర్శనం, వసతి తదితర సదుపాయాల కల్పన, అన్యమత ఉద్యోగులను ప్రభుత్వశాఖలకు బదిలీ చేయడం... దేశ, విదేశాల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణం... గత ప్రభుత్వ హయాంలో ఇష్టానుసారం జరిగిన నిధుల కేటాయింపులు... ఏళ్ల తరబడి పాతుకుపోయిన అధికారుల బదిలీలు తదితర కీలక అంశాలను తాను ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళతానని బీఆర్ నాయుడు వివరించారు.

# తప్పుడు ప్రచారాలు చేస్తే సహించను...రెడ్ బుక్ లోకి ఎక్కిస్తా: మంత్రి లోకేశ్

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ భూములకు 15 వేలు, రైతుల భూములకు రూ. 31 వేలు కౌలు కూడా ఇవ్వబోతున్నారు. రైతులతో గడ్డి పెంచి ఇస్తే టన్నుకు నిర్ణీత ధర చెల్లిస్తారు. రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేసే సీబీజీ ప్లాంట్స్ పూర్తిస్థాయిలో పనిచేస్తే ఏటా 110 లక్షల మెట్రిక్ టన్నుల సేంద్రీయ ఎరువు కూడా తయారు అవుతుంది. ఈ ప్లాంట్ల ద్వారా గ్రామీణ యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు రాబోతున్నాయి. నేను ప్రకాశం జిల్లా వచ్చిన ప్రతి సారి మీరు చూపించే ప్రేమ, ఆప్యాయత నేను మర్చిపోలేను. ప్రకాశం జిల్లాలో పేదరికం లేకుండా చెయ్యడమే మా లక్ష్యం. రానున్న ఐదేళ్లలో ఆ లక్ష్యాన్ని సాధించి తీరుతాం.

సీబీజీ హబ్ గా మారనున్న కనిగిరి

ఏపీలో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్స్ పెట్టడానికి రిలయన్స్ ముందుకు వచ్చింది. ఈ రంగంలో 65 వేల కోట్ల పెట్టుబడి పెట్టబోతోంది. దీని ద్వారా 500 ప్లాంట్లు పెట్టడానికి రిలయన్స్ ముందుకు వచ్చింది. తద్వారా 2.5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయి. ప్రకాశం, అనంతపురం, చిత్తూరు, కడపలో 5 లక్షల ఎకరాల బీడు భూమిని వినియోగంలోకి తీసుకురాబోతున్నాం. నేను యువగళం ప్రకారం జిల్లాకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాను. రిలయన్స్ మొదటి సీబీజీ ప్లాంట్ ను కనిగిరిలో ప్రారంభించాను. ప్రకాశం జిల్లాలో ఐదు వేల ఎకరాలు బీడు భూముల ఇచ్చాం. కనిగిరిలో 497 ఎకరాలు కేటాయించాం. కనిగిరి ప్లాంట్ రిలయన్స్ సీబీజీ ప్లాంట్ హబ్ గా మారబోతుంది. ఇక్కడే ఐదు ప్లాంట్స్ రాబోతున్నాయి.

ప్రకాశం జిల్లా నా గుండెల్లో ఉంటుంది

ఉమ్మడి ప్రకాశం జిల్లా అంటే నాకు మొదట గుర్తొచ్చేది పౌరుషం, ప్రేమ. ఇక్కడి ప్రజలకు పౌరుషం ఎక్కువ, ప్రేమ ఎక్కువే. ప్రకాశం జిల్లా ప్రజలకు టీడీపీ అన్నా, చంద్రబాబు అన్నా ఎనలేని ప్రేమ. 2019లో ఎదురుగాలి ఉన్నా టీడీపీని నాలుగు సీట్లలో గెలిపించారు. 2024 లో 10 సీట్లలో టీడీపీ అభ్యర్థులకు ఘన విజయాన్ని చేకూర్చారు. యువగళం పాదయాత్ర చేసినప్పుడు ఇక్కడ ప్రజల కష్టాలు చూశాను. ప్రకాశం జిల్లాలో యువగళం ఒక ప్రభంజనంగా మారింది. నేను ఆ రోజే చెప్పా, మీరు చూపించిన ప్రేమకు రెండింతలు తిరిగి ఇస్తానని. ప్రకాశం జిల్లా నా గుండెల్లో ఉంటుంది అని. 2014లో రాష్ట్ర విభజన జరిగింది. కట్టు బట్టలతో మనం ప్రయాణం ప్రారంభించాం. అందరి ఆమోదంతో అమరావతిని రాజధానిగా ప్రకటించాం. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ ఎజెండాగా పనిచేశాం. అనంతపురంను ఆటోమొబైల్ హబ్ చేశాం. చిత్తూరు, కడపలో ఎలక్ట్రానిక్స్ తయారీ కంపెనీలు తీసుకొచ్చాం. కర్నూలుకు రెన్యూవబుల్ ఎనర్జీ కంపెనీలు తీసుకొచ్చాం. ప్రకాశం జిల్లాకు ఆసియాలోనే అతిపెద్ద పేపర్ మిల్ తీసుకొస్తే ఆ కంపెనీని గత ప్రభుత్వం రానివ్వలేదు. ఉభయగోదావరి జిల్లాలను ఆక్వా రంగంలో నంబర్-1గా నిలబెట్టాం. ఉత్తరాంధ్రను ఐటీ, ఫార్మా హబ్ గా తయారు చేశాం.

గత ఐదేళ్ల పాలనలో విధ్వంసమే!

2019 నుంచి 2024 వరకూ ఏం జరిగిందో మీరంతా చూశారు. రాష్ట్రంలో విధ్వంస పాలన నడిచింది. కొత్త కంపెనీలు తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను తరిమేశారు. లులూ, అమర్ రాజా, హెచ్ఎస్బీసీ, జాకీ లాంటి అనేక కంపెనీలను బెదిరించి బయటకు పంపేశారు. నేను ఆ రోజే ఛాలెంజ్ చేశా... మీరు తెచ్చిన ఒక్క కంపెనీ పేరు చెప్పండి అని. ఇప్పటి వరకూ ఆ సైడ్ నుంచి సౌండ్ లేదు. దేశంలో ఏ పార్టీ చేయని సాహసం మేం చేశాం. ఎన్నికల ముందు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అని చెప్పిన దమ్మున్న పార్టీ టీడీపీ. ఆ హామీ ఇచ్చే ముందు నేను అనేక మందితో మాట్లాడాను. అందరూ నీ ధైర్యం ఏంటి అని అడిగారు. నా ధైర్యం ఒక్కటే... నా బ్రాండ్ ఒక్కటే! దటీజ్ సీబీఎన్ అని చెప్పా. 2024లో సైకో పాలనకు బైబై చెప్పి రాష్ట్ర ప్రజలు ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. గెలిచిన మొదటి రోజు నుండే ఉద్యోగాల వేట మొదలుపెట్టాం. యువగళం పాదయాత్ర నాలో మార్పు తెచ్చింది. జీడీ నెల్లూరు నియోజకవర్గంలో పాదయాత్ర సమయంలో ఒక కుర్రాడు నా దగ్గరకు వచ్చి ఒక తల్లి రోడ్డుపై బోండాలు వేస్తోంది. ఆకలివేస్తోంది, బోండాలు పెట్టమని అడిగా. ఆమెను ఏం కావాలని అడిగాను. మద్యానికి బానిసై నా భర్త చనిపోయాడు, 30వేలకు టిఫిన్ కొట్టు పెట్టుకుని జీవనం సాగిస్తున్నా. ఇద్దరు బిడ్డలను చదివిస్తున్నా. వారికి ఉద్యోగాలు కావాలని కోరింది. మరుసటిరోజే సీఎం చంద్రబాబు నాయుడు ఫోన్ చేసి మ్యానిఫెస్టోలో మొదటిహామీగా 20 లక్షల ఉద్యోగాలు పెట్టాలని కోరాను.

సీబీఎన్ బ్రాండ్ మా ధైర్యం!

మొన్న ఢిల్లీలో ఒక ఇంటర్వ్యూ కి వెళ్లా. అక్కడ యాంకర్ ఒక ప్రశ్న అడిగారు. తెలంగాణకు హైదరాబాద్ ఉంది, తమిళనాడుకి చెన్నై ఉంది, కర్ణాటక కు బెంగుళూరు ఉంది. ఆంధ్రప్రదేశ్ కు ఏమి ఉంది అని అడిగారు. నేను ఆయనకు ఆంధ్రప్రదేశ్ కు చంద్రబాబు ఉన్నారని చెప్పా. ఇప్పటికే 8 లక్షల కోట్ల పెట్టుబడులు, వాటి ద్వారా 5 లక్షల ఉద్యోగాలు కల్పించబోతున్నాం. రిలయన్స్, ఎన్టీపీసీ, ఆర్సెలర్ మిట్టల్, బీపీసీఎల్, టాటా పవర్, టీసీఎస్, ఎల్జీ ఎలక్ట్రానిక్స్, ఇలా అనేక కంపెనీలు రాష్ట్రానికి క్యూకట్టాయి. నా లక్ష్యం ఒక్కటే కుటుంబంలో ఒక్క ఉద్యోగం వస్తే ఆ కుటుంబం పరిస్థితులు మారిపోతాయి. పేదరికం లేకుండా చేయ్యాలి అంటే ఉద్యోగాలు కల్పించాలి. 5 ఏళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే నా సింగిల్ టార్గెట్.

రిలయన్స్ తో బాబుకు ప్రత్యేకమైన అనుబంధం

రిలయన్స్ ఫౌండర్ ధీరూభాయ్ అంబానీతో చంద్రబాబుకు మంచి అనుబంధం ఉంది. జామ్‌నగర్ లో ఉన్న రిలయన్స్ రిఫైనరీ చూడటానికి వెళ్లినప్పుడు చంద్రబాబు టెలికాం రంగంలో విప్లవం రాబోతుంది అని ధీరూభాయ్ అంబానీతో చెప్పారు. చంద్రబాబు గారి సూచనతో రిలయన్స్ టెలికాం రంగంలో పెట్టుబడులు పెట్టారు. ఆ తరువాత ఆ అనుబంధం రిలయన్స్ చైర్మన్ ముఖేశ్ అంబానీతో కూడా కొనసాగుతోంది. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తరువాత నేను ముఖేశ్ అంబానీని, అనంత్ అంబానీని, రిలయన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పీఎంఎస్ ప్రసాద్ ని కలిసి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించాను. ఏపీ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాదు... స్పీడ్ ఆఫ్ డూయింగ్ లో ముందుంటుంది చెప్పాను. 21 రోజుల్లో ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ (ఐసీఈ) తీసుకొస్తానని హామీ ఇచ్చాను. కానీ 30 రోజులు పట్టింది. అడిగిన వెంటనే ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టడానికి అంగీకరించిన ముఖేశ్ అంబానీ, అనంత్ అంబానీ, రిలయన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పీఎంఎస్ ప్రసాద్ కు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

కనిగిరి ట్రిపుల్ ఐటీకి త్వరలోనే శంకుస్థాపన

ప్రకాశం జిల్లాలో ఎప్పుడు వచ్చినా నా పాదయాత్ర గుర్తొస్తుంది.



నాపై చూపిన ప్రేమ, అభిమానం ఎప్పుడూ మర్చిపోను. కనిగిరిలో ట్రిపుల్ ఐటీకి త్వరలోనే శంకుస్థాపన చేస్తా. కనిగిరి రైల్వే ప్రాజెక్టుకు ఏప్రిల్ లో అవసరమైన నిధులిస్తాం. ఆగస్టులో సీఎంను రప్పించి రైల్వేప్రాజెక్ట్ పనులు ప్రారంభిస్తాం. మినిలపొలం వెలుగొండ పనులు పూర్తిచేసి చివరి ఎకరాకు సైతం సాగునీరు అందిస్తాం. తాగునీటి శాఖ మంత్రి, నా సోదరుడు పవన్ కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి ఆగిపోయిన జల్ జీవన్ మిషన్ పనులను ప్రారంభించారు. రాబోయే రోజుల్లో ప్రతిగడపకు తాగునీరు అందిస్తాం. వైసీపీ నాయకుల దుష్ప్రచారం చూస్తుంటే జాలేస్తోంది. వారు చేయరు, చేసేవాళ్లను చేయనీయరు. బయోగ్యాస్ ప్లాంట్లపై అపోహలు సృష్టిస్తున్నారు. అనవసరంగా అడ్డుపడితే ఎర్రబుక్ లోకి ఎక్కిస్తా. నేను మంచి పనిచేసేటపుడు అడ్డుపడితే వదిలిపెట్టను. అధికారంలోకి వచ్చిన 10నెలల్లోనే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుతో ప్రకాశం జిల్లాకు వచ్చా. తప్పుడు ప్రచారం చేస్తే ఎవరిని వదిలిపెట్టను. ఆనాడు బీసీ గర్జన పేరుతో మేం ప్రకాశం జిల్లాలో కార్యక్రమం పెడితే ఉదయభాను యాంకర్ గా వచ్చారు. ఆనాడు బీసీ సోదరులపై దాడులను నిరసిస్తూ యువగళంలో ట్రోల్ చేశారు. బీసీ నేతలపై దొంగ కేసులు పెట్టారు. నా పైన కూడా 23 కేసులు పెట్టారు. తగ్గేదే లేదని చెప్పారు. 94 శాతం సీట్లతో మీరు మమ్మల్ని గెలిపించారు. మీకు అండగా నిలుస్తాం.

కనిగిరి నియోజకవర్గంలోనే 50 ప్లాంట్లు

పాదయాత్ర సమయంలో సాయంత్రం సరదాగా కూర్చుని మాట్లాడుకునేవాళ్లం. మన ప్రాంతంలో ఏం మార్పుతేవాలని చెప్పమని చర్చించేవాళ్లం. మా ప్రాంతంలో వలసలకు చెక్ పెట్టాలని ఉగ్ర నరసింహారెడ్డి చెప్పారు. అది గుర్తుపెట్టుకొని నేను, గొట్టిపాటి మొదటి సీబీజీ ప్లాంట్ కనిగిరిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. రిలయన్స్ ఆధ్వర్యాన మొదటి ఐదు సీబీజీ ప్లాంట్లు ప్రకాశం జిల్లాకు తేవాలని నిర్ణయించాం. ఈ ప్రాంత రైతులు 50 వేల ఎకరాలను కౌలుకు ఇస్తారని ఉగ్ర చెప్పారు. చెప్పిన ప్రకారం భూములిస్తే ఇక్కడే 50 ప్లాంట్లు ఏర్పాటు చేస్తాం. గత పరిపాలనలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అవిశ్రాంతంగా పని చేశారు. కనిగిరి ప్రజల కోసం ఆయన కష్టపడ్డారు. ఇక్కడ ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా ఇక్కడే ఉద్యోగాలు కల్పించాలని ఆయన కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, ఆనం రామనారాయణ రెడ్డి, డోలా బాల వీరాంజనేయ స్వామి, చీఫ్ సెక్రటరీ విజయానంద్, ప్రకాశంజిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా, ట్రాన్స్ కో ఎండీ కీర్తి చేకూరి, ఎమ్మెల్యేలు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, కందుల నారాయణరెడ్డి, డివిజ్ విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, ఎంఎం కొండయ్య, ఏలూరి సాంబశివరావు, కాకర్ల సురేశ్, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్, అగ్రికల్చర్ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, యర్రగొండపాలెం ఇన్ ఛార్జి ఎరిక్షన్ బాబు, దర్శి ఇన్ ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ పీఎంఎస్ ప్రసాద్, ఆర్‌బీఎల్ వెంచర్స్ ప్రెసిడెంట్ మారేపల్లి మధువరావు, హరీంద్ర కే త్రిపాఠి, నెక్ క్యాప్ వీసీ అండ్ ఎండీ కమలాకర్ బాబు, సర్పంచ్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# బెంగళూరులో పొంగులేటి ధర్నా





బెంగళూరు(నేటి శుభోదయ): బెంగళూరు–కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలకు నిరసనగా ఫ్రీడం పార్క్ లో జరిగిన బీజేపీ డే–నైట్ ధర్నాలో పాల్గొన్న తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల సహ ఇంచార్జి



డాక్టర్ పొంగులేటి సుధాకరరెడ్డి హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిలో మునిగిపోయింది. ధరలు పెంచేసి ప్రజల నడ్డివిరుస్తోంది – పొంగులేటి సుధాకరరెడ్డి రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు. రైతులు ఆత్మహత్యలుచేసుకుంటున్నా ప్రభుత్వానికి పట్టడం లేదు. –పొంగులేటి సుధాకరరెడ్డి మహిళల మీద అఘాయిత్యాలు, ఆస్పత్రుల్లో సిబ్బంది కొరత ఉంది. కాంగ్రెస్ అరాచక పాలనకు నిరసనగా మాది రామ రాజ్యం – మీది రావణ రాజ్యం పేరుతో ఆంధోళనలుచేపడతాం. పొంగులేటి సుధాకరరెడ్డి

# నిరుపేదలకు వరం సన్నబియ్యం పథకం

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

### ఆరుట్లలో ఘనంగా సంబరాలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 1 (నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకం నిరుపేదలకు వరం లాంటిదని పేదలందరు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం రోజున ఆరుట్ల గ్రామంలోని మూడు రేషన్ షాపుల వద్ద లబ్ధిదారులకు స్వీట్లు పంచుతూ ఘనంగా సంబరాలు చేసుకుంటూ సన్నబియ్యం పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ప్రజల హృదయాల్లో నిలిచిపోతుందని పేద ప్రజల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకుంటున్న పథకాల వల్ల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ మాజీ ఎంపిటీసీలు కావలి శ్రీనివాస్ లాలగారి శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షకార్యదర్శులు రావుల భాషయ్య దాసరమోని రమేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహా బుట్టి కృష్ణ మార లక్ష్మణ్ కంబాలపల్లి బుగ్గరాములు కోరే బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్డిమల్ల చంద్రయ్య మార సురేష్ అంతటి రాజు గౌడ్ ఎన్నిదుల సురేష్ వస్పరి కుమార్ సుంకరి ప్రవీణ్ మద్దెల గోపాల్ దాసరమోని అశోక్ భాస్కర్ రైనా ఎండి అశ్రఫ్ కావలి దర్శన్ ఇంద్రోజు సుకేశ్వర్ గడ్డం సత్తయ్య గడ్డం మల్లేష్ మారగోని శివ ఎన్నిదుల మహేష్ డాక్టర్ దశరథ ఎండి జాఫర్ ఎండి అఖిల్ తదితరులు పాల్గొన్నారు

## పగడాల విఘ్నేష్, వినయ్ లను అభినందించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి..



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 1 (నేటి శుభోదయ): జాతీయ స్థాయి ఉడ్ బాల్ పోటీల్లో 'రజత, బ్రౌంజ్' పతకాలు కైవసం చేసుకున్న పగడాల విఘ్నేష్, వినయ్ కు అభినందనలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ . మంగళా వారం ఇబ్రాహీం పట్నం లొ విఘ్నేష్ వినయ్ కి షాల్వతో సత్కరించారు.మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ. మహారాష్ట్ర లోని నాగపూర్ జిల్లాలో 22.03.2025 నుంచి 26.03.2025 తేదీ వరకు జరిగిన జాతీయ స్థాయి 13వ సబ్ జూనియర్ ఉడ్బాల్ ఛాంపియన్స్ టోర్నమెంట్లో ప్రముఖ ఉడ్బాల్ కోచ్ ఎండీ రహిమత్ దగ్గర కోచింగ్ తీసుకున్న మంచాల మండల చెన్నారెడ్డిగూడ గ్రామానికి చెందిన పగడాల విఘ్నేష్ యాదవ్, యచారం మండలం తక్కల పల్లి కి చెందిన వినయ్ అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం తరపున జాతీయ స్థాయి ఉడ్బాల్ టోర్నమెంట్లో అండర్ 15, సబ్ జూనియర్, బాలురు విభాగంలో సింగిల్ ఈ ఈవెంట్లో సెమీ ఫైనల్లో తెలంగాణ రాష్ట్రం జట్టు వర్సెస్ మధ్యప్రదేశ్ రాష్ట్ర జట్లతో హెరీరా హెూరీగా పోరాడి మూడోవ స్థానం సాధించిన పగడాల విఘ్నేష్ యాదవ్,వినయ్ 'రజత, బ్రౌంజ్' పతకాలు కైవసం చేసుకోవడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చీడెడ్ మాజీ సర్పంచ్ రమాకాంత్ రెడ్డి, చెన్నారెడ్డి గూడా మాజీ సర్పంచ్ చీమల జంగయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు స్నేహితులు పాల్గొన్నారు.

## యూనివర్శిటీ భూములను కాపాడాలి - సిపిఎం



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 2 (నేటి శుభోదయ): హైదరాబాదు సెంట్రల్ యూనిర్సిటీ భూములను కాపాడాలి సిపిఎం పోల్కంపల్లి గ్రామ కార్యదర్శి ఆమనగంటి నరసింహ అన్నారు. హైదారాబాద్ సెంట్రల్ యూనిర్సిటీలో జరిగిన సిపిఎం నాయకుల అక్రమ అరెస్టులకు నిరసమనగా ఇబ్రహీంపట్నం మండల పరదిలోని పోల్కంపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భగా గ్రామ కార్యదర్శి ఆమనగంటి నరసింహ మాట్లాడుతూ. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని వేలం వెయ్యోద్దని యునివర్సిటీ విద్యార్థులు విద్యార్థి సంఘం నాయకులు నిర్వహిస్తున్న పోరాటానికి ప్రజాస్వామ్యవాదుల మద్దతు ఇచ్చి భావితరాల కోసం 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని రక్షించాలని అన్నారు. భూమిని వేలం విషయాన్ని వెంటనే విరమించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శులు పి. స్వామి,పి.యాదయ్య, ఎం. కరుణాకర్ రెడ్డి,నాయకులు కే. ఇస్తారి,పి.వెంకన్న,డి.బాలయ్య, కే. శ్రీనివాస్,పి.దనేశ్వర్, పులయాదయ్య, పి.నవీన్,కే.దానంజీ, ఎ.పాండు, సిహెచ్.యాదయ్య,డి.శివ , కావలి శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, ఏప్రిల్ 02, (నేటి శుభోదయ),: శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కళ్యాణ మహెూత్సవాన్ని వీక్షించడానికి భద్రాచలానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా అన్ని శాఖల అధికారులు వారికి అప్పగించిన పనులను బాధ్యత గా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ అన్నారు. బుధవారం భద్రాచలం లోని సబ్ కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణ మహెూత్సవ వేడుకలు విజయవంతం అవ్వడానికి సంబంధిత శాఖల అధికారుల తరపున జరుగుతున్న ఏర్పాట్లపై శాఖల వారీగా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత వైభవోపేతంగా ఎక్కడా లేని విధంగా సీతారాముల వారి కళ్యాణం జరిగేటువంటి పవిత్ర స్థలం మన భద్రాచలం పుణ్యక్షేత్రమని అన్నారు. ఈ క్షేత్రంలో కొన్ని దశాబ్దాల తరబడి సీతారాముల వారి కళ్యాణం ఆనవాయితీగా జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. కళ్యాణమహెూత్సవాన్ని ప్రత్యేకంగా కానీ పరోక్షంగా వీక్షించిన భక్తులకు ఎంతో పుణ్యం వస్తుందని వేదాల్లో చెప్పడం జరిగిందని అన్నారు. పెద్ద ఎత్తున



భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున పూర్తి స్థాయి లో భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మంచినీరు, చలువ పందిళ్లు, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఫాగ్ లిస్ట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు కళ్యాణ వేడుకలు వీక్షించేందుకు 26 సెక్టార్లు ఏర్పాటుతో పాటు ప్రతి సెక్టార్ లో ఎల్ ఈ డి టివిలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కళ్యాణ వేడుకలకు విచ్చేయు భక్తులకు స్వామి వారి కళ్యాణ వేడుకలు వీక్షించి జన్మ జన్మల పుణ్యాన్ని పొందేలా అధికారులు కృషి చేయాలని ఆయన అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం పట్టాభిషేకం మహెూత్సవాన్ని పురస్కరించుకొని దేవస్థానం తరపున మార్చి 30 నుండి ఏప్రిల్ 12 వ తారీకు వరకు బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనాయని, కళ్యాణం జరిగే ముందు రోజు స్వామివారి ఎదుర్కోళ్ల కార్యక్రమం ఉంటుందని, భక్తుల సౌకర్యార్థం 75% ఆన్లైన్లో టికెట్లు అందుబాటులో ఉంచామని, భక్తులకు లడ్డు ప్రసాదంతో పాటు మహా ప్రసాదం కూడా అందించడానికి ప్రణాళికలు రూపొందించామని, తలంబ్రాల కౌంటర్లు 80 వరకు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి ఆర్టీసీ బస్సులో భక్తులకు కేజీ చొప్పున తలంబ్రాలు అందిస్తున్నామని, సేవల ద్వారా ఆర్టీసీ, పోస్ట్ ఆఫీస్ ద్వారా బుక్ చేసుకున్న వారికి ఇండియన్ ప్రకారం అందిస్తామని అన్నారు. సీఎం రాక కోసం మూడు హెలిప్యాడ్లను సిద్ధం చేస్తున్నామని ఆర్డబ్ల్యూఎస్ మెడికల్ డిపార్ట్మెంట్ ద్వారా అక్కడ అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, కళ్యాణం మరియు పట్టాభిషేకం జరిగే రెండు రోజులు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, జనరేటర్ ను కూడా మిథిలా స్టేడియంలో అందుబాటులో ఉంచుకుంటున్నామని, ఆర్డబ్ల్యూఎస్ ద్వారా భక్తులకు, పార్కింగ్ ఏరియాలలో మరియు సెక్టార్లలో మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు అందిస్తున్నామని, గ్రామ పంచాయతీ ద్వారా శానిటేషన్ తో పాటు భద్రాచలంలోని 25 పాయింట్లు మంచినీటి సౌకర్యంతో పాటు, 15చోట్ల 162 టాయిలెట్లు, మూడు మొబైల్ టాయిలెట్లు ఏర్పాట్లు చేశామని, 560 మంది సిబ్బంది అందుబాటులో ఉంచుకున్నామని అన్నారు. భక్తులు గోదావరి లోకి వెళ్లకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేశామని, లైఫ్ జాకెట్లు, లైఫ్ బాల్స్, 20 మంది గజ ఈతగాళ్లను, రిస్క్ బోట్స్ 15, గోదావరిలో ప్రమాద సూచికలను ఏర్పాట్లు చేసి ప్రజలు ఎవ్వరు గోదావరి లోపల వెళ్లకుండా ప్రత్యేక నిగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అగ్నిమాపక శాఖ ద్వారా భద్రాచలం పట్టణంలోని ముఖ్యమైన కూడళ్లలో కళ్యాణం జరుగు ప్రదేశాలలో ఆరు ఫైరింజన్లు ఏర్పాట్లు చేస్తున్నామని, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా భద్రాచలం, పర్ణశాల, హెలిపాడ్, వాహనాల పార్కింగ్ స్థలాలలో కలుపుకొని 13 మెడికల్ క్యాంపులు, 05 అంబులెన్సులు,30 మంది ఫీల్డ్ స్టాఫ్, ఏరియా ఆసుపత్రి లో ప్రత్యేక వార్డు ఐసీయూ 24 గంటలు పని చేసే అంబులెన్స్ తో పాటు ఓఆర్ఎస్ పాకెట్లు అన్ని జబ్బులకు మందులు అందుబాటులో ఉంచుతున్నామని, ఎక్సైజ్ శాఖ ద్వారా 6, 7 తేదీలలో బార్ షాపులు మరియు బెల్టు షాపులు అన్నింటిని క్లోజ్ చేస్తామని, నాలుగు చోట్ల మొబైల్ చెక్పోస్టులు ఏర్పాటు చేసి గట్టిగా పెడుతున్నామని అన్నారు. అధికారులు భక్తులు మాత్రమే స్వామి వారి కళ్యాణం వీక్షించే విధంగా చూడాలని, కుటుంబ సభ్యులకు గానీ, బంధువులకు గాని ప్రాధాన్యత ఇవ్వకూడదని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జేసి వేణుగోపాల్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీవో దామోదర్ రావు, దేవస్థానం ఈవో రమాదేవి మరియు వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి సర్దార్ పాపన్న వర్ధంతి..



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 2 (నేటి శుభోదయ): బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న 315వ వర్ధంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని బి.సి.సంక్షేమ శాఖ కార్యాలయంలో బి. సి. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సర్దార్ సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న తెలంగాణ వీరుడు, తెలంగాణ ప్రజల ఆత్మగౌరం. తెలంగాణలో మొగలాయి విస్తరణను తొలిసారిగా అడ్డుకున్నది సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. అతి సామాన్యమైన జీవితం నుంచి అత్యంత ఉన్నత స్థాయికి ఎదిగిన వ్యక్తి అని, కల్లుగీత కార్మికుడైన సర్దార్ సర్వాయి పాపన్న సైన్యాన్ని సమకూర్చుకుని, రాజులను ఎదిరించి, యుద్ధాలు చేసి, రాజ్యాలను స్థాపించి, పరిపాలించడం చరిత్రలో ఓ అరుదైన విషయం అని అన్నారు. సర్వాయి పాపన్న యాదృచ్ఛికంగా జరిగిన ఓ ఘటన నుంచి సొంత సైన్యాన్ని సమకూర్చుకుని మొఘలాయిలను ఎదురించిన మొట్టమొదటి తెలంగాణ రాజు సర్దార్ సర్వాయి పాపన్న అని, ఆ తర్వాత 33 రాజ్యాలను స్థాపించాడన్నారు. జీవించినన్ని రోజులూ రాజుగానే జీవించాడన్నారు. అలాంటి అద్భుత వ్యక్తి మన తెలంగాణ ప్రజలందరికీ ఆదర్శ ప్రాయుడని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి బి. కేశురాం, కలెక్టరేట్ ఏఓ సునీల్, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు పి. రమేష్, వై. మాధవ రెడ్డి, కుల సంఘం నేతలు బోయపల్లి సుధాకర్ గౌడ్, నర్సింహ గౌడ్, బండి రాజు గౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ శంకుస్థాపనకు ఆకుపాటి ఆధ్వర్యంలో భారీగా తరలిన టిడిపి శ్రేణులు



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి పామూరు): కనిగిరి నియోజకవర్గం పిసి పల్లి మండలం దివాకరపురం లో రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ శంకుస్థాపన రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 12 నుంచి 13 వేల మంది టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో పామూరు పట్టణ రెండో ఎంపీటీసీ టిడిపి యువ నాయకులు ఆకుపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో ఏడు కార్లు ఒక బస్సు ను ఏర్పాటుచేసి భారీగా జన సమీకరణ చేశారు. వాహనాల ద్వారా బయలుదేరిన టిడిపి నాయకులు కార్యకర్తలకు ఆకుపాటి వెంకటేష్ ఉదయం టిఫిన్, మినరల్ వాటర్, మజ్జిగ అందజేశారు. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గం లో కోట్లాది





రూపాయల అభివృద్ధి పనులు ఒకవైపు జరుగుతుండగా, మరొకవైపు భారీ రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ రావడం కనిగిరి నియోజకవర్గం ప్రజల అదృష్టం అని అన్నారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాలనలో కనిగిరి కి మహర్దశ కలగడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆకుపాటి మిత్రులు, మహిళలు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## విస్సన్నపేటలో బిసి ఓసి కార్పొరేషన్ లోన్ మేళా

### యండిఓ చిన రాట్నాలు

విస్సన్నపేట:నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్): విస్సన్నపేట మండల కార్యాలయంలో ఈ రోజు బిసి



ఓసి కార్పొరేషన్ లోన్లకు సంబంధించి లేదా బ్యాంక్ మేనేజర్ల ఆధ్వర్యంలో అర్జీల స్వీకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ ఈ కార్యక్రమానికి సుమారు 1200 మందికి పై చిలుకు అర్జీలను ఆన్లైన్ ద్వారా నమోదు జరిగినట్లు యండిఓ చినరాట్నాలు తెలియచేసారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు జరిగిన లోన్ మేళాను బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మిగిలిన వారిని కూడా అనుసంధానం చేస్తూ నిర్వహించగా అందులో మొత్తంగా 67 యూనిట్స్ మాత్రమే ప్రభుత్వం అనుమతి ఇవ్వగా ఆన్లైన్ ద్వారా నమోదు చేసిన 1200 మంది పై చిలుకు అర్జీదారులకు లోన్లు ఇవ్వటం సాధ్యం కాదు కాబట్టి ఒక్కొక్క యూనిట్ కి లక్ష రూపాయలకు కుదిస్తూ ఎక్కువ మంది అర్హత కలిగిన వారికి



అవకాశం కల్పించేందుకు ఆలోచన చేసి బ్యాంకర్స్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనటం జరిగింది కనుక వచ్చిన మొత్తం యూనిట్స్ యొక్క మొత్తాని ఈ విధంగా విభజించి జారీ చేసేలా మంచి ఆలోచనతో రూపకల్పన చేయనున్నట్లు అలాగే ఒక్క విస్సన్నపేట నుండే 600 పై చిలుకు అర్జీ దారులు ఆ లోన్ సమ్మేళనములో పాల్గొనటం కూడా దృష్టిలో పెట్టుకొని సాధ్యం అయినంత ఎక్కువ మందికి ఈ లబ్ధి చేకూరేందుకు అవకాశం ఇస్తూ అలాగే గతంలో లబ్ధి పొందిన వారు ఉంటే వాటికి ఈ అవకాశం కల్పించటం సాధ్యం కాదని,సివిల్ స్కోర్ కూడా పరిగణనలోకి తీసుకోవటం జరుగుతుందని,గతంలో డిఫాల్టర్స్ ఉన్న వారిని ప్రక్కన పెట్టే అవకాశం ఉందని మొత్తానికి నిబంధనలకు అన్ని రకాలుగా అర్హత ఉన్న వారికి అవకాశం కల్పించటం జరుకుతుందని ఆయన తెలియచేసారు.

## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హెచ్‌సియూ లో సిపిఎం పార్టీ నాయకుల అక్రమ అరెస్టులను వ్యతిరేకస్తూ యాచారంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం




ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 2 (నేటి శుభోదయ): ఈనిరసన కార్యక్రమం సందర్భంగా సిపిఎం పార్టీ సినియర్ నాయకులు బి మధుసుదన్ రెడ్డి సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు పి అంజయ్య గార్లు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హెచ్‌సియూ లో వున్నా 400 ఎకరాల భూమిని భవిష్యత్తు తరాలకు యూనివర్సిటీ అభివృద్ధి కోసం లేకుండా చేసి వేలకోట్ల రూపాయలకు అమ్మి రాష్ట్ర ఖజానా నింపుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యాహరిస్తుంది. దీన్ని అడ్డుకున్న ప్రజా సంఘాలు ఎస్ఎఫ్ఐ నాయకులను సిపిఎం పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టులు చేయడం తీవ్రంగా కండిస్తున్నాము 400 ఏకరాలాల్లో మూగజీవాలు జాతీయ జంతువు రాష్ట్ర పక్షి జింకలు నెమల్లు ఇతర జీవా లు బుల్డోజర్ల సప్పుడుకు పరుగేడుతూ చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నవి హెచ్‌సియూ లొ వున్నా 400 ఎకరాల భూమిని యూనివర్సిటీ అభివృద్ధి కోసం కేటాయించాలి. భూమి రక్షణ కోసం ఎన్ని కేసులు పెట్టిన జైలుకు పంపిన భయపడేది లేదు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు పి బ్రహ్మయ్య చందు నాయక్ మండల కమిటీ సభ్యులు ఎంజే వినోద్ సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శులు పి రమేష్ ఏ యాదయ్య నాయకలు ఆంజనేయలు నర్సింహా బుగ్గరాములు డీవీకే రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## బోడ కొండ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ

### మాట నిలపెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### మంచాల మండలం వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 2 (నేటి శుభోదయ): మంచాల. మండలం. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మధ్య తరగతి పెద ప్రజలకోసం రేషన్ షాఫ్ ల ద్వారా సరఫరా చేస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని పెద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేసిన మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మధ్య తరగతి పెద ప్రజలకోసం సన్న బియ్యం పంపిణీ చేస్తాం అని చెప్పి మాట నిల పెట్టు కున్న గొప్ప ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.అనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం స్వర్గీయ ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి గారి హయంలో అర్హులైన వారం దరి కీ రేషన్ కార్డులు.పంపిణీ రెండు రూపాయల కిలో బియ్యం పంపిణీ చేసి ఒక మంచి ముఖ్య మంత్రి గా మంచి పేరు తెచ్చు కున్నాడు. కాంగ్రెస్ పార్టీ కి మంచి పేరు తెచ్చాడు అన్నారు అదే బాటలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు పెద ప్రజలకోసం రేషన్ కార్డులు పంపిణీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మొదలు పెట్టి ప్రజలో మంచి పేరు తెచ్చుకున్న ఒక డైనమిక్ ముఖ్య మంత్రి. రేవంత్ రెడ్డి అన్నారు కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ ఎల్లప్పు డూ పెద ప్రజలకోసం పని చేస్తుంది అన్నారు ఈ కార్యక్ర మంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి గుండెమోని. జయమ్మ ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొర్ర పాండు నాయక్ మంచాల సహకార సంఘం డైరెక్టర్. జెనిగె వెంకటేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండలం అధ్యక్షుడు. గుండె మోని. మల్లేష్ ముదిరాజ్ మంచాల మాజీ ఎంపీపీ కొర్ర శ్రీనివాస్ నాయక్ బాలు నాయక్ అంతటి రాజు గౌడ్ రేషన్ డీలర్.ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు

## గ్రూప్ 1 ర్యాంకర్ ను అభినందించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ - 02 ( నేటి శుభోదయ దినపత్రిక): గ్రూప్ - 1 పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన మంథని కి చెందిన విద్యార్థిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన ఛాంబర్ లో తనను కలిసిన గ్రూప్ 1 అభ్యర్థి జక్కుల అరుణ కుమార్ ను అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 1 పోటీ పరీక్షల్లో మంథని మండలం ఖాన్ సాయి పేట గ్రామానికి చెందిన జక్కుల అరుణ కుమార్ రాష్ట్రస్థాయిలో 114వ ర్యాంకు, మల్టి జోనల్ 1 స్థాయిలో 64వ ర్యాంకు సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంతోషం వ్యక్తం చేస్తూ సంబంధిత విద్యార్థిని, అతని తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్ , తల్లిదండ్రులు మల్లేశ్వరి , లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ సోయం ని పరామర్శించిన -దారా



దమ్మపేట ప్రతినిధి దొడ్డా వినోద్ **(నేటి శుభోదయ):** దమ్మపేట మండల మాజీ ఎంపీపీ సోయం ప్రసాదును దమ్మపేట మండల మాజీ వైస్ ఎంపీపీ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు బుధవారం పరామర్శించారు సోయం కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు ఈ నేపథ్యంలో సోయం ప్రసాద్ నివాసానికి వెళ్లి దారా మల్లికార్జునరావు పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకొని త్వరగా కోలుకోవాలని అన్నారు

## పుట్ట మధు వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మండల పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్
ప్రచార కమిటీ చైర్మన్ శ్రీనివాస్
మాజీ యూత్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్




మంథని,పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్-02 ( నేటి శుభోదయ దినపత్రిక ): మంథని పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయం లో బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. పాత్రికేయ సమావేశంలో నాయకులు ఆయిలి ప్రసాద్, ప్రచార కమిటీ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుదుల వెంకన్న, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్ మాట్లాడుతూ.....ఈ ప్రాంత అభివృద్ధి కోసం మంత్రి శ్రీధర్ బాబు చేస్తున్నటువంటి పనులను చూస్తూ



ఓర్వలేక విషం కక్కుతూ, ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతూ ప్రజలను తప్పు దోవ పట్టిస్తూ పత్రిక, మీడియా కు కనబడాలని ఉద్దేశంతో పుట్ట మధు ఉన్నరని ఎద్దేవా చేశారు.మంథని- శివారం గోదావరి నదిపై బ్రిడ్జి ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు, వ్యాపారులకు చిన్న ,సన్నకారు రైతులకు కూరగాయలు గాని ప్రతి ఒక్క వస్తువు అమ్ముకుని జీవన ఉపాధి పొందుతున్నారని నాయకులు అన్నారు.నీకు జ్ఞానం లేదని పెద్ద బాలశిక్ష ఫోస్ట్ ద్వారా పంపిస్తామని జ్ఞానం పెంచుకోవాలని, మంత్రి శ్రీధర్ బాబు మంథని గ్రామంలోనే జన్మించారని నాయకులు అన్నారు.శివారం పరిసర ప్రాంత ప్రజలు మంథని కి వస్తువులుగాని, ఎరువులు గాని ఇతరత్రా పనుల కోసం వస్తు వెళ్తుంటారని బ్రిడ్జి ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని నాయకులు అన్నారు. ఆరెంద గ్రామం వద్ద, బోయిన్ పేట వద్ద బ్రిడ్జి నిర్మాణం చేయలని చెప్తున్నావ్, 10 సంవత్సరాలు నువ్వేం చేశావని , అధికారం పోయకా అభివృద్ధి గుర్తుకు వచ్చిందని ప్రశ్నించారు.రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నది ఎవరో మంథని నియోజకవర్గ ప్రజలకు తెలుసునని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా మంత్రి శ్రీధర్ బాబు కృషి చేస్తున్నారని అన్నారు, ఆరెంద, బోయిన్ పేట బ్రిడ్జి మంత్రి శ్రీధర్ బాబు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే ప్రజలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, బూడిద శంకర్, మంథని సురేష్,రావికంటి సతీష్, సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు,కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ శంకుస్థాపనకు మల్లె బోయిన వారి ఆధ్వర్యంలో భారీగా తరలిన టిడిపి శ్రేణులు



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి పామూరు): కనిగిరి నియోజకవర్గం పిసి పల్లి మండలం దివాకరపురం లో రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ శంకుస్థాపన రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 12 నుంచి 13 వేల మంది టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి



ఆదేశాలతో పామూరు మండలం తిరగలదిన్నె టిడిపి సీనియర్ నాయకులు మల్లె బోయిన బాల బ్రహ్మయ్య, ఆవుల రవణమ్మ లో ఆధ్వర్యంలో వాహనాలను ఏర్పాటుచేసి భారీగా జన సమీకరణ చేశారు. వాహనాల ద్వారా బయలుదేరిన టిడిపి నాయకులు కార్యకర్తలకు మల్లె బోయిన బాల బ్రహ్మయ్య



ఉదయం టిఫిన్, మినరల్ వాటర్, మజ్జిగ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గం లో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు ఒకవైపు జరుగుతుండగా, మరొకవైపు భారీ రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ రావడం కనిగిరి నియోజకవర్గం ప్రజల అదృష్టం అని అన్నారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాలనలో కనిగిరి కి మహర్దశ కలగడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాడే కుటుంబ సభ్యులు, బొట్ల కుటుంబ సభ్యులు పలువురు టిడిపి నాయకులు,మిత్రులు, మహిళలు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పాలపర్తి, అంచూరి ఆధ్వర్యంలో బయోగ్యాస్ ప్లాంట్ శంకుస్థాపనకు భారీగా తరలిన టిడిపి శ్రేణులు



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి పామూరు): కనిగిరి నియోజకవర్గం పిసి పల్లి మండలం దివాకరపురం లో రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ శంకుస్థాపన రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ చేతుల మీదుగా, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 12 నుంచి 13 వేల మంది టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో పామూరు గ్రామపంచాయతీ పరిధిలోని గోపాలపురం టిడిపి నాయకులు పామూరు నీటి సంఘం చైర్మన్ పాలపర్తి రమణయ్య, టిడిపి యువ నాయకులు అంచూరి వెంకట్ రెడ్డి ల ఆధ్వర్యంలో 10 వాహనాలను ఏర్పాటుచేసి భారీగా జన సమీకరణ చేశారు. వాహనాల ద్వారా బయలుదేరిన టిడిపి నాయకులు కార్యకర్తలకు పాలపర్తి రమణయ్య, వెంకటరెడ్డి లు ఉదయం టిఫిన్, మినరల్ వాటర్, మజ్జిగ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గం లో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు ఒకవైపు జరుగుతుండగా, మరొకవైపు భారీ రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ రావడం కనిగిరి నియోజకవర్గం ప్రజల అదృష్టం అని అన్నారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాలనలో కనిగిరి కి మహర్దశ కలగడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు,మిత్రులు, మహిళలు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను ఆదుకోవాలి



పులిచెర్ల,ఏప్రిల్ 02 ,(నేటి శుభోదయ):- ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ప్రభుత్వం వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా బుధవారం పులిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ ఆటిజం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి పోకల తాతయ్య మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ప్రభుత్వం అందించే వివిధ రకాల ప్రోత్సాహకాలను తల్లిదండ్రులు వినియోగం చేసుకోవాలని అన్నారు. ఐ ఈ ఆర్ టి లు వెంకటరమణ, బాలాజీ మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన ఉపకరాలను పిల్లల అభివృద్ధి కోసం ఉపయోగిస్తూ వారి అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఐ ఈ ఆర్ టి. బాలాజీ, సి అర్ పి వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల చరిత్ర తెలిస్తేనే మార్పు సాధ్యం...

ఓటు విలువ తెలిస్తే పాలకులం మనమే ఉండేవాళ్లం

ఓట్లు , సీట్ల కోసం ఏనాడు ఆలోచన చేయలేదు

బీఆర్ఎస్ సర్కార్‌లో మహనీయుల చరిత్రకు కార్యచరణ

సర్వాయి పాపన్న ఉద్యమ స్ఫూర్తిని ముందుకు కొనసాగిస్తం

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని, పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ -02 ( నేటి శుభోదయ దినపత్రిక ): మంథని నియోజకవర్గంలోని ప్రజలు అట్టడుగు వర్గాల కోసం ఆనాడు త్యాగం చేసిన మహనీయుల చరిత్ర తెలుసుకుంటేనే నియోజకవర్గంలో మార్పు సాధ్యమవుతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న వర్థంతి సందర్భంగా మంథని పట్టణంలోని బొక్కలవాగు సమీపంలో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఆనాడు ప్రత్యేక రాష్ట్రం కోసం ఆవిర్భావం చెందిన బీఆర్ఎస్ పార్టీ పోరాటయోధులైన సర్వాయిపాపన్న, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్యలాంటి మహనీయుల స్ఫూర్తి, ప్రొఫెసర్ జయశంకర్ సర్ ఆలోచనా విధానాలతో తెలంగాణ సాధించుకున్నామని తెలిపారు. సాధించుకున్న తెలంగాణానే కొద్ది మేరకే మహనీయుల చరిత్రను చెప్పగలిగామన్నారు. కేసీఆర్ నాయకత్వంలో పదేండ్లలో ఓ వైపు నీళ్లు నియామకాలు, నిధులు సాధించకుంటూనే మరోవైపు చరిత్రకారులు, ఉద్యమకారులతో పాటు బహుజనుల చరిత్రను వెలికితీశామన్నారు. ఆనాడే గోల్కొండ ఖిల్లాను స్వాధీనం చేసుకున్న పోరాటవీరుడు సర్వాయి పాపన్న అని, అది బీసీ వర్గాల ఆత్మగౌరవానికి సంబంధించిందన్నారు. అయితే మంథని నియోజకవర్గం లో మహనీయుల చరిత్రను దాచిపెట్టారని, అనేక ఏండ్లుగా మహనీయుల చరిత్రను తెలుసుకోకపోవడం మూలంగానే చరిత్రహీనులు రాజ్యమేలుతున్నారని అన్నారు. ఇక్కడ రాజ్యాంగం, మహనీయుల చరిత్ర తెలుసుకోకపోవడమే బానిసత్వానికి ముఖ్య కారణ మైందన్నారు. రాజ్యాంగం, ఓటు విలువ తెలిసి ఉంటే మనమే పాలకులుగా ఉండేవాళ్లమని ఆయన గుర్తు చేశారు. ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ మహనీయుల చరిత్రను చాటి చెప్పాలన్నదే తన ముఖ్య ఉద్దేశ్యమని, అయితే తాను ఓట్ల కోసమే మాట్లాడుతున్నట్లు కొంతమంది ఆలోచన చేశారని, కానీ తాను ఓట్లు,సీట్ల కోసం పుట్టలేదనే విషయాన్నిప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు.ప్రస్తుత పాలకుల వైఫల్యాల మూలంగా కనీస సౌకర్యాలు కూడా అందడం లేదని ఆయన అన్నారు. సర్వాయిపాపన్న దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, సావిత్రీబాయి పూలే లాంటి మహనీయులు అంటే ఎవరో తెలువాలని, అప్పుడే నియోజకవర్గంలో మార్పు వస్తుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.సర్ధార్ సర్వాయి పాపన్న ఉద్యమ స్ఫూర్తిని నియోజకవర్గంలో ముందుకు కొనసాగిస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో మాజీ ప్రజాప్రతినిదులు అరెల్లి కుమారు, ఆకుల రాజబాబు, తగరం శంకర్ లాల్, శంకర్ గౌడ్, శ్రీనివాస్,బీ ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## పాస్టర్ ప్రవీన్ మరణానికి చట్టపరమైన న్యాయం జరగాలి



పులిచెర్ల,ఏప్రిల్ 02 ,(నేటి శుభోదయ):- మండలంలోని కల్లూరు బి సి కాలని క్రైస్ట్ చర్చిలో మంగళవారం పాస్టర్ కె ధనరాజ్ ఆద్వర్యములో పాస్టర్లు సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పాస్టర్ ప్రవీన్ పగడాల మరణించిన వార్త విని చాల భాధ పడుతున్నామని, ప్రవీన్ పగడాల మరణము గూర్చి చట్టపరమైన న్యాయం జరగాలని అన్నారు. కుటుంబమునకు ఆదరణ కలగాలని దేవుని యెదుట పాస్టర్లందరు ప్రార్థన చేశారు . భారత దేశము లోని క్రైస్తవుల కు, పాస్టర్లకు భద్రత కావాలని, భారతదేశం శుబింక్షముగా వర్దిల్లాలని యేసయ్యను కోరారు. ఈ కార్యక్రమం లో లో పాస్టర్స్ జార్జి, జాన్సన్, తిమోతి, సంపత్, ప్రతాప్, ప్రేమ్ కుమార్, రాజ్ కుమార్, యత్రయ్య, ఏలియా,ప్రవీన్, దేవిడ్ శివ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా వ్యవసాయ కూలీలపై దాడులు అరికట్టాలి




పులిచెర్ల,ఏప్రిల్ 02 ,(నేటి శుభోదయ):- మండలంలోని మంగళంపేట ఎస్సీ కాలనీ నందు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ పార్వతీ ఆరవర్యంలో బుధవారం అంతర్జాతీయ భూమి లేని కార్మికుల దినం చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బండి పార్వతీ మాట్లాడుతూ 29 ఉండి ఏప్రిల్ 13వ తేదీ వరకు జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ఇక్కడ ఈ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ప్రభుత్వం మిగిలిన భూములు వెంటనే సర్వే చేసి భూమిలేని ఎస్సీ ఎస్టీ మహిళలకు ప్రతి మహిళకు 5 ఎకరాలు చొప్పున పట్టాలు ఇవ్వాలని, మహిళా వ్యవసాయ కూలీలపై దాడులు అరికట్టాలని,ప్రభుత్వ మిగులు భూములు అన్యాక్రాంతం కాకుండా వ్యవసాయ కూలీలను నైపుణ్యత గల కూలీలుగా గుర్తించాలని పేర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి నిత్యవసర వస్తువులు అందజేత

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



మంథని, పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ -02 ( నేటి శుభోదయ దినపత్రిక) : మంథని నియోజకవర్గం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లోని దేవరాంపల్లి గ్రామానికి చెందిన జిముడ దుర్గక్క అనే మహిళకు చెందిన ఇల్లు ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదానికి గురై సర్వం



కోల్పోయిన బాధిత కుటుంబానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ చేయూతనందించారు.ఈ ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత మహిళను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించి ఆమెకు నిత్యావసర సరుకులు, వంట సామగ్రి, 25కిలోల బియ్యం అందజేశారు. అధైర్యపడవద్దు అండగా ఉంటామని ఆమెకు భరోసా ఇచ్చారు. స్థానిక తహశీల్దార్‌కు ఫోన్ చేసి అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన దుర్గక్క కుటుంబానికి తక్షణ సాయం అందించాలని కోరారు.అయన వెంట స్థానిక బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్లీనరీ సమావేశానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాలి

టి యు ఎఫ్ మండల అధ్యక్షులు కాసిపేట సాంబయ్య

మంథని, పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్,ఏప్రిల్ -02 ( నేటి సుబోధయ దినపత్రిక ): పెద్దపల్లి జిల్లా మంథని



మండలంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు కాసిపేట సాంబయ్య ఆధ్వర్యంలో బుధవారం సమావేశం జరిగింది. 2025, ఏప్రిల్ 21 న సికింద్రాబాద్ సీతాఫల్ మండిలో జరిగే రాష్ట్ర కమిటీ నిర్వహించే ప్లీనరీ సమావేశానికి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమావేశానికి మంథని మండల ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మీ యొక్క సహాయ సహకారాలు అందించగలరని మండల కమిటీ నిర్ణయించడం జరిగిందనీ తెలిపారు. సమావేశానికి హాజరై మీ యొక్క పేర్లను నమోదు చేసుకోవాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మంథని విజయకుమార్ డివిజన్ అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు కండల సమ్మయ్య,మండల ప్రధాన కార్యదర్శి జాడి జంపయ్య,మంథని మండల మహిళ అధ్యక్షురాలు మబ్బు ఓదమ్మ, రాష్ట్ర మహిళా కార్యదర్శి ముస్కె ఈశ్వరమ్మ, రాష్ట్ర మహిళా కార్యదర్శి అక్కపాక లక్ష్మి, మంతిని సంపత్, పల్లె రాజయ్య, తాటి బుచ్చయ్య గౌడ్, ముసుకుల ప్రభాకర్ రెడ్డి, మిర్యాల రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు టీ అడ్డా!!!

పేరుకి టీ టైమ్..... లోపల వ్యభిచారం

ఫిర్యాదులు ఉన్న కన్నెత్తి చూడని ఖాకీలు!!!




దూర ప్రయాణాలు చేస్తూ ఒక్కోసారి అలసిపోయి... సేదతీరెందుకు జాతీయ రహదారి పై ఉన్నటువంటి టీ టైమ్ లకు వెళ్తువుంటాం... అయితే ఇక్కడ టీ టైమ్ లో టీ అంటే జనం ఎగబడుతు వుంటారు.... ఇక్కడ టీ!! 500, లెమన్ టీ 1000, మసాలా టీ 2 వేలు నుండి 3 వేలు రూపాయలు... ఇక్కడ అంత ఎక్కువ రేట్లే.... ఇంత రేటా.. అని ఆశ్చర్యపోతున్నారా.. కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం.. జగ్గంపేట నుంచి రాజమండ్రి వేళ్ళు రహదారిలో ఉన్నటువంటి పలు టీ టైమ్ లలో టీ ముసుగులో సాగుతున్న అసాంఘిక కార్యక్రమలు జరుగుతున్న. అంతే కాకుండా ఇక్కడ నుంచి కొంత మంది యూవతీలను నేరుగా విటులు..వద్దకు పంపుతున్నట్లు తెలుస్తుంది సుమారు 25 సంవత్సరాలనుండి 30 సంవత్సరాల యూవతిలతో వ్యాపారాన్ని సాగిస్తున్నరు.. ఇక్కడకి. టీ. త్రాగెందుకు వచ్చిన వారికి యూవతిలతో ఎరా వేసి వ్యభిచారాన్ని సాగిస్తున్నారు. ఎవరికీ ఎటువంటి అనుమానం






రాకుండా గుట్టు చప్పుడు కాకుండా వ్యవహారాన్ని సాగిస్తున్నారు.ఈ టీ టైమ్ లపై అనేక ఫిర్యాదులు వస్తున్నప్పటికి స్థానిక ఖాకీలు దీనిపై చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు అన్న ఆరోపణలు గట్టిగానే వినిపిస్తున్నాయి.స్థానిక పోలీస్ లకు ఫిర్యాదులు ఉన్నప్పటికీ పట్టి పట్టనట్టు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. దీని వలన యూవకులు వ్యభిచార కొరల్లో చిక్కకొని పాడైపోతున్నారు అని గ్రామస్తులు వాపోతున్నారు.. దీనిపై టీ టైమ్ యజమానులను నిలదీసిన వారు చెప్పే సమాధానం... మీరు ఎమ్ చేస్తారో.... చేసుకోండి...మాకు అధికారుల బలం ఉంది అని బహిరంగనే నే పేర్కుంటున్నారు. ఏమి చేస్తారో.. చేస్కోండి.. గట్టిగా మాట్లాడితే మీ పైనే కేసులు పెట్టిస్తాను అని దురుసుగా ప్రవర్తించడం .. ఇక్కడ అధికారులకు డబ్బులు ఇస్తున్నాం అన్ని వాళ్ళు చూసుకుంటారు..మాకేమి డోకా..లేదు..అని టీ టైమ్ దుకాణాదారులు రెచ్చిపోతున్నారు.. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాల్సిన ఖాకీలు చూసి చూడనట్టు వ్యవహరిచడంతో వీరి ఆగడాలకు అంతు లేకుండా పోతుంది.. ఇప్పటికి అయినా ఉన్నతధికారులు స్పందించి తాగు చర్యలు తీసుకుంటారు అని పలువురు వాపోతున్నారు

## శ్రీనివాస్ పార్థివా దేహానికి నివాళులు



మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

మంథని, పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ -02 ( నేటి శుభోదయ దినపత్రిక): పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని సుభాష్ నగర్ కు చెందిన తాటి శ్రీనివాస్ ఆనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్.

## రైతు భరోసా కేంద్రన్ని చర్చ్ గా మార్చిన అధికారులు

అధికారుల నిర్లక్ష్యమా చేతకానితనమా

మల్లేపల్లి లో రైతు భరోసా కేంద్రం ఉందా లేదా??

రైతు భరోసా కి సంబంధిత అధికారులు ఉన్నారా లేరా?

ఎవరిని అడిగి ఇస్తున్నారు ప్రభుత్వ ఆఫీస్ ని ప్రయివేట్ వారికి??

ఎవరి అండ చూసుకుని,రైతు భరోసా కేంద్రంలో చర్చ్ నిర్వాహిస్తున్నారు?

ఫిర్యాదులు ఉన్న పట్టించుకోని అధికారులు




**(నేటి శుభోదయ):** జగ్గంపేట నియోజకవర్గం, గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో ఉన్న రైతు







భరోసా కేంద్రం లో ఆదివారం,ఆదివారం చర్చ్ నిర్వహిస్తున్నట్టు ఫిర్యాదులు ఉన్న సంబంధిత అధికారులు పట్టి పట్టనట్టు. చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నట్టు అన్న ఆరోపణలు గట్టిగానే వినిపిస్తున్నాయి.. అధికారుల నిర్లక్ష్యమా లేదా సంబంధిత అధికారులకుతెలియకుండా జరుగుతుందా అన్నది ప్రశ్నర్థంగా మారింది.. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# శ్రీరామనవమి తిరుకల్యాణం కి బియ్యం వితరణ

**జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఏఇడి ఇండియాఫౌండేషన్ సహకారం తో అందజేత.**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, ఏప్రిల్ 02 (నేటి శుభోదయ): ఏప్రిల్ 6 వ తేదీన దక్షిణ అయోధ్య భద్రాచలం లో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి తిరు కళ్యాణమునకు విచ్చేసిన భక్తులకు అన్నదాన నిమిత్తం జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమెరికాలోని ఏ ఐ డి ఇండియా ఫౌండేషన్ 20 బస్తాలు బియ్యం(5 కింటాళ్ల ) ని భద్రాచలం దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి రమాదేవి కి జేడీ ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయఈఓ మాట్లాడుతూ జేడీ ఫౌండేషన్ కి, అమెరికా లో ఉన్న కూడా భద్రాచలం దేవస్థానం కి బియ్యం అందించిన ఏఐడి ఇండియా ఫౌండేషన్ కి కృతజ్ఞతలు తెలిపారు. జేడీ ఫౌండేషన్ వారు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ, భద్రాచలం పేరు ని నలు దిక్కు లా చాటుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జేడీ ఫౌండేషన్ సభ్యులు హన్సి, సునీత, కడాలి నాగరాజు, యూసుఫ్ మియా, తదితరులు పాల్గొన్నారు.

# మాల్ రెడ్డీ రంగారెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలి..

**ఆర్.ఎం.పి డాక్టర్ల అధ్యక్షుడు అశోక్..**

**శేరిగూడా లో ఆధ్వర్యంలో నిరాహార దీక్ష..**



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 2(నేటి శుభోదయ): రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలో శేరిగూడ గాంధీ విగ్రహం వద్ద నిరాహార దీక్ష చేపట్టిన రాష్ట్ర ఆర్ఎంపి, పి.ఎం.పి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఉక్కుల అశోక్...మరి కొంతమంది ఆర్ఎంపీ డాక్టర్లు..ఈ సందర్భంగా ఉక్కల అశోక్ మాట్లాడుతూ నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాలలో రెండు మూడు మంత్రి పదవులు ఉన్నాయి. కానీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఒకరికి కూడా మంత్రి పదవి రాకపోవడం ఇబ్బందికరంగా ఉందని అన్నారు.రంగారెడ్డి జిల్లాలో సీనియర్ ఎమ్మెల్యేగా ఉన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రంగా రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని తమ సంఘం ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టామన్నారు. రాష్ట్ర రాజధానికి చుట్టుముట్టున్న రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవి ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసం అని కాంగ్రెస్ అధృష్టాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున కరిగే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో సీనియర్ ఎమ్మెల్యే అయినటువంటి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో శేరిగూడ మాజీ సర్పంచ్ గుజ్జు నరసింహారెడ్డి, ఆర్ఎంపీ డాక్టర్లు మల్లేష్ యాదగిరి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# మొగల్ చక్రవర్తి సామ్రాజ్యాన్ని ఎదిరించిన సర్దార్ సర్వాయి పాపన్న నేటి సమాజానికి ఆదర్శం

**గౌడ కుల హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రేనట్ల మల్లేష్ గౌడ్**

**మొయినాబాద్ మండల అధ్యక్షులు బస్వాపురం అంజయ్య గౌడ్**

**మొయినాబాద్ లో ఘనంగా 315 వ వర్ధంతి వేడుకలు**



చేవేళ్ల నియోజకవర్గం మొయినాబాద్ ఏప్రిల్ 2 **(నేటి శుభోదయ):** తెలంగాణ మట్టి పౌరుషానికి ప్రతీక, గోల్కొండ కోటను ఏలిన ధీరుడు, సామాన్యుడిగా జన్మించి బానిసత్వాన్ని ధిక్కరించి దళిత, బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు,ఢిల్లీ సుల్తానులను,మొఘలులను సైతం ఎదిరించి పోరాడిన సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు బుధవారం నాడు మొయినాబాద్ మున్సిపాలిటీ పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న 315న వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా ఆయన చిత్రపటానికి గౌడ కులస్తులందరూ పూలమాలసి నివాళులర్పించారు అనంతరం గౌడ కుల హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రేనట్ల మల్లేష్ గౌడ్ మొయినాబాద్ మండల అధ్యక్షులు బస్వాపురం అంజయ్య గౌడ్ వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పూర్వ వరంగల్ జిల్లా ప్రస్తుత జనగామ జిల్లా రఘునందన పల్లి మండలం కళాశాపురం గ్రామంలో జన్మించాడు తండ్రి పేరునాసగోని ధర్మన్న గౌడ్, చుట్టుపక్కల గ్రామస్తులు గౌరవంతో ధర్మన్న దొర అనేవారు, తండ్రి చిన్నతనంలోనే చనిపోయాడు, సర్వమ్మ తండ్రి తల్లి అందరూ అతన్ని పాపన్న గౌడ్ అని పాపన్న దొర అని పిలిచేవారు, పాపన్న ఎల్లమ్మకు పరమ భక్తుడు, అతడు శివుని కూడా ఆదరించాడు, తల్లి కోరికాంబరకు గౌడ కృతిని సేకరించాడు పాపన్న గౌడ్ మొట్టమొదటి భోజన వీరుడు బహుజన చక్రవర్తి బహుజన నాయకుడు అయినా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నేటి సమాజానికి ఆదర్శప్రాయుడని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో మొయినాబాద్ పిఎసిఎస్ చైర్మన్ మందడి చంద్రారెడ్డి, శ్రీరామ్ నగర్ గౌడ సంఘం మొలిగిద్ద మైపాల్ గౌడ్,ఉపాధ్యక్షులు రేట్ల మల్లేష్ గౌడ్, బసవపురం రాఘవేందర్ గౌడ్,సురంగల్ గౌడ సంఘం అధ్యక్షులు అశోక్ గౌడ్ ఎనకపల్లి అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ స్టేట్ యూత్ అధ్యక్షులు కౌకుంట్ల మల్లేష్ గౌడ్ మండల్ యువజన విభాగం అధ్యక్షుడు చేగురి విజయకుమార్ గౌడ్, కొండ బందయ్య గౌడ్ చిన్న మంగళవారం సుధాకర్ గౌడ్ సురంగల్ రాఘవేందర్ గౌడ్, చాకలి గూడెం దర్శన్ గౌడ్ పెద్ద మంగళారం శివయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# నేడు కడ్తాలలో మాజీ మంత్రి హరీష్ రావు పర్యటన

**అధిక సంఖ్యలో బి ఆర్ ఎస్ శ్రేణులు తరలిరావాలి**

**డిసిసిబి డైరెక్టర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గంప వెంకటేష్ గుప్తా**



కడ్తాల్(నేటి శుభోదయ): రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలో నేడు ఉదయం 10 గంటలకు మాజీ మంత్రి,సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పర్యటించడం జరుగుతుందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తెలిపారు. చరికొండ గ్రామపంచాయతీ పరిధిలోని బోయిన గుట్ట తండాలో జాతిపిత మహాత్మా గాంధీ,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్,సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు హాజరవుతున్నారని ఆయన తెలిపారు.అదేవిధంగా ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా లు రానున్నట్లు తెలిపారు.విగ్రహాల ఆవిష్కరణ అనంతరం బహిరంగ సభ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమానికి కల్వకుర్తి నియోజకవర్గం లోని ఏడు మండలాల నుంచి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమానులు,మాజీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు,అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గంప వెంకటేష్ గుప్తా కోరారు.ఆయన వెంట రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు జోగు వీరయ్య,మాజీ సర్పంచ్ లాల్కోట భరతమ్మ నరసింహ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ,సోషల్ మీడియా కన్వీనర్ శివ తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం, ప్రజా పాలన అంటే విద్యార్థుల హక్కులను కాలరాయడమేనా

**రేపు జరగబోయే చలో సెక్రటేరియట్**

**ముట్టడినీ జయప్రదం చేయండి**

**ఎస్ ఎఫ్ ఐ.**

**ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి - ఎస్ ఎఫ్ ఐ.**

**400 ఎకరాల భూమిని యూనివర్శిటీ పేరుతో**

**రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలి.**

**ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, ఏప్రిల్ 02, (నేటి శుభోదయ): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీకి చెందిన 400 ఏకరాల భూములను వేలం వేయాలని తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా యూనివర్సిటీ విద్యార్థులు పోరాడుతుంటే వారిని అక్రమంగా వీధి రౌడీలాగ లాక్కొని వెళ్ళి అరెస్ట్ చేయడం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న సిగ్గుమాలిన చర్య అని ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు, కొప్పుల రవీందర్ అన్నారు.రేపు జరగబోయే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చలో సెక్రటేరియట్ ముట్టడి జయప్రదం చేయాలని విద్యార్థి లోకానికి వారు పిలుపునిచ్చారు. అనంతరం ఎస్ఎఫ్ఐ సీనియర్ నాయకులు భూపేందర్ మాట్లాడుతూ.... యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా భూములనే కొల్లగొట్టేందుకు సిద్ధమైతే భవిష్యత్తులో యూనివర్సిటీ ఉనికి ప్రమాదంగా మారుతుందని ప్రభుత్వాల నుండి ఎదురయ్యే ప్రమాదకరమైన పరిస్థితులను ముందుగానే గమనించిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు భవిష్యత్తులో ప్రయోగశారులకు అవసరమైన భూములు చేజారి పోతే భవిష్యత్తు తరాల విద్యార్థులకు యూనివర్సిటీ ఉనికి ప్రమాదం అని న్యాయబద్ధంగా 400 ఎకరాల భూముల రక్షణ కోసం శాంతియుతంగా నిరసన కొనసాగిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల గొంతు నొక్కి ఆ ప్రజాస్వామికంగా, విద్యార్థులపై లాఠీ చార్జ్ చేయడం అక్రమ అరెస్టులకు పాల్పడుతుందని వేల కోట్ల విలువైన హెచ్. సి. యు భూములను కార్పోరేట్ శక్తులకు దారదత్తం చేసేందుకై రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ సర్కార్ కుట్ర పన్నుతోందని అన్నారు. అక్కడ అడవులను చదును చేయాలనే పేరుతో బుల్డోజర్, జెసిబిలను దింపి చెట్లను తొలగించే కార్యక్రమం చేపట్టిందన్నారు. ఎన్నో వృక్ష , జంతు జాతులకు నిలయంగా ఉన్న ఆ భూములను వేలం వేయడం సరికాదన్నారు. జెసిబిలను అడ్డుకున్న విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టు చేశారన్నారు. విద్యార్థలపై నిర్బంధాన్ని ప్రయోగించటం, పోలీసు బలగాలతో యూనివర్సిటీని నిర్బంధించటం వంటి సంఘటనలకు నిరసనగా శాంతియుతంగా ప్రజాస్వామిక బద్దంగా నిరసన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తూ ఆడవాళ్లను కూడా చూడకుండా జుట్టు పట్టుకొని మరి ఈడ్చుకుంటూ వాహనాల్లో నిర్బంధించారని ఇందిరమ్మ రాజ్యం, ప్రజా పాలన అని గొప్పలు చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వం అప్ ప్రజాస్వామికంగా విద్యార్థులపై అక్రమ అరెస్టులు పెట్టడం ఏంటి అని వారు ప్రశ్నించారు. మా పాలనలో నిర్బంధాలు ఉండవని అధికారంలో వచ్చిన వెంటనే ప్రగతి భవన్ కంచెలు తొలగించి ఇప్పుడు ఏకంగా ఇండ్లలోకి వెళ్ళి మరీ అరెస్టు చేయటాన్ని వారి ప్రభుత్వం యొక్క నియంత పాలనకు నిదర్శనంగా చెప్పవచ్చు అని అన్నారు. హెచ్. సి.యు భూములను యూనివర్సిటీ పేరుతో రిజిస్ట్రేషన్ చేయాలని లేకపోతే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇటువంటి చర్యలతో విద్యార్థులు చేస్తున్న ఉద్యమాలను ఆపలేరని ఖండించారు.

# తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ , యువ వికాస్ పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి

**ఏప్రిల్ 14 లోపు యువత దరఖాస్తు చేసుకోవాలి**

**ఎత్ బార్ పల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ మేకగూడెం బిక్షపతి**



చేవేళ్ల నియోజకవర్గం మొయినాబాద్ ఏప్రిల్ 2 **(నేటి శుభోదయ):** యువత స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎత్ బార్ పల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ మేకగూడెం బిక్షపతి అన్నారు బుధవారం నేటి శుభోదయ దినపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా బిసి,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఈ బీ సీ/ఈ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కల్పిస్తున్నట్లు తెలిపారు, అరులైన అభ్యర్థులు ఏప్రిల్ 14 లోపు మీ సేవ ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఒక రేషన్ కార్డు కలిగి ఉన్న కుటుంబంలో ఒకరికి మాత్రమే దరఖాస్తు చేసే అర్హత ఉంటుందని తెలిపారు, ఒంటరి మహిళలు ,వితంతువులు, వికలాంగులకు, ఈ పథకం, అమలులో ప్రత్యేకత ప్రాధాన్యత ఇవ్వబడుతుంది, అన్నారు, దరఖాస్తూదారులు, ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, పాన్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, వ్యవసాయ సంబంధిత పథకాల కోసం పట్ట పాస్ పుస్తకం, దివ్యాంగుల కోసం సదరం, దరఖాస్తూదారునికి, మొబైల్ నెంబర్ వంటి అవసరమైన ధూవపత్రాలు ఉండాలని సూచించారు, స్వయం ఉపాధికి ప్రభుత్వం రాయితీలో పాటు బ్యాంక్ రుణం అందుబాటులో ఉంటుందని తెలిపారు, యూనిట్ ధర రూ.50000/-లోపు ఉంటే 100% రాయితీ,50001- రూ 1,00,000 వరకు 90 % రాయితీ,10% బ్యాంకు రుణం రూ.1,00,000 రూ 2,00,000 వరకు 80% రాయితీ, 20% బ్యాంకు రుణం రూ 2,00,000 - రూ 4,00,000 వరకు 70%రాయితీ 30% బ్యాంకు రుణం లభిస్తుందని తెలిపారు, మైనర్ ఇరిగేషన్ పథకాల కోసం బ్యాంకు రుణం లేకుండా 100% రైతు అందుబాటులో ఉంటుందని తెలిపారు, యువత రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు,

# బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ ఏర్పాట్ల నేపథ్యంలో....



నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్యనేతలతో అధినేత కే.చంద్రశేఖర్ రావు బుధవారం ఎర్రవెల్లి నివాసంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు కె. ప్రభాకర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు చింత ప్రభాకర్, మాణిక్ రావు, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, పార్టీ నేతలు జైపాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని నేతలు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గణేష్ బిగాల గుప్త, గంప గోవర్ధన్, జాజుల సురేందర్, హనుమంత్ షిండే, నిజామాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు అశన్న గారిజీవన్ రెడ్డి, కామారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు ముజీబుద్దీన్, ఆయేషా షకీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే దొడ్డి కొమరయ్య 98 వ జయంతి విజయవంతం చేయండి

**మొయినాబాద్ మండల కురుమ సంఘం యూత్**

**ప్రధాన కార్యదర్శి ఇంద్ర పాటి పాండు**

**కురుమలంతా అత్యధిక సంఖ్యలో పాల్గొనాలి**



చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ ఏప్రిల్ 2 **(నేటి శుభోదయ):** గురువారం నాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 98 వ జయంతిని ఘనంగా నిర్వహించాలని మొయినాబాద్ మండల కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి ఇంద్రపాటి పాండు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మొయినాబాద్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 98వ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు అదేవిధంగా మొయినాబాద్ లో జరుగుతుంది. అన్ని ఈ కార్యక్రమానికి కురుమ కులస్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

# కమ్యూనిటీ హాల్ ని ప్రారంభించిన.... వినయ్ రెడ్డి



నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** ఆర్మూర్ పట్టణం జిరాయత్ నగర్ లోని హనుమాన్ టెంపుల్ కమ్యూనిటీ హాల్ ని ప్రారంభించిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్ కుమార్ రెడ్డి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కమ్యూనిటీ హాల్ సభ్యులు వినయ్ రెడ్డిని శాలువాతో సత్కారించరు. వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నా బాల్యం ఈ జిరాయత్ నగర్ లోనే గడిచిందని, ఇక్కడ ఉన్న అందరితో మంచి స్నేహం ఉందని చెపుతు ఈ కమ్యూనిటీ హాల్ మరింత అభివృద్ధి కి 10 లక్షల రూపాయలు ప్రభుత్వం నుండి మంజూరు చేపిస్తా అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆర్మూర్ నగర పట్టణ అధ్యక్షులు మరియు %ూవీజ% చైర్మన్ సాయిబాబా గౌడ్, మాజి మున్సిపల్ చైర్మన్ లింగ గౌడ్,మాజీ కౌన్సిలర్ కాందేశ్ సంగీత శ్రీనివాస్,మురళి,జిమ్మి రవి,



రవికాంత్ రెడ్డి,భూపేందర్, హనుమాన్ కమ్యూనిటీ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఆయుష్ డిపార్ట్మెంట్లో ఫార్మసిస్ట్ గా చేసిన వారితో కాళీ పోస్టులను భర్తీ చేయాలి



నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ డిపార్ట్మెంట్ సంబంధం లేని వారితో ఫార్మసీలో బీఫార్మసీ ,డి ఫార్మసీ చేసి యునాని, ఆయుర్వేదంలో ఎలాంటి అనుభవం లేని వారితో ప్రభుత్వం పోస్టులను భర్తీ చేయడం అంటే ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటమేని తెలియజేస్తున్నాం. ఆయుష్ రంగంలో డిప్లమో కోర్సులు ప్రవేశపెట్టి రెండు సంవత్సరాలు శిక్షణ ఇచ్చినైపుణ్యత పొందినటువంటి, చదువుకున్నటువంటి వారిని ఉద్యోగంలో భర్తీ చేయడం ద్వారా అనారోగ్యాలతో ఆసుపత్రికి వచ్చే ప్రజలకు సరైన మందులు ఇచ్చి వారి ఆరోగ్యాలను బాగు చేయడానికి దోహదపడతారని కానీ అనుభవం లేనటువంటి, ఆయుర్వేదంతో సంబంధం లేనటువంటి వారిని రిక్రూట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం 28 -3- 2025న %+ూ% -65 ఇచ్చి గౌరవ ఆరోగ్యశాఖ ఉత్తర్వులు ఇవ్వడం సరైనది కాదని ఆ జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐటీయూసీగా డిమాండ్ చేస్తున్నాము.

# దివ్యంగుల పాఠశాలలో ప్రపంచ ఆటీజం అవగాహనా దినోత్సవం




నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** బుధవారం రోజు స్థానిక మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ వారి మానసిక దివ్యాంగుల పాఠశాలలో ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవాని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రవితేజ పాల్గొని ప్రసంగించారు ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టిజం అనేది ప్రతి 4,000 మంది పిల్లల్లో ఒకరికి వస్తుందని దీనిపై ఎన్నో అధ్యయనాలు జరిగినప్పటికీ ఆటిజం పిల్లలు ఏ కారణం వల్ల పుడతారో తెలవలేదని చాలామంది చాలా విధాలుగా అపోహలు పడతారని ప్రధానంగా



ఆటిజం పిల్లలు అధికంగా ఫోన్ వాడడం వల్ల, జన్యుపరమైన లోపాల వల్ల తల్లి గర్భవతిగా ఉన్నప్పుడు వచ్చే జాండీస్ వల్ల, పౌష్టికాహార లోపం వల్ల ఆటిజం పిల్లలు పుడతారని ప్రజలు అపోహబడుతారు కానీ వీరు ఏ కారణాల వల్ల పుడతారు అనేది ఇంతవరకు ఏ అధ్యయనం నిరూపించలేదు. ఆటిజం పిల్లల్లో కొంతమందికి నార్మల్ ఆక్టివ్ ఉంటుందని కానీ వారికి ఎలాంటి శిక్షణ ఇవ్వాలి తల్లిదండ్రులకు అవగాహన లేదని చాలా చాలామంది ప్రముఖ వ్యక్తులను చూసినట్లయితే ఆల్బర్ట్ ఐన్స్టీన్, స్టీవ్ జాబ్స్, ఎలాన్ మాస్క్, అబ్రహం లింకన్ లాంటి ప్రముఖ వ్యక్తులు ఆర్టిజం పారిన పడినప్పటికీ ఉన్నత శిఖరాలను చేరుకోగలిగారని కానీ ఇలాంటి పిల్లలకు ఎలాంటి శిక్షణ ఇచ్చినట్లయితే అభివృద్ధి చెందుతారో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని డాక్టర్ రవితేజ తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా వచ్చిన డాక్టర్ వికాస్ మానసిక వైద్య నిపుణులు మాట్లాడుతూ ఆర్టిజం పిల్లల ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వల్ల వారు నేర్చుకోగలుగుతారని వారిని ఎలాంటి ఒత్తిడికి గురి చేయరాదని ఆటిజం పిల్లలు చిన్న వయసులోనే అది నేర్చుకో ఇది నేర్చుకో అలా ఉండాలి ఇలా ఉండాలి అని ఒత్తిడికి గురి చేస్తారు ఈ ఒత్తిడి వల్ల వారు నేర్చుకోలేకపోతారని నార్మల్ పిల్లలు నేర్చుకున్నంత స్పీడ్ గా మీరు నేర్చుకోలేరని వీళ్ళకి రిలాక్స్ మూడ్ లోనే శిక్షణ ఇవ్వాలని తల్లిదండ్రులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్.సిద్దయ్య మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి లోకల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బాబా గౌడ్ మరియు స్నేహ సొసైటీ కార్యవర్గ సభ్యులు వీరేశం పాల్గొన్నారు. అంధ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానసిక దివ్యాంగులు వారి తల్లిదండ్రులు సిబ్బంది పాల్గొన్నారు.

# రెడ్డి చెరువు భూముల కబ్జాపై కాకర్లపల్లి గ్రామ దళితుల ధర్నా

**మంత్రి శ్రీధర్ బాబు జోక్యం చేసుకొని న్యాయం చేయాలి**

**కాకర్లపల్లి గ్రామ దళితుల వేడుకొలు**



మంథని,పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ -02 (నేటి శుభోదయ దినపత్రిక): మంథని మండలంలోని రెడ్డి చెరువును ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూములను కొందరు కబ్జా చేయడంతో బుధవారం కాకర్లపల్లి గ్రామ దళితులు మంథని రెవెన్యూ డివిజన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ... కాకర్లపల్లి గ్రామ దళితులు ఇట్టి ప్రభుత్వ భూములలో కొమ్మ కొట్టుకొని భూములను చదును చేసుకుంటున్నారని గతంలో అప్పటి ప్రభుత్వం దళితులకు భూ సీలింగ్ యాక్ట్ ప్రకారం భూములను ఇచ్చిందని, ఇప్పటివరకు భూములు చూపించి పట్టాలు ఇవ్వలేదని కొన్ని సంవత్సరాలుగా ఇట్టి భూములను పంచి పట్టాలు ఇవ్వాలని దళితులు అనేకమార్లు పాలకులకు అధికారులకు విన్నవించుకుంటున్నారని అన్నారు.అట్టి భూమిని కబ్జా చేశారని అన్నారు.మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేకంగా చొరవ తీసుకోని మాకు న్యాయం చేయాలని అన్నారు.రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి భూ కబ్జాపై విచారణ చేసి కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాకర్లపల్లి నిరుపేద దళితులకు భూములు ఇచ్చి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో గ్రామస్తులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ ధర్నాకు కాకర్లపల్లి మాజీ సర్పంచు లు ఆకుల శ్రీనివాస్,కన్నెబోయిన కొమురయ్య కాంగ్రెస్ నాయకులు మెండే రాజయ్య, కన్నెబోయిన ఓదెలు మద్దతు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ దళితులు మంథని రామచందర్, బూడిద రమేష్,మంథని సమ్మయ్య, బోసెల్లి శంకర్,సది,రాజేందర్, శేఖర్,లక్ష్మి, స్వరూప మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన వీరుడు శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 315 వ వర్ధంతి ఈ రోజు మల్కాజిగిరి నియోజకవర్గ



గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ బత్తిని నరసింహ గౌడ్ గారు అధ్వర్యంలో ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మాజీ పార్లమెంట్ సభ్యులు, ప్రస్తుత %ూూూ=ుజ% చైర్మన్ కొనకళ్ళ నారాయణ గౌడ్ గారు , %దీభీ% నాయకులు %ఎఖ% మహేష్,ఉడుత నవీన్,వాసంసెట్టి శ్రీనివాస్, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల గౌడ సంఘం అధ్యక్షుడు డాక్టర్ చింతల మల్లేష్ గౌడ్, %దీజ% కులాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కామల్ల ఐలన్న , జనసేన రాష్ట్ర నాయకులు జినుకుంట్ల రమేష్ గౌడ్ , తెలంగాణ గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొమ్మెన రాజు గౌడ్ హాజరు అయ్యారు బహుజనుల కొరకు సర్వాయి పాపన్న చేసిన పోరాటం గురించి మరియు గోల్కొండ ఖిలా ను ఏలిన ఒక గీతా కార్మికుడి గా వివిధ కోటలను అక్రమించి బహుజనులకు రాజ్యాధికారం ఇచ్చిన గొప్ప నాయకుడుగా ,ఇన్ని సంవత్సరాలు అయినా ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకునే భాగ్యం మనందరికీ దక్కినందుకు గర్వంగా ఉందని కొనియాడారు, ఆయన స్పూర్తితో ముందుకు వెళ్లాలని కార్యక్రమానికి వచ్చినవారు బాల్నే వెంకట నరసయ్య, అంబాల శ్రీనివాస్ గౌడ్, కోళ్ల ఈశ్వర్ ప్రసాద్ , %ుచీ% కృష్ణా గౌడ్, సిద్దులు గౌడ్,వాసగొని శ్రీనివాస్ గౌడ్, పిట్టల్ భాస్కర్, రామ్మోహన్ కురుమ,రవీందర్ గౌడ్, పిట్టల శ్రీనివాస్ , అజయ్ గౌడ్, సుదర్శన్ గౌడ్, నరహరి గౌడ్, శ్రీకాంత్ గౌడ్, గోల్డ్ మెన్ సతీష్ గౌడ్, జై గౌడ సేన జాతీయ గౌరవాధ్యక్షులు కామేశ్వర్ గౌడ్, నగేష్ యాదవ్,బాలరాజు తదితరులు పాల్గొన్నారు





## నీకాల్పూర్ లో జై బాపు జై భీమ్ జై సంవిధన్

నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** జాతీయ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మరియు ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు నికాల్పూర్ గ్రామం లో జై బాపు జై భీమ్ జై సంవిధన్ కార్యక్రమం నిర్వహించి గ్రామం లో పాదయాత్ర చేసి రాజ్యాంగ పరిరక్షణ కొరకు ప్రజలను చైతన్యం చేస్తూ, కాంగ్రెస్ పార్టీ చేసిన, చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో డొంకేశ్వర్ మండల ఇంచార్జ్ పంచ రెడ్డి చరణ్ డొంకేశ్వర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిసెరం భూమేష్ రెడ్డి లిఫ్ట్ చైర్మన్ల అధ్యక్షులు మోర్తాడ్ భోజరెడ్డి సీనియర్ నాయకులు దేగాం గంగారెడ్డి యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ బానోత్ సుమన్ నికాల్పూర్ మాజీ ఎంపీటీసీ భీమ్ నాయక్ కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు





## ప్రముఖ శస్త్రచికిత్స నిపుణులతో ఆర్థోపెడిక్స్ సేవలను విస్తరించిన కేర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీ



సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ కూకట్పల్లి హైదరాబాద్, 2వ ఏప్రిల్, 2025లి: కేర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీ తన ఆర్థోపెడిక్స్ విభాగాన్ని విస్తరించి, మూడు ప్రముఖ శస్త్రచికిత్స నిపుణులను జోడించినట్లు ప్రకటించింది. డాక్టర్ గోత్తెముక్కల అశోక్ రాజు (క్లినికల్ డైరెక్టర్ – సీనియర్ కన్సల్టెంట్), డాక్టర్ వాసుదేవా జువ్వాడి (సీనియర్ కన్సల్టెంట్ – ఆర్థోపెడిక్స్), మరియు డాక్టర్ యాదోజి హరి కృష్ణ (కన్సల్టెంట్ – ఆర్థోపెడిక్స్ – ఆర్థోస్కోపీ) ఈ ఆసుపత్రిలో చేరారు. వీరి అనుభవంతో, కేర్ హాస్పిటల్ ఈ ప్రాంతంలో అత్యాధునిక ఆర్థోపెడిక్స్ సేవలు అందించే కేంద్రంగా మారింది. ఇందులో జాయింట్ రీప్లేస్‌మెంట్, ఆర్థోస్కోపీ మరియు ట్రామా చికిత్సలు ఉన్నాయి. ఆసుపత్రి అత్యాధునిక సౌకర్యాలతో, రోబోటిక్–సహాయంతో జాయింట్ రీప్లేస్‌మెంట్, కనీసంగా ఆందోళన కలిగించే ఆర్థోస్కోపిక్ చికిత్సలు, మరియు వ్యక్తిగత ఆర్థోపెడిక్స్ కేర్ ప్లాన్లు వంటివి ఉపయోగిస్తోంది. దీనివల్ల రోగులు మంచి ఫలితాలను పొందవచ్చు. ఆసుపత్రి మొత్తం నెక్, హిప్ రీప్లేస్‌మెంట్లు, విరిగిన ఎముకలు చికిత్సలు, క్రీడా గాయాల చికిత్స, పిడియాట్రిక్ ఆర్థోపెడిక్స్ కేర్ లాంటి విస్తృత సేవలు అందిస్తోంది. ఈ నిపుణులు ఆసుపత్రికి చేరడంపై, డాక్టర్ నిఖిల్ మాథూర్, గ్రూప్ చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్, కేర్ హాస్పిటల్స్ మాట్లాడుతూ, "ఈ శస్త్రచికిత్సకారుల చేరిక మన వైద్య సేవలను మరింత మెరుగుపరుస్తుంది. వారి నైపుణ్యం, మన ఆధునిక సాంకేతికతతో కలసి, రోగులకు అత్యుత్తమ చికిత్సను అందించడంలో సహాయపడుతుంది" అని అన్నారు. "మన ప్రఖ్యాత ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సకారులను హృదయపూర్వకంగా స్వాగతిస్తాము. వారి నైపుణ్యం, తమ పని పట్ల ఉన్న ఇష్టంతో, మన రోగి సంరక్షణను మరింత మెరుగుపరుస్తుందని" కేర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, శ్రీ నిలేష్ గుప్తా తెలిపారు. డాక్టర్ గోత్తెముక్కల ఆశోక్ రాజు ట్రామా, పెల్విక్–ఆసిటబులర్ శస్త్రచికిత్సలు, హిప్ పద్ధతులు, పునర్నిర్మాణ శస్త్రచికిత్సలు మరియు రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్‌లో 20 సంవత్సరాల అనుభవం కలిగివున్నారు. ఆయన ఆర్థోపెడిక్స్ రంగంలో తన నైపుణ్యం మరియు విజ్ఞానం ద్వారా ఎంతో పేరుగాంచారు.డాక్టర్ వసుదేవా జువ్వాడి ఆధునిక ట్రామా, రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్లలో నిపుణులై, పిల్లల ట్రామా, పాదం మరియు కాలి శస్త్రచికిత్సలు, మరియు విరిగిన ఎముకలు నిర్వహణలో అనుభవం కలిగివారు. డాక్టర్ యాదోజి హరి కృష్ణ ఆర్థోస్కోపీ, క్రీడా వైద్య శాస్త్రం మరియు క్లిష్టమైన ట్రామా చికిత్సలో నిపుణులై, కనీసంగా ఆందోళన కలిగించే శస్త్రచికిత్సలు, ఏసీఎల్ – పీసీఎల్ పునర్నిర్మాణం, భుజపు శస్త్రచికిత్సలు, క్రీడా గాయాల నిర్వహణలో నైపుణ్యం కలిగి ఉన్నారు. కేర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీ ప్రత్యేకించి క్రీడా గాయాల, ఆర్థోపెడిక్స్ మరియు ట్రామా సర్వీసులను అందించేందుకు ఈ కొత్త జట్టును అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇది ఆసుపత్రికి అత్యున్నత స్థాయి సేవలను అందించే దిశగా ఒక పెద్ద అడుగు.

## ఆ ఐదో ఫిర్యాదుపై కేసు ఎందుకు నమోదు చేయలేదు

విజయవాడ: సోషల్ మీడియాలో వైఎస్ జగన్, తన కుటుంబ సభ్యులపై ఐటీడీపీ అసభ్యంగా పోస్టులు పెట్టిందని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు వేసిన రిట్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు బుధవారం విచారణ జరిపింది. సోషల్ మీడియాలో అనుచిత పోస్టింగ్‌లపై పోలీసులు కేసులు నమోదు చేయడం లేదని అంబటి రాంబాబు కోర్టును ఆశ్రయించారు. తాను ఇచ్చిన ఫిర్యాదుపై ఇన్ పర్సన్‌గా హైకోర్టులో అంబటి రాంబాబు తన వాదనలను వినిపించారు. తాను ఇచ్చిన ఫిర్యాదులపై పోలీసులు కేసు నమోదు చేయలేదని పిటిషన్‌లో అంబటి రాంబాబు పేర్కొన్నారు. పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో 5 ఫిర్యాదులు ఇచ్చాను. ఐదో ఫిర్యాదుపై పోలీసులు కేసులు నమోదు చేయలేదు. పోలీసులు ఎందుకు కేసు నమోదు చేయడం లేదంటూ అంబటి ప్రశ్నించారు. ఐదో ఫిర్యాదుపై కూడా కేసు నమోదు చేసేలా ఆదేశాలివ్వాలని కోర్టును ఆయన కోరారు. దీనిపై కౌంటర్ దాఖలు చేస్తామని పోలీసుల తరఫు లాయర్ తెలిపారు. తదుపరి విచారణ రెండు వారాలకు కోర్టు వాయిదా వేసింది.

# దుష్టసంస్కృతిపై కొరడా!




'భావప్రకటన స్వేచ్ఛను అణచివేయడం ఒకటి కాదు... రెండు తప్పులతో సమానం. ఎందుకంటే అది చెప్పేవారి హక్కుతోపాటు వినేవారి హక్కునూ ఉల్లంఘిస్తుంది' అంటాడు అమెరికా సంఘ సంస్కర్త, పౌరహక్కుల నేత ఫ్రెడరిక్ డగ్లస్. ఈ రెండింతల తప్పు చేయటం మన ప్రభుత్వాలు దిన చర్యగా మార్చుకున్నాయి. ఈ నేపథ్యంలో పౌరుల భావప్రకటన స్వేచ్ఛ అత్యంత కీలక మైనదని, వ్యక్తులు లేదా వ్యక్తుల సమూహం తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేయటం నాగరిక సమాజంలో అంతర్భాగమని సుప్రీంకోర్టు ధర్మాసనం మొన్న శుక్రవారం తేల్చిచెప్పింది. 'ఆ అభిప్రాయాలతో లేదా ఆలోచనలతో విభేదించవచ్చు. ఆ అభిప్రాయాలకు భిన్నంగా మరో అభిప్రాయాన్ని ప్రకటించటం ద్వారా దాన్ని ఎదుర్కొనాలి తప్ప అణిచేస్తామనటం రాజ్యాంగాన్ని ఉల్లంఘించటమే అవుతుంది' అని తెలియజేసింది. ఇన్‌స్టాలో, ఎక్స్‌లో గుజరాత్ కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ పెట్టిన కవిత వల్ల సమాజంలో విద్వేషాలు రగులుతాయని ఆరోపిస్తూ అక్కడి పోలీసులు కేసుపెట్టారు. దీన్ని తప్పుబడుతూ, కేసును కొట్టివేస్తూ ఇచ్చిన ఈ తీర్పు అనేక విధాల ఎన్నదగినది. రాజ్యాంగ విలువల పట్లా, పౌరుల హక్కులపట్లా వీసవెత్తు గౌరవం లేని అనైతిక పాలకులు ఇష్టా రాజ్యంగా రాజకీయ ప్రత్యర్థులపై తప్పుడు కేసులు పెట్టడం ఈమధ్య బాగా ముదిరింది. పాలకులు చెప్పిందే తడవుగా తప్పుడు కేసులు పెట్టే పోలీసులు కొందరైతే... వారి మెప్పు కోసం అనవసర ఉత్సాహాన్ని ప్రదర్శించే బాపతు మరికొందరు. ఆంధ్రప్రదేశ్ మొదలుకొని ఎక్కడ చూసినా ఇలాంటివారి హవా నడుస్తోంది. రాజ్యాంగాన్ని బేఖాతరు చేయటమంటే... దాని ప్రసక్తి లేకుండా పాలించాలనుకోవటమంటే హక్కులు లేని అధికారాన్ని చలాయించాలని చూడటమే. గుజరాత్ పోలీసులకు అభ్యంతరకరంగా అనిపించిన కవిత చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది.అందులో ఒక మతాన్ని, వ్యవస్థనూ లేదా వ్యక్తిని కించపరిచింది లేదు. దేశద్రోహం పోకడలు రవ్వంతయినా లేవు. 'ఓ రక్త పిపాసులారా వినండి...' అంటూ మొదలయ్యే ఆ కవితలో అలాంటివారికి ప్రేమను పంచుతామన్న సందేశమే ఉంటుంది. అన్యాయానికి ఒడిగట్టినా దాన్ని న్యాయంతోనే ఎదుర్కొంటామంటుంది. ఇందులో పోలీసులకు ఏది అభ్యంతరమనిపించిందో గానీ... వెనకా ముందూ చూడకుండా కేసు పెట్టారు. విచారణ సందర్భంలో గుజరాత్ ప్రభుత్వం తరఫున వాదించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా 'ఒక్కొక్కరు దీన్ని ఒక్కోవిధంగా విశ్లేషించుకుంటారు' అని పోలీసులను సమర్థిస్తుండగా సృజనాత్మకతను గౌరవించే సంస్కృతి లేకపోవటాన్ని ధర్మాసనం ఎత్తిచూపింది. ఇటీవల ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సైతం దాదాపు ఇదే స్వరంతో పోలీసులను తప్పు బట్టింది. రహదారుల బాగుకు నిధుల కోసం ఊరూరా టోల్‌గేట్లు పెడతామని ముఖ్యమంత్రి చంద్ర బాబు చేసిన ప్రకటనపై వ్యంగ్యంగా, ప్రతీకాత్మకంగా రూపకం తయారుచేయడాన్ని నేరంగా పరిగ ణిస్తూ కేసు పెట్టడాన్ని నిలదీసింది. అవసరాన్నిబట్టి కేసులు పెట్టడం కాక, ఏదో ఒక కేసు పెట్టాలి, ఎవరో ఒకర్ని అరెస్టు చేయాలని చూడటం సరికాదని హెచ్చరించింది. ఇదొక్కటే కాదు... ఇలాంటి కేసులు కూటమి ప్రభుత్వం లెక్కకు మిక్కిలి బనాయిస్తోంది. ఈమధ్యకాలంలో వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులనూ, కార్యకర్తలనూ అరెస్టు చేయని రోజంటూ లేదు. ఎప్పుడో మూడు నాలుగేళ్లక్రితం సామాజిక మాధ్యమాల్లో పెట్టిన ఏదో పోస్టు కారణంగా ఇప్పుడు మనోవ్యాధి పట్టుకుందని కూటమి లోని మూడు పార్టీల నాయకులూ పోలీస్‌స్టేషన్లకు పోతున్నారు. అధికారంలో ఊరేగుతున్నవాళ్లు ఫిర్యాదు చేసినంతమాత్రాన కేసులు పెట్టడం సబబా అన్న విచక్షణ కూడా పోలీసులకు ఉండటం లేదు. అధికారపక్షం కేసులు పెట్టడంలోని ఉద్దేశం, దాన్నుంచి ఆశిస్తున్న ప్రయోజనం వారికి తెలియందేమీ కాదు. అయినా ఈ నాటకం యథావిధిగా సాగిపోతోంది. అసమ్మతి గొంతు నొక్కడానికి నిరంతరం ప్రయత్నిస్తూనేవున్నారు. 'ఒక చిన్న కవిత వల్లనో, ఒక స్టాండప్ కామెడీ వల్లనో సమాజంలో భిన్న వర్గాల మధ్య విద్వేషాలు రగులుతాయని ఎలా అనుకుంటున్నారు...మన రాజ్యాంగ మౌలిక సిద్ధాంతాలు అంత బలహీనమైనవనుకుంటున్నారా?' అని సుప్రీంకోర్టు ధర్మాసనం గుజరాత్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించింది. ఇదే మాదిరి సంస్కృతిని అమలు చేస్తున్న అన్ని ప్రభుత్వాలకూ ఈ ప్రశ్న చెంపపెట్టు. నిరంతరం అభద్రతాభావంతో బతు కీడ్చే వ్యక్తులనూ లేదా విమర్శ వల్ల తమ అధికారానికీ, పదవికీ ముప్పుకలుగుతుందనుకునే వారినీ ప్రమాణంగా తీసుకుని దేనిపైనా నిర్ణయానికి రావొద్దని ధర్మాసనం పోలీసులకు హితవు చెప్పింది. కింది స్థాయి కోర్టులు సక్రమంగా వ్యవహరించలేదని గమనించినప్పుడు దాన్ని సరిదిద్దాల్సిన హైకోర్టులు సైతం అదే బాటలో పోతుండటాన్ని సుప్రీంకోర్టు తప్పుబట్టింది. రాజ్యాంగ ఆదర్శాలను ప్రభుత్వాలు అణిచివేయకుండా చూడటం రాజ్యాంగ న్యాయస్థానాలుగా హైకోర్టులతోపాటు సుప్రీంకోర్టు కర్తవ్యం. కానీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ కేసులో గుజరాత్ హైకోర్టు ఆ విషయంలో పూర్తిగా విఫలమైందన్నది సుప్రీం అభిప్రాయం. ఈమాదిరి కేసుల విషయంలో పోలీసులు ఎలా వ్యవహరించాలో ఈ సందర్భంగా ధర్మాసనం సూచించింది. ఫిర్యాదు అందిందే తడవుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయటం కాక, ముందు పోలీసు అధికారి ప్రాథమిక విచారణ జరపాలని ఆదేశించింది. సరైందను కుంటేనే కేసు నమోదు చేయాలని, లేనిపక్షంలో ఫిర్యాదీదారుకు ఆ సంగతి చెప్పాలని తెలిపింది. సుప్రీంకోర్టు తాజా తీర్పయినా అకారణంగా, అన్యాయంగా కేసులు బనాయించే పాలకుల దుష్ట సంస్కృతికి కళ్లెం వేయగలిగితే ప్రజాస్వామ్యం సురక్షితంగా మనుగడ సాగించగలుగుతుంది.

# 'విముక్తి' తీరుతెన్నులెలా?!



'అమెరికా విముక్తి దినం'గా ఆ దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించిన రోజు రానేవచ్చింది. ఇన్నాళ్లూ 'అన్యాయమైన సుంకాల'తో 'అధ్వాన్నమైపోయిన' అమెరికాకు ఏప్రిల్ 2 (బుధవారం) నుంచి విముక్తి లభించి, లక్షల కోట్ల డాలర్లు ఆర్జించి పెట్టగల ప్రతి సుంకాల మోత మోగబోతున్నదని దేశ ప్రజలను ఆయన ఊరిస్తున్నారు. విలక్షణమైన ప్రకటనలతో ఏకకాలంలో తన భక్త గణాన్నీ, ప్రత్యర్థులనూ రంజింపజేయటం ట్రంప్ ప్రత్యేకత. అయితే ఆయన విధించబోయే సుంకాల రంగు, రుచి, వాసన ఆ రెండు వర్గాలకూ అంతుబట్టడం మాట అటుంచి... కొమ్ములు తిరిగిన ఆర్థికవేత్తల అవగాహనకే అందటం లేదు. ట్రంప్ చర్య వల్ల ద్రవ్యోల్బణం ఆకాశాన్నంటుందని మాత్రం ఆర్థికవేత్తలు జోస్యం చెబుతున్నారు. ఆడం స్మిత్, డేవిడ్ రికార్డో వంటి 18, 19 శతాబ్దాల నాటి స్వేచ్ఛా మార్కెట్ ఆర్థికవేత్తల ఆలోచనల్నించి బయటికొస్తేనే ట్రంప్ అర్థమవుతారని ఆర్థిక నిపుణులు కొందరి వాదన. ట్రంప్ ఒక మాట మీదవుంటే కాస్తయినా అర్థమయ్యే వారు. కానీ ఆయన రోజుకో మాట మాట్లాడుతున్నారు. ఒకసారి మిత్ర దేశాలకైనా, వేరే దేశాలకైనా ఒకటే నిబంధన అంటారు. మరోసారి తద్విరుద్ధంగా మిత్ర దేశాలతో చర్చించి పరిష్కరించుకుంటామంటారు. ఆ మాటెలావున్నా తొలిసారి అధ్యక్షుడైనప్పుడు 2018–19 మధ్య ట్రంప్ చైనాపై విధించిన ప్రతి సుంకాల ప్రభావం ద్రవ్యోల్బణంపై పెద్దగా లేదుగనుక, ఇప్పుడూ ఉండకపోవచ్చని కొందరి మాట. ట్రంప్ ప్రకటించబోయే ప్రతి సుంకాల తీరుతెన్నులెలావుంటాయో ఆయన సన్నిహిత సలహా దారులకు సైతం ఇంతవరకూ తెలియదు. ప్రతి సుంకాలు మధ్యస్థంగా, పరస్పరం చర్చించి పరిష్క రించుకునే విధంగా ఉంటాయని అమెరికా ఆర్థికమంత్రి స్కాట్ బిసెంట్ గత నెలలో తెలిపారు. కీలక వాణిజ్య భాగస్వామ్య దేశాలతో విడివిడిగా చర్చించి ఒప్పందానికొస్తామని అన్నారు. మన వంతుగా ఎలాంటి చర్యలుంటాయో ప్రభుత్వం ఇంతవరకూ వెల్లడించలేదు. కానీ భారత్ తరఫున ట్రంప్ ఇప్పటికే ఒకటి రెండు ప్రకటనలు చేశారు. అమెరికా ఉత్పత్తులపై సుంకాలు తగ్గించటానికి భారత్ అంగీకరించిందని ట్రంప్ పక్షం రోజులనాడు చెబితే దానిపై విపక్షాలు పార్లమెంటులో ప్రభుత్వాన్ని నిలదీశాయి. ఇంతవరకూ ఆ విషయంలో ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని, అమెరికాకు చెప్పింది కూడా లేదని ప్రభుత్వం వివరించింది. మంగళవారం మరోసారి ఆయన అదే తరహాలో మాట్లాడారు. భారత్ గణనీయంగా సుంకాలు తగ్గించబోతున్నట్టు 'కొద్దిసేపటి క్రితమే' తనకు సమాచారం అందిందన్నారు. దీనిపై మన ప్రభుత్వం స్పందించలేదు. కానీ యూరప్ నుంచి అమెరికాకు పెను సవాల్ ఎదురుకాబోతున్నదని యూరోపియన్ యూనియన్ (ఈయూ) చేసిన ప్రకటన సూచిస్తోంది. 'అమెరికా ప్రతి సుంకాలు ఏ స్థాయిలోవున్నాయో తెలిసిన వెంటనే ఏం చేయాలన్న అంశంలో పకడ్బందీ ప్రణాళిక సిద్ధమైంద'ని ఈయూ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లెయన్ తెలియజేశారు. యూరప్ నుంచి వచ్చే స్టీల్, అల్యూమినియం ఉత్పత్తులపై 2,800 కోట్ల డాలర్ల మేర సుంకాలు విధించినట్టు గత నెలలో ట్రంప్ ప్రకటించిన వెంటనే, ఆ దేశం నుంచి దిగుమతి చేసుకునే మోటార్ సైకిళ్లు, బోట్లు, మద్యం వగైరాలపై ఈయూ సైతం భారీ సుంకాలు విధించింది. అయితే అదే సమయంలో అమెరికా నుంచి వచ్చే కార్లపై 2.5 శాతం మేర సుంకాలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. అమెరికా–ఈయూల మధ్య వార్షిక వాణిజ్యం లక్షన్నర కోట్ల డాలర్లు. యూరప్‌తో సాగుతున్న వాణిజ్యంపై అమెరికాలో 10 లక్షల ఉద్యోగాలు ఆధారపడివున్నాయి. ఈ 'విముక్తి' సుంకాల రగడ పర్యవసానంగా మనతోపాటు అమెరికా, యూరప్, లండన్, జపాన్, హాంకాంగ్ తదితర ప్రపంచమార్కెట్లన్నీ పల్టీలుకొడుతున్నాయి.అన్నిచోట్లాఅమెరికా షేర్లు పతనమవుతున్నాయి. చాలామంది ఈ సుంకాలెలా ఉండబోతున్నాయో తెలిసేవరకూ వేచి చూసే ధోరణిలో ఉండబట్టి కొంత నిలకడ కనబడుతోంది. కానీ ట్రంప్ అన్నంతపనీ చేస్తే ప్రపంచ మార్కె ట్లకు బుధవారం శాపగ్రస్త దినం కావడం ఖాయం. సుంకాలు పెంచటంవల్ల అమెరికాకు దిగుమ తయ్యే సరుకుల ధరలు ఆకాశాన్నంటుతాయి. ఏటా అమెరికా 3 లక్షల కోట్ల డాలర్ల సరుకును దిగు మతి చేసుకుంటుంది. సరుకుతో నిమిత్తం లేకుండా అన్నిటిపైనా 20 శాతం అదనంగా సుంకం విధిస్తామని ట్రంప్ చెబుతున్నారు. ఈ లెక్కన ఏటా 60,000 కోట్ల డాలర్ల ఆదాయం లభిస్తుంది. కానీ ఈ భారాన్ని చివరకు దేశ పౌరులే మోయాల్సివుంటుందని, అది భారమవుతుందని ట్రంప్ గ్రహించటం లేదు. ఇప్పటికే జీవనవ్యయం పెరిగి, బ్యాంకుఖాతాలు ఖాళీ అవుతూ, ఉద్యోగాలు కోల్పోయే స్థితి వుండగా, ప్రతి సుంకాలతో ఇది మరింత విషమిస్తుంది. మాంద్యం ముంచుకొస్తుంది. అమెరికా ఆర్థిక వ్యవస్థను సుస్థిరపరుస్తానని, ఉద్యోగాల విషయంలో శ్వేతజాతి అమెరికన్ కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దుతానని ట్రంప్ ఇచ్చిన హామీని నమ్మి జనం ఆయన్ను భారీ మెజారిటీతో గెలిపించారు. కానీ అందుకు విరుద్ధంగా అమలులో ఉన్న అంతర్జాతీయ అమరి కను ధ్వంసం చేసే పనిలో ట్రంప్ బిజీగా ఉన్నారు. ఆయన చర్యలు దేశాన్ని 1930నాటి ఆర్థిక మాంద్యం రోజులకు తీసుకెళ్లినా ఆశ్చర్యం లేదని పలువురి మాట. 1930 జూలైలో నాటి అధ్యక్షుడు హెర్బర్ట్ హూవర్ స్మూట్–హాలీ ట్యారిఫ్ చట్టాన్ని తీసుకురావటంతో అమెరికా దిగుమతులు 67 శాతం పడిపోయి ఆ దేశ ఆర్థికవ్యవస్థ కళ్లు తేలేసింది. ఇప్పుడు ట్రంప్ అలాంటిదుస్సాహసానికి దిగబోతున్నారు. పర్యవసానాలెలావుంటాయో చూడటం తప్ప ప్రపంచంలో దీన్ని నివారించగల వారెవరూ లేరు.

# బోధనలో నాణ్యత కలేనా?



ప్రపంచంలోనే యువత అత్యధికంగా ఉన్న దేశం మనది. వారిని సక్రమంగా ఉపయోగించుకున్నపుడే దేశ అభివృద్ధి సాధ్యం. యువతను శక్తివంతంగా తీర్చిదిద్దే శక్తి విశ్వవిద్యాలయాలకు మాత్రమే ఉంటుంది. అలాంటి విశ్వవిద్యాలయాలు నేడు పాలకుల నిర్లక్ష్యానికి గురై తల్లడిల్లుతున్నాయి. సరైన మార్గనిర్దేశం చేసే బోధనా సిబ్బంది లేమితో కునరిల్లుతున్నాయి. అంతేకాదు మన దేశ ఉన్నత విద్య పారదర్శకతను సైతం కోల్పోయింది. స్వయానా పార్లమెంటరీ ప్యానలే తన నివేదికలో ఈ వాస్తవాలను బయట పెట్టింది. దీన్నిబట్టి స్వాతంత్ర్యం అనంతరం దేశంలో మేధావులను తయారు చేసేందుకు ఐఐఎం వంటి సంస్థలను ప్రారంభించారే తప్ప వాటి కొనసాగించడంపై ప్రభుత్వాలు దృష్టి పెట్టడం లేదనేది స్పష్టం. ఇలా దేశంలో ఉన్నత విద్యా ప్రాముఖ్యతను గుర్తించి ఏండ్లు గడుస్తున్నా నాణ్యమైన బోధన, నైపుణ్యాల అభివృద్ధి వంటి కీలక అంశాలు చర్చనీయాంశాలుగానే మిగిలిపోతున్నాయి. పాలకుల అరకొర చర్యలతో ఆశించిన ఫలితాలు పొందలేకపోతున్నాం. ఇది ఎవ్వరూ కాదనలేని వాస్తవం. తాజా నివేదికే దీనికి సాక్ష్యం. ఉపాధికి భరోసా ఇచ్చే బోధన మన విద్యాసంస్థల్లో కనబడడం లేదు. యువతకు నైపుణ్యాన్ని పెంపొందించడం కీలకం. అది లేక యువత ఉపాధి అవకాశాలు కోల్పోతుంది. దేశ ఆర్థిక వ్యవస్థకు సైతం నష్టం కలుగుతోంది. నాణ్యమైన అధ్యాపకులు మాత్రమే ఈ లోటును భర్తీ చేయగలరు. మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి 'విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. విద్యారంగాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దాం. ఉన్నత, సాంకేతిక విద్యలో మన దేశ యువతను ప్రపంచం ముందు అగ్రభాగంలో ఉంచుతాం, తద్వారా దేశ అభివృద్ధిన్ని పరుగులు తీయిస్తాం' అంటూ ఎన్నో గప్పాలు కొడుతూనే ఉన్నారు. ప్రతీసారీ తమ మన్‌కీ బాత్‌లోనూ యువశక్తికి అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని వల్లెవేస్తున్నారు. కానీ ఆచరణలో పరిస్థితి మరోలా వుంది. ప్రొఫెసర్ల కొరతతో యువత నాణ్యమైన చదువుకు దూరమవుతుందని పార్లమెంటరీ ప్యానల్ నివేదించింది. దేశంలోని ప్రతిష్టాత్మక ఐఐటీలు, కేంద్ర విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యాసంస్థల్లో 56 శాతానికి పైగా ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆ నివేదిక తేల్చిచెప్పింది. దేశ విద్యా నాణ్యతకు ఈ నివేదికే ఓ నిదర్శనం. పరిస్థితి ఇలా ఉంటే నాణ్యమైన యువత ఎలా తయారవుతుందో ఏలిన వారికి ప్రశ్న. ప్రపంచ దేశాలతో పోలిస్తే చదువు పూర్తిచేసుకున్న మన యువతలో నైపుణ్యాలు అత్యంత పేలవంగా ఉంటున్నాయని అనేక సర్వేలు చెబుతున్నాయి. 2021లో ఇంజనీరింగ్ పట్టభద్రుల్లో కేవలం 46 శాతానికే ఉద్యోగాలు దక్కాయి. మన ఇంజనీరింగ్ కాలేజీల నుంచి బయటకు వస్తున్న వారిలో ఉద్యోగ నైపుణ్యాలు కలిగిన వారు కేవలం 25శాతమే ఉన్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. నైపుణ్యాలు లేని మన యువత ఉద్యోగ, ఉపాధి, జీవనోపాధి వేటలో వెనుకబడిపోతున్నారు. దేశంలో స్థూలంగా నలభై రకాల విభిన్న సామర్థ్య రంగాల్లో ఐదువేల రకాల ఉద్యోగాలు ఉన్నాయని లెక్కలు చెబుతున్నాయి. కానీ దేశ వ్యాప్తంగా 93 శాతం యువతకు తెలిసినవి కేవలం ఏడేనని ఓ సర్వేలో తేలింది. దీన్ని బట్టి దేశంలో ప్రాథమిక విద్య నుంచి యూనివర్సిటీ విద్య వరకు నైపుణ్యాల కల్పనలో పాలకులకు చిత్తశుద్ధి లోపించిందని స్పష్టమవుతోంది. ఇది విద్యార్థుల, నిరుద్యోగుల పాలిట శాపంగా మారింది. మరో ముఖ్యమైన విషయం ఉన్నతవిద్యను అభ్యసించే విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్‌లు, ఫెలోషిప్‌లు కూడా బీజేపీ పాలనలో బాగా తగ్గిపోయాయి. పైగా నేటి మన కాషాయ పాలకులు విశ్వవిద్యాలయాలను మతవిద్వేషాలు రెచ్చగొట్టే కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నారే తప్ప, యువత నైపుణ్యాలను పెంచడంపై అస్సలు దృష్టి పెట్టడం లేదు. ఇక మన విద్యా మంత్రిత్వ శాఖైతే తమ కాషాయ ఎజెండాను విద్యా సంస్థల్లోకి జొప్పించడంలో తలమునకలైపోతోంది. విశ్వవిద్యాలయాల్లో మౌలిక సదుపాయాలపై ఏ మాత్రం దృష్టి పెట్టడం లేదు. విద్యార్థి సంఘాలు ఆందోళన చేస్తే హడావుడిగా కాంట్రాక్టు, గెస్ట్ ఫ్యాకల్టీలను నియమించి 'మమ' అనిపిస్తున్నారు. ఈ తాత్కాలిక నియామకాల వల్ల విద్యాస్వేచ్ఛకు భంగం వాటిల్లే ప్రమాదం ఉంది. మన యువత నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారు. అంతేకాదు ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీతో పాటు ఇతర అణగారిన వర్గాలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులు హరించి వేసే ప్రమాదం కూడా పొంచివుంది. కనుక విద్యారంగంలో శాశ్వత నియామ కాలకే ప్రాధాన్యం ఇవ్వాలి. ఏదిఏమైనా యువత వారి చదువుకు తగిన నైపుణ్యాలు పొందాలంటే సరైన అధ్యాపకులే కీలకం. తద్వారానే విశ్వవిద్యాలయాలు బలోపేతం అవుతాయి. నైపుణ్యంతో కూడిన విద్యను పూర్తి చేసుకొని వచ్చినప్పుడే నాణ్యమైన యువత తయారయ్యే అవకాశం ఉంటుంది. దానికి పాలకులే పూనుకోవాలి.

## కంచ గచ్చిబౌలి భూములపై హైకోర్టులో విచారణ..




కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై రాష్ట్ర హైకోర్టులో విచారణ ప్రారంభమైంది. హెచ్ సీయూకు సంబంధించిన దాదాపు 400 ఎకరాల భూములను కాంగ్రెస్ ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో ఆ భూముల్లోని చెట్లను తొలగించేందుకు పెద్ద ఎత్తున జేసీబీలను తరలించారు.దీంతో హెచ్ సీయూ విద్యార్థులు ఆందోళనకు దిగారు. అయితే, భారీగా మోహరించిన పోలీసులు.. విద్యార్థులను అడ్డుకోవడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. వీటికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. ప్రస్తుతం ఈ భూముల వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్ మారింది. ఈ వ్యవహారం హైకోర్టుకు చేరింది. ఇవాళ మధ్యాహ్నం హైకోర్టులో విచారణ ప్రారంభమైంది. హెచ్‌సీయూ తరపున ఎల్. రవి చందర్ వాదనలు వినిపిస్తున్నారు. ప్రభుత్వ భూమి అయినా సుప్రీం కోర్టు తీర్పుకు లోబడే పని చేయాలని ఆయన అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అటవీ ప్రాంతాన్ని కొట్టివేయాలి అంటే నిపుణుల కమిటీ వేయాలని.. కానీ, సుప్రీం కోర్టు నిబంధనలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని రవిచందర్ తెలిపారు. ప్రస్తుతం వాదనలు కొనసాగుతున్నాయి.

## పేద ముస్లింలను అభివృద్ధిలోకి తీసుకరావడమే మా లక్ష్యం



ఢిల్లీ: వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై అన్ని వర్గాల అభిప్రాయాలను తీసుకున్నామని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. బిల్లు గురించి విపక్షాలు వదంతులు ప్రచారం చేశాయని మండిపడ్డారు. లోక్‌సభ ముందుకు వక్ఫ్ చట్ట సవరణ బిల్లు వచ్చింది. వక్ఫ్ చట్ట సవరణ బిల్లును లోక్ సభలో కేంద్రమంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బిల్లులో లేని అంశాలను లేవనెత్తి ప్రజలను ప్రతిపక్షాలు తప్పుదోవ పట్టిస్తున్నాయని దుయ్యబట్టారు. 1954లో తొలిసారి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చిందని, పలుమార్లు చర్చల తరువాత 1995లో వక్ఫ్ చట్ట సవరణలు జరిగాయని, 1995లోనే ట్రిబ్యునల్ వ్యవస్థ ఏర్పాటైందని, వక్ఫ్ చట్ట సవరణ ప్రస్తావణ 2013లోనే మొదలైందని గుర్తు చేశారు. గతంలో వక్ఫ్ బోర్డులో మహిళలను ఎందుకు చేర్చలేదని కిరణ్ రిజిజు ప్రశ్నించారు. వక్ఫ్ బోర్డులో ఇద్దరు మహిళలకు ప్రాతినిధ్యం ఉండాలని, వక్ఫ్ బోర్డులో మరింత పారదర్శకత తీసుకురావాలనేది తమ ఉద్దేశమని స్పష్టం చేశారు. యుపిఏ హయాంలో వక్ఫ్ బోర్డును వర్గాలుగా ఎందుకు విభజించారని నిలదీశారు. గతంలో వక్ఫ్‌బోర్డుకు ఆదాయం చాలా తక్కువగా ఉండేదని, పేద ముస్లింలను అభివృద్ధిలోకి తీసుకరావడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఢిల్లీ వక్ఫ్‌బోర్డు ఆస్తులకు సంబంధించి ఏళ్ల తరబడి కోర్టులో కేసు నడిచిందని, 123 ఆస్తులను వక్ఫ్ బోర్డుకు యుపిఏ సర్కారు డీనోటిఫై చేసిందని, వక్ఫ్ బిల్లుపై విపక్షాల సలహాలను పరిగణనలోకి తీసుకుంటామని కిరణ్ రిజిజు వివరించారు.

## దేశ సమగ్రతకు విఘాతం : గౌరవ్ గొగోయ్



న్యూఢిల్లీ : వక్ఫ్ సవరణ బిల్లు దేశ సమగ్రతకు విఘాతమని కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోయ్ వ్యాఖ్యానించారు. ఎన్‌డిఏ ప్రభుత్వం మతపరమైన అంశాల్లో జోక్యం చేసుకుంటోందని, రాజ్యాంగంలో జాతీయవాదం పొందుపరచబడిందని అన్నారు. బుధవారం కేంద్రమంత్రి కిరణ్ రిజిజు లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లుని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా గొగోయ్ మాట్లాడుతూ.. ఈ బిల్లును మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ రూపొందించిందా లేదా మరేదైనా శాఖ రూపొందించిందా అని ప్రశ్నించారు. ఈ బిల్లు ఎక్కడి నుండి వచ్చింది మన దేశంలో మైనారిటీల పరిస్థితి ఎలా ఉందంటే .. నేడు ప్రభుత్వం వారి మతానికి సంబంధించి సర్టిఫికేట్ జారీ చేస్తోందని అన్నారు. మీరు ఐదేళ్లు పూర్తి చేశారా లేదా అని ఇతర మతాల వారిని సర్టిఫికేట్ గురించి అడుగుతారా అని ప్రశ్నించారు. మతం విషయంలో ప్రభుత్వం ఎందుకు జోక్యం చేసుకుంటోందని నిలదీశారు. ప్రతి వ్యక్తి రాజకీయ, సామాజిక, ఆర్థిక న్యాయం పొందాలని, భావప్రకటనా స్వేచ్ఛ, మత స్వేచ్ఛ ఉండాలని మన రాజ్యాంగం సూచిస్తోందని అన్నారు. ఈ బిల్లు రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణంపై దాడిగా ఆయన పేర్కొన్నారు. ఈ బిల్లు పేరుతో రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయడమే మోడీ ప్రభుత్వ లక్ష్యంగా ఉందని అన్నారు. మైనారిటీ కమ్యూనిటీని కించపరచాలనుకుంటున్నారని, భారతీయులను విడదీయాలనుకుంటున్నారని మండిపడ్డారు. యుపిఏ ప్రభుత్వం గురించి కేంద్రమంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలు పూర్తిగా తప్పు దారిపట్టించేవని, దానికి ప్రామాణికత చూపాలని డిమాండ్ చేశారు. కొద్ది రోజుల క్రితం వారి డబుల్ ఇంజిన్ సర్కార్ రోడ్లపై నమాజ్ చేసేందుకు కూడా అనుమతించలేదని అన్నారు. మైనారిటీల పట్ల సానుభూతి చూపుతున్నామని చెప్పుకుంటున్నారని, కానీ మైనారిటీ వర్గాల నుండి ఎంతమంది ఎంపిలు ఉన్నారని తాను ప్రశ్నించాలనుకుంటున్నాని అన్నారు.

### వక్ఫ్ బిల్లును బలవంతంగా రుద్దితే
## దేశవ్యాప్త ఉద్యమానికి సిద్ధం



న్యూఢిల్లీ : వక్ఫ్ సవరణ బిల్లును ఆల్ ఇండియా మజ్లిస్ ఇ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఎఐఎంఐఎం) తీవ్రంగా వ్యతిరేకించింది. అయినప్పటికీ నేడు లోక్‌సభలో కేంద్ర మంత్రి రిజిజు ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లును తమపై బలవంతంగా రుద్దితే దేశవ్యాప్త ఉద్యమానికి సిద్ధం అని ఎఐఎంఐఎం ఢిల్లీ అధ్యక్షుడు షోయబ్ జమై హెచ్చరించారు. మైనారిటీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులపై దాడులను సహించేది లేదని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన బుధవారం సామాజిక మాధ్యమం ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. 'ముస్లింలపై వక్ఫ్ బిల్లును బలవంతంగా రుద్దడానికి ప్రయత్నిస్తే దేశవ్యాప్తంగా ఉద్యమం జరుగుతుంది. ఆ ఉద్యమానికి నాంది ఢిల్లీనే అవుతుంది. ఢిల్లీ నుంచే ఈ ఉద్యమం ప్రారంభమవుతుంది. గతసారి ఉద్యమం ముగిసిన చోట నుండే ఈ ఉద్యమం ప్రారంభమవుతుంది. మేము మా ప్రజాస్వామ్య హక్కుల్ని ఉపయోగిస్తాము. రాజ్యాంగంలో మైనారిటీలకు ఇచ్చిన హక్కులపై ఎటువంటి దాడిని మేము సహించము' అని జమై ఎక్స్ పోస్టులో కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాగా, మార్చి 28న ఢిల్లీలో జంతరమంతర్ వద్ద ముస్లింలు ఈ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. అలాగే పాట్నాతోపాటు, పలు రాష్ట్రాల్లో కూడా ఈ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింలు నిరసనలు చేశారు.

# మరింత వేగంగా మహోన్నత 'దానం'




అన్ని దానాల కన్నా అవయవదానం ఎంతో మహోన్నతమైనది. గుండె, కాలేయం, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు వంటి కీలకమైన అవయవాలను కోల్పోయి చావుబతుకుల్లో కొట్టుమిట్టాడుతున్న అభాగ్యులకు అవయవ దానం జరిగితే వారికి పునర్జన్మ లభించినట్టే. అవయవ మార్పిడికి సంబంధించి 1994 నాటి చట్టానికి సవరణలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం 2014 లో తీసుకొచ్చిన టిహెచ్‌ఒటిఎ తోటా ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆఫ్ హూమన్ ఆర్గన్స్ అండ్ టిష్యూస్ యాక్ట్) చట్టాన్ని అమలు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు గత సోమవారం శాసనసభలో ఆమోదించడం గొప్ప విశేషం. దీని వల్ల అవయవ దానాలు, మార్పిడులు ఎలాంటి అడ్డంకులు లేక వేగంగా ముందుకు సాగడానికి మార్గం ఏర్పడింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నిర్వహిస్తున్న ఈ జీవన్‌దాన్ కార్యక్రమం ఇప్పుడు విస్తరణకు నోచుకుంటోంది. అయితే ఈ పేరు కొనసాగుతుందో లేక మారుతుందో చెప్పలేం కానీ ఇది స్టేట్ ఆర్గన్ అండ్ టిష్యూ ట్రాన్స్‌ప్లాంట్ ఆర్గనైజేషన్ (ఎస్‌ఒటిఒ సోటో) గా రూపాంతరం చెందుతుంది. ఆయా రాష్ట్రాల పరిధిలో నేషనల్ ఆర్గన్ ట్రాన్స్‌ప్లాంట్ ప్రోగ్రామ్ విధానాల కింద అవయవ దాతలు, గ్రహీతల వివరాలతో రిజిస్ట్రీ నిర్వహిస్తారు. కావలసిన వారికి అవయవాల కేటాయింపు, తదితర విధులను పక్కాగా అమలు చేస్తారు. ఈ సోటో కీలక బాధ్యతలు దాతలు, గ్రహీతల రికార్డులను పక్కాగా నిర్వహించడమే కాదు అవయవ మార్పిడి సక్రమంగా జరిగేలా అజమాయిషీ చేస్తారు. దీనికి తగ్గట్టు రాష్ట్రంలో అవయవ మార్పిడి కేంద్రాలని నిర్వహిస్తారు. బ్రెయిన్ డెడ్ రోగుల విషయంలో సంబంధిత కుటుంబ సభ్యులను ఒప్పించి, అవయవ దానం ప్రోత్సహిస్తారు. కావలసిన అవయవాలను సేకరించే బాధ్యత తీసుకుంటారు. అలాగే అవయవ దాతలు, గ్రహీతల మధ్య అనుసంధానం బలోపేతం చేస్తారు. ఇప్పుడు రాష్ట్రం లో అవయవ సేకరణ కేంద్రాలు ఎక్కువగా ఏర్పాటవుతాయి. ఇంటెన్సివ్ కేర్ యూనిట్ సౌకర్యం ఉన్న ప్రైవేట్, జిల్లా ఆస్పత్రులు అవయవాలను సేకరించి భద్రపర్చవచ్చు. 'తోటా' వల్ల ఇది వరకు ఉండే నిబంధనలు కొన్ని సరళీకృతం అయ్యాయి. బ్రెయిన్ డెడ్ అయిన లేదా మరణించిన వారి నుంచి అవయవాలను సేకరించి, మార్పిడి చేసేందుకు వీలుగా నిబంధనల్లో మార్పులు జరిగాయి. ఒక కుటుంబంలోని సభ్యులు ఎవరైనా అవయవ దానం చేయడానికి తోటా అనుమతిస్తుంది. కొన్ని రకాల జన్యుపరమైన సమస్యల వల్ల పిల్లలకు కాలేయ మార్పిడి చేయాల్సి వచ్చినప్పుడు వారి తాతలు, అమ్మమ్మలు సులువుగా కాలేయ దానం చేయవచ్చు. 1995 నాటి నిబంధనల ప్రకారం బ్రెయిన్‌డెడ్‌ను ప్రకటించే అధికారం న్యూరోసర్జన్లు, న్యూరోఫిజీషియన్లకు మాత్రమే ఉండేది. ఇప్పుడు కొత్త నిబంధనల ప్రకారం ఫిజీషియన్, సర్జన్, ఇంటెన్సివిస్ట్, అనస్థీషియన్ కూడా బ్రెయిన్ డెడ్‌ను ప్రకటించడానికి అర్హులు. అలాగే అవయవాలను అక్రమ రవాణా లేదా అక్రమ మార్పిడి చేస్తే రూ. 5 వేలు వరకు జరిమానా, మూడేళ్ల వరకు జైలుశిక్ష విధించేవారు. ఇప్పుడు కొత్త నిబంధనల ప్రకారం జరిమానా రూ. కోటి వరకు, జైలుశిక్ష పదేళ్ల వరకు పెంచారు. గతంలో అవయవ దానం అంటే చనిపోయిన వారి కళ్లు దానం చేయడం మాత్రమే అనుకునేవారు. కానీ పదేళ్లలో ప్రజల్లో అవగాహన పెరగడంతో కళ్లతోపాటు ఇతర అవయవ దానాలు కూడా పెరిగాయి. 2020 నుంచి అవయవ దానం చేసిన వారిని పరిశీలిస్తే 41 ఏళ్ల నుంచి 60 ఏళ్ల లోపు వారే ఎక్కువగా ఉన్నారు.గత ఐదేళ్లలో 41 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల లోపు వారు 187 మంది అవయవ దానం చేశారు. 51 నుంచి 60 ఏళ్ల లోపు వారు 190 మంది, 61 నుంచి 70 ఏళ్ల వయసు వారు 88 మంది ఉన్నారు. అవయవ దానం చేసిన యువకుల్లో 21 నుంచి 30 ఏళ్ల లోపు వారు 149 మంది, 31 నుంచి 40 ఏళ్లలోపు వారు 140 మంది ఉన్నారు. 1 నుంచి 10 ఏళ్ల లోపు వారు ఆరుగురు, 11 నుంచి 20 ఏళ్ల లోపు వారు 64 మంది ఉన్నారు. 71 నుంచి 78 ఏళ్ల లోపు వారు 36 మంది ఉంటే, 81 ఏళు పైబడినవారు 2020 లో ఇద్దరు, 2023లో ఒక్కరు తమ అవయవాలను దానం చేశారు. 2020 నుంచి అవయవ దానం చేసిన 863 మందిలో మహిళలు 672 మంది కాగా, పురుషులు కేవలం 191 మంది మాత్రమే ఉండడం గమనార్హం. దేశం మొత్తం మీద అవయవ మార్పిడిలో తమిళనాడు మొదటి స్థానంలో ఉంది.తమిళనాడులో మిలియన్ జనాభాకు 1.9% వంతున అవయవ మార్పిడి ఉంటోంది. ఇది జాతీయ సగటు 0.65 శాతం కన్నా ఎక్కువ. తెలంగాణలో కూడా దీనిపై చైతన్యం పెరిగింది. ఏటా 700 సగటుతో అవయవ మార్పిడి కేసులు నమోదవుతున్నాయి. గత పదేళ్లలో రాష్ట్రంలో అవయవ దానం చేసిన వారి సంఖ్య 1594 వరకు ఉంది. అవయవ మార్పిడి ద్వారా గత పన్నెండేళ్లలో 6 వేల మంది పునర్జన్మ పొందారు. ఈ ఆరు వేల మందిలో అత్యధికంగా 2394 మందికి కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు జరగ్గా, 1462 మందికి కాలేయం (లివర్) మార్పిడి శస్త్ర చికిత్సలు జరిగాయి. 2013 నుంచి రాష్ట్రంలో గుండె మార్పిడి శస్త్ర చికిత్సలు కూడా జరుగుతున్నాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు 218 మందికి గుండె మార్పిడి శస్త్ర చికిత్సలు జరగ్గా, 2017, 2022లో వరుసగా, 32, 31 వంతున గుండె మార్పిడి శస్త్ర చికిత్సలు జరిగాయి. ఇంకా అవయవ మార్పిడి కోసం రాష్ట్ర ప్రభుత్వ జీవన్‌దాన్ కార్యక్రమం కింద 3823 మంది నమోదు చేసుకున్నారు. దీనిని బట్టి రాష్ట్రంలో అవయవ మార్పిడిపై ప్రజల్లో అవగాహన పెరిగిందని చెప్పవచ్చు.

# జర్నలిస్టు సంఘాలే నడుం బిగించాలి!




మారిన సామాజిక, రాజకీయ, సాంకేతిక పరిస్థితులలో ప్రజల పక్షాన ప్రభుత్వాలను ప్రశ్నించే సామాజిక మాధ్యమాల సంఖ్య పెరిగిపోతోంది. ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభంగా ఉండి, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికితెచ్చి సుపరిపాలనలో, అభివృద్ధిలో భాగం కావలసిన జర్నలిస్టులు తమ వ్యక్తిగత ఎజెండాలతో, రాజకీయ ఆలోచనలతో జర్నలిస్ట్ అనే పదానికి అర్థం మార్చేస్తున్నారు. అన్ని రంగాలలో మార్పులు వచ్చినట్లే పత్రికా రంగంలోనూ వచ్చిన మార్పులకు తోడు, సాంకేతిక విప్లవంతో కొత్తగా వచ్చిన ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాలు జర్నలిస్టు అనే పదానికి అర్థం మార్చివేశాయి. కనీస భాషా పరిజ్ఞానం ఉన్న ఎవరైనా ఫోన్ సహాయంతో చానల్ ప్రారంభించి తనకు తోచినట్లుగా తన భావాలను వెల్లడించే అవకాశం ఏర్పడింది. కానీ భారత రాజ్యాంగం ఇచ్చిన భావప్రకటనా స్వేచ్ఛ అనే ఆయుధాన్ని దుర్వినియోగం చేస్తూ, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేస్తూ అసత్యాలను, అర్థసత్యాలను ప్రచారం చేయడమే లక్ష్యంగా సామాజిక మాధ్యమాలు కోకొల్లలుగా పుట్టుకొచ్చాయి. 2014 తరువాత కేంద్ర, రాష్ట్రాలలో ఏర్పడ్డ ప్రభుత్వాలు, రాజకీయ పార్టీల అండదండలతో యూట్యూబ్ ఛానళ్ళు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. వీటిపై ఎలాంటి నియంత్రణ లేకపోవడం, వీటిలో ప్రసారం అయ్యే అంశాలు ఎంతగా అసహ్యంగా, జుగుప్సాకరంగా ఉంటే అంత ఎక్కువగా ప్రచారం కావడంవల్ల వీటి నిర్వాహకులు అంతకంతకు రెచ్చిపోతున్నారు. వార్తా ప్రచురణలో, ప్రసారంలో విమర్శ, వ్యంగ్యం అనే వాటికి స్థానం ఉంది. రాజకీయ నాయకులే కాదు, అధికారులు చేసే పొరపాట్లను, ఆశ్రిత పక్షపాతాన్ని ఎండగట్టడానికి ఇవి అవశ్యం కూడా. కానీ కొన్ని యూట్యూబ్ ఛానళ్లలో, డిజిటల్ ప్లాట్ ఫారాలలో విమర్శ స్థానంలో జుగుప్సాకరమైన భాషలో తిట్ల దండకం, వ్యంగ్యం పేరిట బూతులు మాట్లాడడం జరుగుతోంది. ఇదేమంటే, ఇదే మా మాండలికం అనే దుర్దశ వచ్చింది. ఏ మాండలికంలోనైనా సభ్యత, సంస్కారం ఉంటుంది. గ్రామీణ భాషలో తిట్టినా దానికి హద్దులు, సరిహద్దులు ఉంటాయి. ఈ ధోరణిని అరికట్టడానికి ప్రభుత్వాలు ఏర్పరిచే నియంత్రణలు, చట్టాలకన్నా జర్నలిస్టు సంఘాలే ముందుకు రావాలి. గతంలో జర్నలిస్టు సంఘంలో సభ్యత్వం అంటే అదొక గౌరవంగా ఉండేది. ఒకటి రెండు సంఘాలే ఉండేవి. వివిధ కారణాల వల్ల కోకొల్లలుగా సంఘాలు ఏర్పడడం, ఎవరికీ జర్నలిస్టులపట్ల నియంత్రణ లేకపోవడం,ఈ సంఘాలు కూడా ప్రాంత, కుల, రాజకీయ వర్గాలుగా విడిపోవడం కూడా కారణంగా చెప్పుకోవాలి. జర్నలిస్టు సంఘాల చీలికకు మొదటి కారణం ఆనాటి పత్రికా యజమానుల విభజించి పాలించు అనే ధోరణి ప్రధాన కారణం. పత్రికల్లో పనిచేసే వారికి జీతాలు ఇవ్వాల్సి వస్తుందనే కారణంతో, విలేకరి పేరుకు ముందు వెనక తోకలు తగిలించి, పబ్బం గడుపుకొన్న పత్రికల యాజమాన్యాలు పాత్రికేయ వృత్తిని భ్రష్టు పట్టించాయి. కనీస భాష, సంస్కారం లేకుండా, అసభ్యకరంగా, ఆక్షేపణీయంగా మాట్లాడేవారిని కట్టుదిట్టం చేయాలంటే పాత్రికేయ సంఘాలన్నీ తమలోని వైయక్తిక విభేదాలను మరిచి, ఒక ఐక్యవేదికగా ఏర్పడాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వాలు చట్టాలు చేయడం, వాటిపై గగ్గోలు పెట్టడానికి బదులుగా పాత్రికేయులే తమకు తాము నియంత్రణను ఏర్పాటు చేసుకోవడం ఆరోగ్యకరం. ఇక ఎవరు జర్నలిస్టులు అంటే, ప్రతి యూట్యూబ్ చానల్ నిర్వాహకుడు, ప్రతి డిజిటల్ ప్లాట్ ఫామ్ నిర్వాహకుడు కనీస విలువలతో కూడిన స్వీయ నియంత్రణను పాటించేలా ఒక మార్గదర్శక నియమావళి ఏర్పాటు చేసుకోవాలి. ప్రభుత్వాలు కూడా ఏళ్ల తరబడి జర్నలిస్టులకు గుర్తింపు కార్డులు ఇవ్వకుండా జాప్యం చేయడం సరికాదు. చట్టసభల్లో ఉన్నట్లు అసభ్యకరమైన, అప్రజాస్వామికమైన భాష అంటూ కొన్ని నియమాలు ఏర్పరుచుకోవడం అవసరం. ముందుగా జర్నలిస్టుల సంఘాలు ఈ విషయంలో చొరవ తీసుకోవాలి. పూర్వ సంపాదకులు, లబ్ధప్రతిష్టులుగా పేరొందినవారు ఈ విషయంలో మౌనం వీడాలి. నియంత్రణ పాటించనివారి గుర్తింపును రద్దు చేయడానికి, వారిని ఎలాంటి సమావేశాలకు పిలువకుండా నియంత్రించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలి.

# బెట్టింగ్ యాప్‌లకు జీవితాలు బలి




ప్రస్తుతం బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసేవాళ్లపై తెలంగాణ పోలీసులు చర్యలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ఇంకా యాప్స్ ప్రమోషన్‌ను ఆపడం లేదు. దేశవ్యాప్తంగా బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తూ కోట్లలో సంపాదిస్తున్నవాళ్లు వేల మంది ఉన్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో సెలబ్రిటీలే కాకుండా మరికొందరు బెట్టింగ్ టిప్స్ మాటున యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారు. టెలిగ్రామ్‌లో బెట్టింగ్ టిప్స్ పేరుతో ఛానళ్లు ఓపెన్ చేసి, అందులో మ్యాచ్ ప్రిడక్షన్స్ చెబుతూ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారు. ఇలా ఈజీ మనీ కోసం అలవాటు పడినటువంటి చాలా మంది యువతీ యువకులు ఆన్‌లైన్‌లో బెట్టింగ్ ఆటలు ఆడి తమ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. సరదాగా ఆడటం మొదలుపెట్టి, ఆ ఆటలకు బానిసై, పెయిడ్ గేమ్స్, బెట్టింగ్ గేమ్స్ ఆడి దాచుకున్న డబ్బులను కోల్పోయి అప్పుల ఊబిలో చిక్కుకుపోయి, అప్పులు కట్టలేక తమ ప్రాణాలను బలి తీసుకుంటున్నారు. అప్పుల పాలైనటువంటి వారు తిరిగి కట్టలేక ఇంట్లో వాళ్లకు చెప్పలేక, తమ ప్రాణాలు తీసుకుంటున్నారు. ఇంకొందరైతే అప్పులు తీర్చేందుకు దొంగలుగా, చైన్స్ స్నాచర్లుగా, సైబర్ నేరగాళ్లుగా మారుతున్నారు. డబ్బుల కోసం ఇంట్లో వారిని చంపడానికి కూడా వెనకాడడం లేదు. బంధాలు బంధుత్వాలను కూడా మరిచి ప్రాణాలను తీస్తున్నారు. ఈ పెయిడ్ గేమ్స్, ఆన్‌లైన్ గేమ్స్ బారినపడి నేటి యువత తన భవిష్యత్తును నాశనం చేసుకుంటుంది. ఇందులో ఎక్కువగా 20 నుండి 35 సంవత్సరాల వయస్కులు ఎక్కువగా ఉండడం అందరినీ ఆందోళన కలిగించే విషయం. ఈజీ మనీ కోసం అలవాటు పడినటువంటి వారు ఇంటర్నెట్‌లో లేదా స్మార్ట్ ఫోన్‌లో ఆన్‌లైన్ గేమ్‌లను వెతికి అందులోని రమ్మి, ఐపిఎల్ బెట్టింగ్, ఫ్రీ మనీ ఎర్నింగ్ యాప్స్ అని ఎన్నో యాప్‌లను ఉపయోగిస్తూ ఆన్ లైన్‌లో సరదాగా మొదలుపెట్టిన ఆటలు, చివరికి వాటికి అలవాటు పడి జీవితాన్ని బలి తీసుకునే దిశగా వెళుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా టెలిగ్రామ్‌లో క్రికెట్ అనలిస్టు పేరుతో ఒకరు, సౌత్ ఇండియా కింగ్ పేరుతో మరొకరు విపరీతంగా బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారు. ప్రిడక్షన్స్ ఇవ్వడం ద్వారా మీరు లాభాలు సంపాదించండంటూ తమ ఛానల్‌ను, బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారు. ఇలా టెలిగ్రామ్, వాట్సప్‌లో గ్రూపులు ఓపెన్ చేస్తూ బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్‌ను చాలా మంది ఓ వృత్తిగా ఎంచుకుంటున్నారు. కొందరికి అవి ఆన్‌లైన్ గేమ్స్ అని, క్రికెట్ బెట్టింగ్ అని తెలియకుండానే ఆ ఊబిలో చిక్కుకొని పోతున్నారు. కరోనా సమయంలో పిల్లలకు ఆన్ లైన్ క్లాసులు జరిగేవి. అలాంటి సమయంలో పాఠశాల విద్యార్థులు మొదలుకొని కళాశాలలో చదువుకునేటువంటి యువతీ యువకులు, నిరుద్యోగులు, ఉద్యోగ ఉపాధి లేనివారు ఈజీగా డబ్బులు సంపాదించాలనే యావతో ఆన్ లైన్ ఆటలకు అడిక్ట్ అయ్యి, వాటిపై ఇంట్రెస్ట్ చూపి, డబ్బులు డిపాజిట్ చేసి గేమ్ ఆడితే సంపాదించవచ్చు అన్న ఆశలతో అప్పులు చేసి, అప్పుల ఊబిలో కూరుకుపోయి కష్టపడి సంపాదించిన దాన్నంతా కూడా పోగొట్టుకుంటున్నారు. బెట్టింగులను ఆర్గనైజ్ చేసే వాళ్ళు మొదట్లో కావాలనే కొంత డబ్బును యూజర్లు గెలుచుకునేలా చేస్తారు. దీంతో ఉత్సాహంగా మరింత సొమ్ము తెచ్చి గేమ్స్ ఆడుతూ బెట్టింగ్ కడుతుంటారు. డబ్బులు పోగొట్టుకున్నా మళ్లీ రాకపోతాయని ప్రయత్నిస్తూ నిండా మునిగిపోతుంటారు. కొద్ది రోజులుగా రాష్ట్రంలో చాలా మంది యూత్ ఇలాగే నష్టపోయారు. ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలు వివిధ రకాల యాప్‌లు , వెబ్ సైట్‌ల ద్వారా బిజినెస్ చేస్తున్నాయి. ఇప్పుడు గూగుల్, పేటిఎం, ఫోన్ పేలో ద్వారా కూడా ఈ ఆటలను అందుబాటులోకి తీసుకొచ్చాయి. కొన్ని సంస్థలు పెయిడ్ గేమ్స్ ద్వారా గేమర్స్‌కి మనీ ఇస్తున్నాయి. ఆన్‌లైన్ రమ్మీ వంటి గేమ్‌లకు రూ. 50 నుంచి కూడా డబ్బు పెట్టే చాన్స్ ఉంటుంది. ముందు కొంత అమౌంట్ గేమ్ ఆడే వారి అకౌంట్‌లోకి వస్తుంది. దీంతో పాటు గేమ్‌లకు రివార్డ్ ఇస్తూ ఆకర్షిస్తుంటారు. టి 20లు, వన్ డేలు, ఐపిఎల్, ఆఖరికి టెస్ట్ మ్యాచ్‌లు, ప్రో కబడ్డీ, రమ్మీ, పేకాట వీడియో గేమ్స్ ఇలా ఆన్ లైన్ మోసానికి బలవుతూ ఉన్నారు. ఇవేకాక ఆన్ లైన్ స్పాట్, బ్లాక్ జాక్, బక్కట్ పోకర్, తీన్ పట్టి, అందరు బహార్, ఆన్‌లైన్ క్యాష్‌ను ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో యాప్‌లు, ఆన్‌లైన్‌లో మోసాలు పెరిగిపోయి, మొదట్లో రూపాయల్లో ఆశపెట్టి వందల్లో లాభాలు చూపి, తర్వాత వేళల్లో ఆశపెట్టి లక్షలు దోచేస్తున్నారు. నేటి యువతీ యువకులకు పలు రకాల ఆటలపై ప్రజల్లో ఉన్న మోజును క్యాష్ చేసుకునేందుకు నకిలీ యాప్‌లను సృష్టించి, వాటి ద్వారా కూడా సులువుగా డబ్బులు సంపాదిస్తున్నారు. ఈ బెట్టింగ్ ఆన్ లైన్ గేమ్‌ల ద్వారా, బెట్టింగ్ యాప్‌ల ద్వారా, ఇంకా కొన్ని యాప్‌ల గనుక చూస్తే ఇంకా ముందుకు వెళ్లి వారే రుణాలు ఇస్తూ మళ్లీ డబ్బులు కట్టించి అదే గేమ్‌కు బానిసగా కూడా చేస్తున్నారు. స్మార్ట్ ఫోన్లు రాకముందు ప్రశాంతమైన జీవితం గడిపినటువంటి వారు స్మార్ట్ ఫోన్లు వచ్చిన తర్వాత జీవితాలను బలి తీసుకుంటున్నారు. ఈ ఆన్ లైన్ బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు చైనా, సౌదీ అరేబియా, అరబ్ దేశాల నుంచి ఆపరేటింగ్ చేస్తుంటారు. ఇటీవల చత్తీస్‌గఢ్ లో వెలుగు చూసిన మహాదేవ యాప్ కేసులో ఇదే విషయం తేటతెల్లమైంది. ప్రముఖులతో యాడ్స్ ఇప్పించడం అమాయకులను ముగ్గులోకి దించడం ద్వారా డబ్బులు వసూలు చేయడం, మొత్తంగా ఆటలకు బానిసలు చేయడం నిత్యకృతమైంది. ఇటీవల కాలంలో ఒక కలెక్టర్ దగ్గర పనిచేసేటువంటి గన్‌మెన్ సైతం అప్పుల ఊబిలో చిక్కి తన కుటుంబంతో సహా ప్రాణాలను కోల్పోయారు. ఇలా ఆన్‌లైన్ మోసాలతో దేశంలో కొన్ని వందల మంది ప్రాణాలను కోల్పోవడం జరుగుతున్నది. ఈ దారుణాలు జరుగుతున్నటువంటి క్రమంలో స్మార్ట్‌ఫోన్ల వాడకం తగ్గించడం మేలు. ఖాళీగా ఉంటూ ఏదైనా చూస్తున్న కొద్దీ ఏవేవో ప్రకటనలు, ఆకర్షించే బొమ్మలు, ఆటలు, మన డిస్‌ప్లే మీద ఆకర్షిస్తూ ఉంటాయి. మరి అలాంటి తరుణంలో వాటి జోలికి పోకుండా వాటిని యాపులను డౌన్‌లోడ్ చేసుకోకుండా ఉంటే మంచిది. వాటి మీద టచ్ చేస్తే ఆ యాప్‌లు డౌన్‌లోడ్ అయి మీ అకౌంట్లో ఉన్నటువంటి డబ్బులు గానీ లేదా డబ్బులు పెట్టి నష్టపోయేటువంటి పరిస్థితి గానీ వస్తుంది. దానివల్ల ఇంట్లో అనర్థాలు, ఇబ్బందులు, అప్పుల గొడవలు, మనస్పర్థలు, ప్రశాంతత లేక ఆత్మహత్యల ఆలోచనలు వచ్చే ప్రాణాలనే బలి తీసుకునేటువంటి అవకాశం ఉంటుంది. అందుకే స్మార్ట్ ఫోన్‌లో కానీ, ఇంటర్నెట్‌లో కానీ తెలిసినటువంటి యాపులను వినియోగించడం మంచిది. తెలియని యాప్‌ల జోలికి వెళ్ళకూడదు. ముఖ్యంగా బెట్టింగ్ యాప్స్ బారిన పడి లక్షల్లో అప్పులు చేసి తీర్చలేని పరిస్థితుల్లో ఆత్మహత్యలకు పాల్పడుతూ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్న ఘటనలు అధికంగా జరుగుతున్న వేళ ఈ యాప్స్ ప్రమోషన్‌తో పాటు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్ వినిపిస్తోంది. అలాగే వారిపై చర్యలు తీసుకొని, ఉజ్వల భవిష్యత్తు వున్న భవితను కాపాడుదామని ఆశిద్దాం.

నేటి శుభోదయ — ప్రతి క్షణం - ప్రజల కోసం — తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

### మరింత వేగంగా మహోన్నత 'దానం'

(విశ్లేషణ)

అన్ని దానాల కన్నా అవయవదానం ఎంతో మహోన్నతమైనది. గుండె, కాలేయం, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు వంటి కీలకమైన అవయవాలను కోల్పోయి చావుబతుకుల్లో కొట్టుమిట్టాడుతున్న అభాగ్యులకు అవయవ దానం జరిగితే వారికి పునర్జన్మ లభించినట్టే. అవయవ మార్పిడికి సంబంధించి 1994 నాటి చట్టానికి సవరణలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం 2014 లో తీసుకొచ్చిన టిహెచ్ఒటిఎ తోటా (ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆఫ్ హూమన్ ఆర్గన్స్ అండ్ టిష్యూస్ యాక్ట్) చట్టాన్ని అమలు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు గత సోమవారం శాసనసభలో ఆమోదించడం గొప్ప విశేషం. దీని వల్ల అవయవ దానాలు, మార్పిడులు ఎలాంటి అడ్డంకులు లేక వేగంగా ముందుకు సాగడానికి మార్గం ఏర్పడింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నిర్వహిస్తున్న ఈ జీవన్‌దాన్ కార్యక్రమం ఇప్పుడు విస్తరణకు నోచుకుంటోంది. అయితే ఈ పేరు కొనసాగుతుందో లేక మారుతుందో చెప్పలేం కానీ ఇది స్టేట్ ఆర్గన్ అండ్ టిష్యూ ట్రాన్స్‌ప్లాంట్ ఆర్గనైజేషన్ (ఎస్ఒటిఒ సోటో) గా రూపాంతరం చెందుతుంది. ఆయా రాష్ట్రాల పరిధిలో నేషనల్ ఆర్గన్ ట్రాన్స్‌ప్లాంట్ ప్రోగ్రామ్ విధానాల కింద అవయవ దాతలు, గ్రహీతల వివరాలతో రిజిస్ట్రీ నిర్వహిస్తారు. కావలసిన వారికి అవయవాల కేటాయింపు, తదితర విధులను పక్కాగా అమలు చేస్తారు. ఈ సోటో కీలక బాధ్యతలు దాతలు, గ్రహీతల రికార్డులను పక్కాగా నిర్వహించడమే కాదు అవయవ మార్పిడి సక్రమంగా జరిగేలా అజమాయిషీ చేస్తారు. దీనికి తగ్గట్టు రాష్ట్రంలో అవయవ మార్పిడి కేంద్రాలని నిర్వహిస్తారు. బ్రెయిన్ డెడ్ రోగుల విషయంలో సంబంధిత కుటుంబ సభ్యులను ఒప్పించి, అవయవ దానం ప్రోత్సహిస్తారు. కావలసిన అవయవాలను సేకరించే బాధ్యత తీసుకుంటారు. అలాగే అవయవ దాతలు, గ్రహీతల మధ్య అనుసంధానం బలోపేతం చేస్తారు. ఇప్పుడు రాష్ట్రం లో అవయవ సేకరణ కేంద్రాలు ఎక్కువగా ఏర్పాటవుతాయి. ఇంటెన్సివ్ కేర్ యూనిట్ సౌకర్యం ఉన్న ప్రైవేట్, జిల్లా ఆస్పత్రులు అవయవాలను సేకరించి భద్రపర్చవచ్చు. 'తోటా' వల్ల ఇది వరకు ఉండే నిబంధనలు కొన్ని సరళీకృతం అయ్యాయి. బ్రెయిన్ డెడ్ అయిన లేదా మరణించిన వారి నుంచి అవయవాలను సేకరించి, మార్పిడి చేసేందుకు వీలుగా నిబంధనల్లో మార్పులు జరిగాయి. ఒక కుటుంబంలోని సభ్యులు ఎవరైనా అవయవ దానం చేయడానికి తోటా అనుమతిస్తుంది. కొన్ని రకాల జన్యుపరమైన సమస్యల వల్ల పిల్లలకు కాలేయ మార్పిడి చేయాల్సి వచ్చినపుడు వారి తాతలు, అమ్మమ్మలు సులువుగా కాలేయ దానం చేయవచ్చు. 1995 నాటి నిబంధనల ప్రకారం బ్రెయిన్‌డెడ్‌ను ప్రకటించే అధికారం న్యూరోసర్జన్లు, న్యూరోఫిజీషియన్లకు మాత్రమే ఉండేది. ఇప్పుడు కొత్త నిబంధనల ప్రకారం ఫిజీషియన్, సర్జన్, ఇంటెన్సివిస్ట్, అనస్థీషియన్ కూడా బ్రెయిన్ డెడ్‌ను ప్రకటించడానికి అర్హులు. అలాగే అవయవాలను అక్రమ రవాణా లేదా అక్రమ మార్పిడి చేస్తే రూ. 5 వేలు వరకు జరిమానా, మూడేళ్ల వరకు జైలుశిక్ష విధించేవారు. ఇప్పుడు కొత్త నిబంధనల ప్రకారం జరిమానా రూ. కోటి వరకు, జైలుశిక్ష పదేళ్ల వరకు పెంచారు. గతంలో అవయవ దానం అంటే చనిపోయిన వారి కళ్లు దానం చేయడం మాత్రమే అనుకునేవారు. కానీ పదేళ్లలో ప్రజల్లో అవగాహన పెరగడంతో కళ్లతోపాటు ఇతర అవయవ దానాలు కూడా పెరిగాయి. 2020 నుంచి అవయవ దానం చేసిన వారిని పరిశీలిస్తే 41 ఏళ్ల నుంచి 60 ఏళ్ల లోపు వారే ఎక్కువగా ఉన్నారు.గత ఐదేళ్లలో 41 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల లోపు వారు 187 మంది అవయవ దానం చేశారు. 51 నుంచి 60 ఏళ్ల లోపు వారు 190 మంది, 61 నుంచి 70 ఏళ్ల వయసు వారు 88 మంది ఉన్నారు. అవయవ దానం చేసిన యువకుల్లో 21 నుంచి 30 ఏళ్ల లోపు వారు 149 మంది, 31 నుంచి 40 ఏళ్లలోపు వారు 140 మంది ఉన్నారు. 1 నుంచి 10 ఏళ్ల లోపు వారు ఆరుగురు, 11 నుంచి 20 ఏళ్ల లోపు వారు 64 మంది ఉన్నారు. 71 నుంచి 78 ఏళ్ల లోపు వారు 36 మంది ఉంటే, 81 ఏళ్లు పైబడినవారు 2020 లో ఇద్దరు, 2023లో ఒక్కరు తమ అవయవాలను దానం చేశారు. 2020 నుంచి అవయవ దానం చేసిన 863 మందిలో మహిళలు 672 మంది కాగా, పురుషులు కేవలం 191 మంది మాత్రమే ఉండడం గమనార్హం. దేశం మొత్తం మీద అవయవ మార్పిడిలో తమిళనాడు మొదటి స్థానంలో ఉంది.తమిళనాడులో మిలియన్ జనాభాకు 1.9% వంతున అవయవ మార్పిడి ఉంటోంది. ఇది జాతీయ సగటు 0.65 శాతం కన్నా ఎక్కువ. తెలంగాణలో కూడా దీనిపై చైతన్యం పెరిగింది. ఏటా 700 సగటుతో అవయవ మార్పిడి కేసులు దీనిపై చైనమోదవుతున్నాయి. గత పదేళ్లలో రాష్ట్రంలో అవయవ దానం చేసిన వారి సంఖ్య 1594 వరకు ఉంది. అవయవ మార్పిడి ద్వారా గత పన్నెండేళ్లలో 6 వేల మంది పునర్జన్మ పొందారు. ఈ ఆరు వేల మందిలో అత్యధికంగా 2394 మందికి కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు జరగ్గా, 1462 మందికి కాలేయం (లివర్) మార్పిడి శస్త్ర చికిత్సలు జరిగాయి. 2013 నుంచి రాష్ట్రంలో గుండె మార్పిడి శస్త్ర చికిత్సలు కూడా జరుగుతున్నాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు 218 మందికి గుండె మార్పిడి శస్త్ర చికిత్సలు జరగ్గా, 2017, 2022లో వరుసగా, 32, 31 వంతున గుండె మార్పిడి శస్త్ర చికిత్సలు జరిగాయి. ఇంకా అవయవ మార్పిడి కోసం రాష్ట్ర ప్రభుత్వ జీవన్‌దాన్ కార్యక్రమం కింద 3823 మంది నమోదు చేసుకున్నారు. దీనిని బట్టి రాష్ట్రంలో అవయవ మార్పిడిపై ప్రజల్లో అవగాహన పెరిగిందని చెప్పవచ్చు.

# పర్యావరణం హననంలో అసోందే అగ్రస్థానం



అటవీ భూమి విషయంలో 1996 డిసెంబర్‌లో టిఎన్ గోదావర్మన్ తిరుముల్పాడ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు మైలురాయి. తీర్పు అటవీ భూమికి సంబంధించి నిఘంటువు అర్థాన్ని పునర్నిర్వచించినప్పటికీ, తర్వాత అధికారం లోకి వచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్యంగా కేంద్రం, రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వాలు సుప్రీం కోర్టు ఆదేశాలను నీర్చుగార్చడానికి ప్రయత్ని స్తున్నాయి. అటవీ నిర్మూలన లో అసోం అగ్రస్థానంలో ఉంది. 2023 ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్ ప్రకారం అసోంలో ప్రస్తుతం అటవీ విస్తీర్ణం 19,699.73 చదరపు కిలోమీటర్లుగా ఉంది. కానీ 2021-2023 మధ్య 86.66 చదరపు కిలోమీటర్ల అడవి అంతరించిపోయింది.అసోంలోని 2,13,253.91 హెక్టార్ల అటవీ భూమి ఆక్రమణకు గురైందని నివేదిక వెల్లడించింది. భారత దేశంలో అత్యధికంగా, మహారాష్ట్రలో 57,554.87 హెక్టార్లు, అరుణాచల్‌ప్రదేశ్‌లో 53,499.96 హెక్టార్ల అటవీ భూమి ఆక్రమణకు గురైంది. ఇదిలా ఉండగా, లక్షద్వీప్, పుదుచ్చేరిలో ఆక్రమణకు గురైన భూమి సున్నా హెక్టార్లు. జస్టిస్ ప్రకాశ్ శ్రీవాస్తవ ఆధ్వర్యంలోని ధర్మాసనం, నిపుణుడు అఫ్రోజ్ అహ్మద్ అసోం అటవీ సంరక్షణ, పరిరక్షణ చట్టాలను ఉల్లంఘించిందని పేర్కొన్నారు. ఇది ఈశాన్య ప్రాంతం అంతటా వాతావరణ మార్పు ప్రభావాలను మరింత తీవ్రతరం చేసింది.మూడు కీలక రిజర్వు ఫారెస్ట్‌ల ఆక్రమణల వివరాలను సమర్పించ వలసిందిగా కోరినా అటవీ శాఖ, పర్యావరణ పరిరక్షణ, పర్యావరణ మార్పుల మంత్రిత్వశాఖ, అసోం ప్రభుత్వం నివేదిక సమర్పించడంలో వైఫల్యం చెందడం పట్ల నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. చార్దువార్ రిజర్వ్ ఫారెస్ట్, బలిపార రిజర్వ్ ఫారెస్ట్, సోనై రూపాయ్ వన్యప్రాణుల అభయారణ్యంతో కూడిన మూడు అడవుల భూమి ఆక్రమణ అంశం ఒక సంవత్సరంగా దర్యాప్తులో ఉంది. 2024 ఆగస్టులో ఈ వివాదంపై నివేదిక సమర్పించవలసిందిగా అటవీ, పర్యావరణ పరిరక్షణ, పర్యావరణ మార్పుల మంత్రిత్వశాఖ, అసోం చీఫ్ సెక్రటరీ జాతీయ గ్రీన్ ట్రిబ్యూనల్ ఆదేశాలను పట్టించుకోలేదు.ఈ విషయంలో మీడియాలో వచ్చిన కథనాల ప్రాతిపదికగా 2004 జనవరిలో సుమోటోగా కేసు నమోదు చేసి, 44 హెక్టార్ల అటవీ రక్షణ జోన్ భూమిని పోలీసు కమాండో బెటాలియన్‌కు కేటాయించి అంశంపై వివరణ ఇవ్వాల్సిందిగా అసోం మంత్రిత్వశాఖ, హైలకండి జిల్లా మెజిస్ట్రేట్, అటవీ శాఖ, పర్యావరణ పరిరక్షణ మార్పు మంత్రిత్వ శాఖలకు నోటీసులు జారీ చేసింది.ఇదే సమయంలో గౌహతి సమీపంలోని గర్భాంగా వన్యప్రాణుల పరిరక్షణ కేంద్రానికి సంబంధించిన ప్రాధమిక నోటిఫికేషన్‌ను ఏమాత్రం చట్టపరమైన ప్రక్రియ ను అనుసరించకుండానే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల పర్యావరణ కార్యకర్తలు తీవ్రంగా విమర్శించారు. అసోం పర్యావరణ, అటవీశాఖ వెబ్ సైట్ ప్రకారం, ప్రభుత్వం 2022 మార్చి 28న రాణి, గర్భాంగా రిజర్వు అడవులలో దాదాపు 73 చదరపు మైళ్లను గర్భాంగా వన్యప్రాణుల అభయారణ్యంగా పేర్కొంటూ ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది.అటవీ చట్టం ప్రకారం నోటిఫికేషన్ జారీ చేయబడిన తర్వాత, ఆ జోన్ రక్షిత ప్రాంతం హోదాను పొందుతుందని గమనించాలి. ప్రభుత్వం ఏదైనా అటవీ భూమి హోదాను మార్చాలన్నా జాతీయ వన్యప్రాణుల బోర్డు, సుప్రీం కోర్టు ఆమోదం పొందవలసి ఉంటుంది. ఆ తర్వాతే నిర్ణయం తీసుకోవాలి. అత్యధికంగా ఖడ్గ మృగాలు, అరుదైన అంతరించిపోతున్న పక్షులకు నెలవైన పొబిటియోరా వన్యప్రాణుల అభయారణ్యంను డీ నోటిఫై చేయాలని అంతకుముందు అసోం ప్రభుత్వం నిర్ణయించింది. తప్పనిసరిగా పాటించవల సిన ప్రక్రియను చేపట్టకుండానే, పొబిటి యోరా వన్యప్రాణుల అభయారణ్యాన్ని డీ నోటిఫై చేయాలన్న అసోం ప్రభుత్వం నిర్ణయాన్ని సుప్రీం కోర్టు తీవ్రంగా విమర్శించింది. డీనోటిఫికేషన్ వల్ల అసోంలో వన్యప్రాణులు తీవ్రంగా నష్టపోయాయి. ఏనుగులు ఆహారం కోసం గ్రామాలలోకి, జనారణ్యంలోకి ప్రవేశించాయి. ఈ విధంగా ఏనుగులు గ్రామాలలో ప్రవేశించడం వల్ల జరిగిన ఘర్షణల్లో 2019 -2020, 2023 -24 మధ్య 383 మంది మనుషులు, 91 ఏనుగులు చనిపోయాయని అధికార నివేదికలు చెబుతున్నాయి. ఇదే ధోరణి కొనసాగితే అసోంలో తీవ్రంగా జీవవైవిధ్యం నష్టమవుతుందని, పర్యావరణలో అస్థిరత ఏర్పడుతుందని, మనుషులకు వన్యప్రాణులకు మధ్య ఘర్షణలు మరీ పెచ్చుపెరుగుతాయని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు. అటవీ కొండలలో గ్రానేట్ మైనింగ్ హాతీ ఉల్తా పహార్ అం ఏనుగులు ఎక్కే గొండ అని అర్థం. అసోంలోని మోరిగావ్ జిల్లాలోని మయోంగ్ ప్రాంతంలోని ప్రజలు కొండను గ్రానైట్ తవ్వకాల కోసం లీజుకు ఇవ్వాలన్న రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం హాతీ ఉతా పహార్ కొండ ప్రాంతంలో గ్రానైట్ తవ్వకాల కోసం బిడ్లను ఆహ్వానించడంలో చూపిన తొందరపాటు, స్థానిక ప్రజల అభిప్రాయాలను తీసుకోకపోవడం, గ్రామస్థులను విశ్వాసంలోకి తీసుకోకుండా పర్యావరణానికి హాని కలిగించే ఈ ప్రాజెక్టును రహస్యంగా అమలు చేయడానికి యత్నిస్తున్న తీరు తీవ్రంగా కలవరం కలిగిస్తూ, పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది. ప్రపంచంలో అడవులకు సంబంధించి పర్యవేక్షించే ఓపెన్ సోర్స్ వెబ్ గ్లోబల్ ఫారెస్ట్ వాచ్ సమర్పించిన నివేదిక, ఈశాన్య భారతంలో 2001- 23 సంవత్సరాల మధ్య నష్టమైన అడవులు వివరాలు దగ్గరగా ఉన్నాయి. దేశంలో దాదాపు 75 శాతం చెట్లు ఈ కాలంలో ధ్వంసమైపోయాయి. ఈ ప్రాంతంలోని అన్ని రాష్ట్రాల కన్నా ఎక్కువగా అసోంలోనే చాలా చెట్లు నాశనమైపోయాయి.

ల్యాండ్ మార్క్ తీర్పు

1996 డిసెంబర్‌లో టిఎన్ గోదావర్మన్ తిరుముల్పాడ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన మైలురాయి వంటి తీర్పును 2025 మార్చి 4న మరో సారి సుప్రీం కోర్టు సమర్థించింది. అడవులను పునర్నిర్వచించి, దాని విస్తృతిని అన్నింటినీ నిఘంటువు అర్థం ద్వారా అర్థం చేసుకోవాలని మరో మారు తీర్పు నిచ్చింది. రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, కేంద్ర పాలిత ప్రాంతాల నిర్వాహకులు తమ అధికార పరిధిలోని అడవులను గుర్తించడానికి ఒక నెలలోపు నిపుణుల కమిటీలను ఏర్పాటు చేయడంలో విఫలమైతే, అటవీ ప్రాంతాలు, వర్గీకరించని, కమ్యూనిటీ అటవీ భూములతో సహా భూముల ఏకీకృత రికార్డును తయారు చేయడంలో విఫలమైతే వారు వ్యక్తిగతంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని సుప్రీం కోర్టు మార్చి 4న తీవ్ర హెచ్చరిక జారీ చేసింది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు అటవీ ప్రాంతాల తగ్గింపుకు దారితీసే ఎటువంటి చర్యలు తీసుకోవద్దని సుప్రీం కోర్టు గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. 2023 అటవీ సంరక్షణ చట్టానికి సవరణలను సవాలుచేస్తూ దాఖలైన పిటిషన్లను విచారిస్తూ న్యాయమూర్తులు బిఆర్ గవాయ్, కె వినోద్ చంద్రన్ లతో కూడిన ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. 2025 ఫిబ్రవరి 3న మధ్యంతర ఉత్తర్వు జారీ అయింది. అటవీ విస్తీర్ణం తగ్గడానికి దారితీసే ఏ చర్యను తాము అనుమతించబోమని, పరిహారంగా భూమిని అందించకుండా, తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు, భారత యూనియన్ లేదా ఏ రాష్ట్రం అటవీ భూమిని తగ్గించే ఎటువంటి చర్యలు తీసుకోరాదని ధర్మాసనం పేర్కొంది. 2023లో మోడీ ప్రభుత్వం అటవీ చట్టానికి సవరణ చేయడం ద్వారా ప్రవేశపెట్టిన అత్యంత హానికరమైన నిబంధనలలో ఒకదాన్ని సుప్రీం కోర్టు తోసిపుచ్చింది. ఇది 1980 అక్టోబర్ 25న లేదా ఆ తర్వాత ప్రభుత్వ రికార్డుల లో అడవులుగా నమోదు చేసిన నోటిఫైడ్ అడవులుకు, అటవీ ప్రాంతాలకు అడవి నిర్వచనాన్ని పరిమితం చేసింది. ఈ సవరణలు అడవి నిర్వచనాన్ని కుదించాయని, అటవీయేతర వినియోగానికి 1.99 లక్షల చదరపు కిలోమీటర్ల భూమిని అందుబాటులోకి తెస్తాయని పిటిషనర్లు వాదిస్తున్నారు. ఈ మార్పులపై, ముఖ్యంగా విస్తారమైన అటవీ ప్రాంతాలను చట్టపరమైన రక్షణ నుండి మినహాయించడంపై కోర్టు గతంలో ఆందోళన వ్యక్తం చేసింది. 2023లోని వన సంరక్షణ సంవర్ధన్ నియమాలలోని 16(1) ప్రకారం అటవీ భూముల రికార్డుల ఏకీకరణ ప్రక్రియను పూర్తి చేయలేదని కేంద్రం న్యాయాధికారి తెలిపారు. నిపుణుల కమిటీలు గుర్తించిన అడవులవంటి ప్రాంతాలు, కమ్యూనిటీ అటవీభూముల పరిరక్షణ చట్టం పరిధిలోకి తీసుకువస్తుంది. 1996 తీర్పులో నిఘంటువు అర్థంలో అడవులను చేర్చడంతో పాటు, 1980 నాటి అసలు అటవీ చట్టంలోని సెక్షన్ 2 లోని 'అడవి' అనే పదం కింద గుర్తింపు పొందిన అన్ని అడవులకు రిజర్వు, రక్షిత అడవులకు వర్తిస్తాయని పేర్కొంది.1996 ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు నవంబర్ 2023, ఫిబ్రవరి 2024, ఫిబ్రవరి 3, 2025, మార్చి 4, 2025 నాడు ఇచ్చిన మూడు తదుపరి ఆదేశాల ద్వారా బలోపేతం చేసింది. 16(1) నిబంధన ప్రకారం నిపుణుల కమిటీలను ఏర్పాటు చేసి, వారి అటవీ భూముల ఏకీకృత రికార్డులను సమర్పించాలనే 1996 తీర్పు నెరవేర్చడానికి, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు సమర్పించే నివేదికల కోసం కోర్టు నెలల తరబడి వేచి ఉంది. ప్రతి రాష్ట్రం, కేంద్ర పాలిత ప్రాంతంలోని నిపుణుల కమిటీలు అడవులను గుర్తించాలి.వీటిలో గతంలో నరికివేసిన అడవులకు గుర్తింపు ఉంటుంది, అలాగే ప్రైవేటు వ్యక్తులకు చెందిన తోటప్రాంతాలను కూడా కవర్ చేస్తుంది. సుప్రీం కోర్టు ఆదేశాలను రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు చిత్తశుద్ధి తో అమలు చేసి వచ్చే ఆరు నెలలలోగా కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని మార్చి 4న సుప్రీం కోర్టు ఆదేశించింది. అటవీ పెంపకం కోసం రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వం పరిహారంగా ప్రత్యామ్నాయ భూమిని అందించకపోతే, కేంద్రం లేదా, రాష్ట్రం అటవీ భూమిని తగ్గించడానికి ఎటువంటి చర్యలు తీసుకోకూడదనిసుప్రీం కోర్టు ఆదేశించింది. అత్యున్నత న్యాయస్థానం ఆదేశం వల్ల అటవీ భూమిని లీనియర్ ప్రాజెక్టులకు కేటాయిస్తే, పరిహారంగా మరిన్ని అడవులను పెంచేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేలా, సుప్రీం కోర్టును ఆశ్రయించడానికి వెసులుబాటు కల్పించవచ్చు. 1996లో సుప్రీం కోర్టు గోదావర్మన్ కేసులో ఇచ్చిన తీర్పు స్ఫూర్తితో ఈ ఆందోళనలను పరిష్కరించాలి.

# కోల్పోయిన కోటలపై జగన్ గురి



: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. వరుస భేటీలను నిర్వహిస్తోన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే దిశగా కార్యాచరణకు సిద్ధమౌతున్నారు. జగన్ 2.0 అంటూ గతంలో ప్రకటించారు జగన్. దీనికి అనుగుణంగా అడుగులు వేస్తోన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి సాకే శైలజానాథ్.. వైఎస్ఆర్సీపీలో చేరడం మరింత ఊపునిచ్చినట్టయింది. కాంగ్రెస్‌కు చెందిన మరికొందరు సీనియర్లు వైసీపీ కండువా కప్పుకొంటారనే ప్రచారం సైతం జరుగుతోంది. ఈ పరిస్థితుల మధ్య జగన్ మరోసారి సీనియర్ నాయకులతో భేటీ కానున్నారు. పలు అంశాలపై వారితో చర్చించారు. చంద్రబాబు- పవన్ కల్యాణ్ ప్రభుత్వంపై రోజు రోజుకు వ్యతిరేకత పెరుగుతోందని గుర్తు చేశారు. చంద్రబాబు మోసాలను ప్రజల్లో మరింత ఎండగట్టాలంటూ పిలుపునివ్వనున్నారు. అదే సమయంలో తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మరోసారి జగన్ భేటీ కానున్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో పార్టీ తరపున నిలబడిన ప్రజా ప్రతినిధులతో ఆయన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రలోభాలు, బెదిరింపులకు తలొగ్గకుండా పార్టీ కోసం నిల్చున్న వారిని స్వయంగా అభినందించనున్నారు. తెలుగుదేశం సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఎన్ని కుట్రలు, కుతంత్రాలు, దౌర్జన్యాలు, కిడ్నాప్‌లు చేసినా, కేసులు పెట్టి వేధించినా.. అన్ని ఇబ్బందులను గట్టిగా ఎదుర్కొని పార్టీ కోసం నిలబడి పోరాడిన వారి చిత్తశుద్ధి, అంకితభావాన్ని జగన్ ప్రశంసించనున్నారు. వారిని అభినందించనున్నారు. ఈ సమావేశానికి బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, బాపట్ల జిల్లాల్లోని ఎనిమిది నియోజకవర్గాలకు చెందిన వైఎస్ఆర్సీపీ ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు, పార్టీ మండల అధ్యక్షులు, కో- ఆప్షన్ సభ్యులు హాజరు కానున్నారు. జగన్ వారిని ముఖాముఖి కలుసుకోనున్నారు. ఇటీవలి స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో చోటు చేసుకున్న అప్రజాస్వామిక పరిణామాలు చర్చించడంతో పాటు, భవిష్యత్ కార్యాచరణపైనా సమావేశంలో పార్టీ అధ్యక్షులు దిశా నిర్దేశం చేస్తారు. ముఖ్యంగా కష్టకాలంలో పార్టీ కోసం అన్ని కష్టాలు ఎదుర్కొని నిలబడిన నాయకులు, ప్రజా ప్రతినిధులకు మరింత స్ఫూర్తినిచ్చేలా ఈ సమావేశం నిర్వహించనున్నారు.

# కొత్త మంత్రుల లిస్టుపై రాహుల్ అభ్యంతరం - మార్పులు, అనూహ్య నిర్ణయం..!!

తెలంగాణ మంత్రివర్గ విస్తరణ వేళ అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నెల 3వ తేదీన మంత్రివర్గ విస్తరణ ఉంటుందని అందరూ భావించారు. లిస్టు ఫైనల్ అయినట్లు పార్టీ ముఖ్య నేతల్లో చర్చ జరిగింది. నలుగురు పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. అయితే, ఢిల్లీ కేంద్రంగా చివరి నిమిషంలో కొత్త ట్విస్టులు చోటు చేసుకుంటున్నాయి. మంత్రుల లిస్టులో పార్టీ అగ్రనేత రాహుల్ ట్విస్ట్ ఇచ్చారు. కొందరి పేర్ల పైన అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. దీంతో, పార్టీ నేతలు కొత్త జాబితా పైన కసరత్తు చేస్తున్నారు. మరో ఇద్దరు పేర్లు తెర మీదకు వస్తున్నాయి.



### కీలక పరిణామాలు

తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు అంతా సిద్దమైన వేళ కీలక పరిణామాలు చోటు చేసుకొంటు న్నాయి. ఈ నెల 3వ తేదీన విస్తరణ ఉంటుందని అందరూ భావించారు. గత నెలలో ఢిల్లీలో జరిగని సమావేశంలో ప్రస్తుత కేబినెట్ లో ఆరు స్థానాలు ఖాళీగా ఉండగా.. నలుగురికి తొలుత అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. సామాజిక - ప్రాంతీయ సమీకరణాల ఆధారంగా వీరి ఎంపిక కసరత్తు నిర్వహించారు. తాజాగా ఉగాది నాడు గవర్నర్ తో సీఎం రేవంత్ సమావేశ సమయంలో నూ మంత్రివర్గ విస్తరణ గురించి వెల్లడించినట్లు తెలిసింది. అయితే, ఇప్పుడు విస్తరణ వేళ ఢిల్లీ కేంద్రంగా అనూహ్య పరిణామాలు తెర మీదకు వస్తున్నాయి.

### రాహుల్ అభ్యంతరం

మంత్రివర్గ విస్తరణలో పేర్ల పైన రాహుల్ ఆరా తీసినట్లు సమాచారం. అందులో కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డికి అవకాశం ఇవ్వటం పైన ప్రశ్నించినట్లు చెబుతున్నారు. ఇప్పటికే కోమటిరెడ్డి వెంకట రెడ్డి మంత్రిగా ఉండగా.. ఆయన సోదరుడు రాజగోపాల్ రెడ్డికి తిరిగి అవకాశం ఏంటని రాహుల్ పార్టీ ముఖ్య నేతలను ప్రశ్నించినట్లుగా సమాచారం. అయితే, పార్టీలో చేరే సమయంలోనే వివేక్ తో పాటుగా రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి పైన హామీ ఇచ్చినట్లు పార్టీ నేతలు వివరించారు. తాము పూర్తి స్థాయిలో ఆలోచన చేసిన తరువాత తుది నిర్ణయం చెప్పే వరకూ వేచి చూడాలని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో సీనియర్ నేత జానా రెడ్డి పార్టీ హైకమాండ్ కు రాసిన లేఖ సంచనలంగా మారుతోంది.

### ప్రతిష్టంభన

ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ కు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేదని.. ఆ జిల్లాలకు అవకాశం ఇవ్వాలని జానారెడ్డి లేఖలో కోరారు. ఇదే సమయంలో సామాజిక వర్గాల వారీగా పలువురు నేతలు ఢిల్లీ కేంద్రంగా లాబీయింగ్ ముమ్మరం చేసారు. తమ వర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలని పెద్ద ఎత్తున ఒత్తిడి పెంచుతున్నారు. ఇటు, ఇప్పటికే మంత్రివర్గంలో సుదర్శన్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, వాటికి శ్రీహరి, వివేక పేర్లు ఖరారైనట్లు ప్రచారం సాగుతోంది. ఇప్పుడ రాహుల్ అభ్యంతరంతో ఈ పేర్ల లిస్టులో మార్పులు చోటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది. పార్టీలో సీనియర్లు.. సామాజిక అంశాలు.. జిల్లాల కూర్పు తెర మీదకు రావటంతో ఈ నెల 3న మంత్రివర్గ విస్తరణ జరగటం సందేహంగానే కనిపిస్తోంది. ప్రస్తుతం రేవంత్ తో పాటుగా పార్టీ ముఖ్య నేతలు ఢిల్లీలోనే ఉన్నారు. దీంతో, మంత్రివర్గ విస్తరణ పైన ఢిల్లీలో ఈ రోజు కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# సింధు తర్వాత ఎవరు?

# స్పోర్ట్స్ న్యూస్



**సింగిల్స్‌లో కళ తప్పుతున్న భారత బ్యాడ్మింటన్**

**అందనంత దూరంలో ఆశాకిరణాలు**

**అలసత్వంతో వెటరన్ ప్లేయర్లు**

క్రీడా విభాగం : భారత బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో ప్రకాశ్ పదుకొనే దిగ్గజం. తదనంతరం ఎన్నో ఏళ్ల తర్వాత తెలుగుతేజం పుల్లెల గోపీచంద్ ఆ స్థానాన్ని భర్తీ చేశాడు. వీళ్లిద్దరు పురుషుల కేటగిరీలో లెజెండ్స్! కానీ అమ్మాయిల విభాగంలో మాత్రం స్టార్లు, విజేతలంటూ ఎవరూ లేరు. మళ్లీ గోపీచంద్ తనకెంతో పేరు ప్రఖ్యాతలు తెచ్చిన 'ఆట'కు తిరిగివ్వాలనే లక్ష్యంతో కోచ్‌గా మారాక భారత బ్యాడ్మింటన్ 'కోర్టు'లో రాణులు వెలుగులోకి వచ్చారు. అతను సానబెట్టిన సైనా నెహ్వాల్ ఓ వెలుగు వెలిగింది.

ఎన్నో ఏళ్లుగా మహిళల సింగిల్స్‌లో ఉనికి లేని భారత్‌కు ఘనవిజయాలు, ఒలింపిక్ పతకం తెచ్చి పెట్టింది. ఆమె ఆడుతుండగానే పీవీ సింధు దూసుకొచ్చింది. సింధుది గోపీచంద్ స్కూలే (కోచింగ్). ఆమె అచిరకాలంలోనే సైనాను మరిపించింది. బ్యాడ్మింటన్‌లో మురిపించింది. దేశాన్ని గర్వపడేలా చేసింది. ప్రపంచ చాంపియన్‌షిప్, ప్రపంచ నంబర్‌వన్ ర్యాంక్, ఒలింపిక్స్ క్రీడల్లో రజతం, కాంస్యం ఇలా ఒకటేమిటి అన్నింటా సింధు మార్కు కనబడింది. అయితే కొంతకాలంగా సింధు ఆటతీరు గాడి తప్పింది.

గాయాలు వెన్నంటే వైఫల్యాలతో గత రెండు సీజన్లు సింధుకు కలిసి రాలేదు. సింధు అంతర్జాతీయ బ్యాడ్మింటన్‌లో ఇంకొన్నాళ్లు కొన సాగుతుంది. కానీ తర్వాతే భారత బ్యాడ్మింటన్‌లో సింధు వారసురాలు కనబడటం లేదు. దీంతో సమీప భవిష్యత్తులో మహిళల సింగిల్స్‌లో ఆశాకిరణం ఫలానా అనే వారు లేక ప్రభ కోల్పోయే ప్రమాదంలో పడింది. ఈ ప్రమాద ఘంటికలు 2025 సీజన్ ప్రారంభంలోనే మోగాయి. ఆసియా మిక్స్‌డ్ టీమ్ బ్యాడ్మింటన్ టోర్నీ (కింగ్‌డావో%-%చైనా)లో చివరి నిమిషంలో గాయంతో సింధు వైదొలగగా... బరిలోకి దిగిన భారత జట్టు క్వార్టర్ ఫైనల్‌తోనే సరిపెట్టుకుంది.

పురుషుల, మహిళల సింగిల్స్‌లలో నిలకడలేని ప్రదర్శనతో భారత్ మూల్యం చెల్లించుకుంటోంది. ఒక్క పురుషుల డబుల్స్‌లోనే ఆంధ్రప్రదేశ్ షట్లర్ సాత్విక్ సాయిరాజ్ తన భాగస్వామి చిరాగ్ షెట్టితో



కలిసి స్థిరంగా రాణిస్తున్నాడు. వీరైతే విజయం (పతకం) లేదంటే రన్నరప్... ఇదీ కుదరకపోతే కనీసం సెమీఫైనల్ వరకైనా భారత ఆశల పల్లకిని మోసుకెళ్తున్నాడు.

ఎంతో ఎత్తుకు ఎదిగినట్లే ఎదిగి...

క్రికెట్ మతమైన భారత్‌లో, ఘనచరిత్ర కలిగిన హాకీ, పతకాలపై గురి పెట్టే షూటింగ్‌లతో పాటు బ్యాడ్మింటన్ కూడా పతకాలు తెచ్చే ప్రముఖ క్రీడాంశమైంది. 2012 నుంచి భారత షట్లర్లు వరుసగా మూడు ఒలింపిక్ పతకాలు సాధించారు. లండన్ (2012)లో సైనా... 'రియో'లో (2016)... 'టోక్యో'లో (2020) సింధు పతకాలు పట్టుకొచ్చారు. దీంతో పాటు ప్రపంచ చాంపియన్‌షిప్, ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణ, రజత, కాంస్యాలకు లెక్కేలేదు. ఒలింపిక్ నుంచి ఒలింపిక్ కాలచక్రంలో మిన్నంటే ప్రదర్శనతో షట్లర్లు వెలుగులీనారు. కిడాంబి శ్రీకాంత్, హెచ్‌ఎస్ ప్రణయ్, లక్ష్యసేన్ ఇలా వచ్చిన వారే. పతకం తేలేకపోయినా పురుషుల్లో లక్ష్య సేన్, మహిళల్లో సింధు పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించారు. కానీ తదుపరి ఒలింపిక్స్‌లో ఈ అర్హత ముచ్చట కూడా దక్కేలా కనబడటం లేదు. ఎందుకంటే శ్రీకాంత్, లక్ష్య సేన్, ప్రణయ్‌లలో పదును తగ్గింది. మ్యాచ్‌లు గెలిచే సత్తా కరువైంది. మహిళల సింగిల్స్‌లో సింధుకు ఇటు ఆటతీరులో నిలకడ లేదు! అటు ఫిట్‌నెస్‌లో స్థిరత్వం లేదు. దీంతో కొత్త ఒలింపిక్ సైకిల్‌లో వీళ్లెవరూ ముందుకెళ్లే షట్లర్లు కానేకారని స్పష్టంగా అర్థమవుతోంది.

ఏమిటీ పరిస్థితి... ఎందుకీ దుస్థితి!

శ్రీకాంత్, ప్రణయ్‌లు వెటరన్ ప్లేయర్లు కావడంతో సహజంగా వయసు పైబడిన ఛాయలు వారిని వెనక్కి లాగుతున్నాయి. కానీ లక్ష్యసేన్ తన కెరీర్ ఆరంభంలోనే సంచలన విజయాలతో ఔరా అనిపించాడు. కానీ కొన్నాళ్లుగా అలసత్వమో... అనాసక్తినో తెలియదు కానీ ఆశించిన స్థాయి ఆటతీరే కనబరచడం లేదు. ఇది భారత పతకాలపై పెను ప్రభావం చూపుతున్నాయి. మహిళల సింగిల్స్‌లో సింధు ఎన్నో సాధించింది. దేశానికి ఎంతో పేరు తెచ్చింది.

కానీ ఆమె తర్వాత కోర్ గ్రూపులో ఉండే కొదమ సింహాలను మాత్రం భారత బ్యాడ్మింటన్ రంగం తయారు చేయలేకపోయింది. నిజం చెప్పాలంటే డబుల్స్ ప్రాధాన్యం వల్ల సింగిల్స్ స్టార్లు కరువైనట్లు ర్యాంకింగ్స్ ద్వారా స్పష్టమవుతోంది. పురుషుల డబుల్స్‌లో పదో ర్యాంక్‌తో సాత్విక్%-%చిరాగ్ జోడీ, మహిళల డబుల్స్‌లో తొమ్మిదో ర్యాంక్‌తో గాయత్రీ%-%ట్రెసా జాలీ జోడీ టాప్%-%10లో ఉన్నాయి.

కానీ సింగిల్స్‌లో సింధు (17), మాళవిక బన్సోద్ (23), అనుపమ ఉపాధ్యాయ్ (44), రక్షిత శ్రీ (45), ఆకర్షి కశ్యప్ (48), ఉన్నతి హుడా (55), తస్నిమ్ మీర్ (63), అన్‌మోల్ ఖరబ్ (67)... లక్ష్య సేన్ (18), ప్రణయ్ (29), కిరణ్ జార్జి (36), ప్రియాన్షు రజావత్ (38), ఆయుశ్ శెట్టి (44), సతీశ్ కుమార్ కరుణాకరన్ (47), తరుణ్ మన్నేపల్లి (53), కిడాంబి శ్రీకాంత్ (54), శంకర్ ముత్తుస్వామి (59)ల ర్యాంక్‌లు సమీప భవిష్యత్తులో భారత బ్యాడ్మింటన్‌కు ఎదురయ్యే సవాళ్లను కళ్లకు కడుతున్నాయి.

నంబర్‌వన్ ర్యాంక్ దేవుడెరుగు... అసలు టాప్%-%10లో నిలువగలిగే ప్లేయరే కనిపించడం లేదు. కానీ... కాంపిటీటివ్ బెంచ్ (పోటీల్లో సత్తాచాటే బెంచ్)ను ముందుచూపుతో తయారు చేయడంలో భారత బ్యాడ్మింటన్ సంఘం (బాయ్) నిర్లక్ష్యం కనబడుతోంది.

కిం కర్తవ్యం?

తదుపరి లాస్ ఏంజెలిస్ (2028) ఒలింపిక్స్ సైకిల్ మొదలైంది. తాజా పరిణామాలు, నిరాశాజనక ప్రదర్శనలు, వస్తోన్న ఫలితాలపై 'బాయ్' వెంటనే దృష్టి పెట్టాలి. అంటే విశ్వక్రీడలకు ఇంకా మూడేళ్ల సమయం వుంది. ఈ లోపు కామన్వెల్త్ గేమ్స్, ఆసియా గేమ్స్, ప్రపంచ చాంపియన్‌షిప్ తదితర ఈవెంట్లెన్నో జరుగుతాయి. ఈ నేపథ్యంలో 'బాయ్' గానీ, 'సాయ్'గానీ ఇప్పుడే మేల్కొవాలి. ఒలింపిక్స్ మిషన్‌కు ఓ విజన్‌తో పని చేయాలి.

బాగా ఆడే షట్లర్లు ఎందుకిలా అయ్యారో సమీక్షించాలి. వర్ధమాన షట్లర్లను గుర్తించి ఆర్థిక అండదండలు అందించాలి. కేంద్ర క్రీడా శాఖ 'టాప్స్'లా 'బాయ్' కూడా సానుకూల దృక్పథంతో తమ ప్లేయర్లకు ఇంటా బయటా కోచింగ్‌కు, కోచ్‌లకు పెద్ద ఎత్తున వెచ్చించాలి. ఓ క్రమపద్ధతిలో లక్ష్యాలను పెట్టుకొని ఫలితాల కోసం కష్టపడితే పరిస్థితిలో మార్పు రావొచ్చు.

## శ్రేయస్ అయ్యర్‌కు ఆ క్రెడిట్ దక్కలేదు: టీమిండియా దిగ్గజం




ఐపీఎల్-2025 లో పంజాబ్ కింగ్స్ అదరగొడుతోంది. కొత్త కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో వరుస విజయాలతో దూసుకుపోతోంది. తమ తొలి మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌పై గెలిచిన పంజాబ్.. తాజాగా లక్నో సూపర్ జెయింట్స్‌ను చిత్తు చేసింది. పంత్ సేనను సొంత మైదానంలో ఎనిమిది వికెట్ల తేడాతో ఓడించి వరుసగా రెండో గెలుపు నమోదు చేసింది ఇక ఈ రెండు విజయాల్లోనూ పంజాబ్ సారథి శ్రేయస్ అ?య్యర్‌ది కీలక పాత్ర. గుజరాత్‌పై 42 బంతుల్లోనే 97 పరుగులతో చెలరేగిన అయ్యర్.. లక్నోతో మ్యాచ్‌లో 30 బంతుల్లో 52 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ధనాధన్ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో జట్టును గెలిపించాడు.

### బ్యాటింగ్ నైపుణ్యాలు అద్భుతం

ఈ నేపథ్యంలో ఇటు బ్యాటర్‌గా.. అటు కెప్టెన్‌గా రాణిస్తున్న శ్రేయస్ అయ్యర్‌పై టీమిండియా దిగ్గజం, కామెంటేటర్ సునిల్ గావస్కర్ (%ూబఅఅశ్రీ +ఱఝుంఝుతీ%) ప్రశంసలు కురిపించాడు. శ్రేయస్ బ్యాటింగ్ నైపుణ్యాలు అద్భుతమని కొనియాడాడు. అదే విధంగా.. అయ్యర్ పట్ల కోల్‌కతా నైట్ రైడర్స్ వ్యవహరించిన తీరును గావస్కర్ ఈ సందర్భంగా విమర్శించాడు.

### శ్రేయస్ అయ్యర్‌కు ఆ క్రెడిట్ దక్కలేదు

"2024లో కేకేఆర్‌ను గెలిపించిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్. కానీ అతడికి దక్కాల్సిన, రావాల్సిన గుర్తింపు రాలేదు. కేకేఆర్ విజయంలో అతడికి క్రెడిట్ దక్కలేదు. ఏదేమైనా అతడి కెప్టెన్సీ రికార్డు ఎంతో గొప్పగా, ఆకట్టుకునే విధంగా ఉంది" అని గావస్కర్ ప్రశంసలు కురిపించాడు. కాగా ఐపీఎల్-2024లో శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో కోల్‌కతా జట్టు చాంపియన్‌గా నిలిచిన విషయం తెలిసిందే. దాదాపు పదేళ్ల విరామం తర్వాత కేకేఆర్‌కు మరోసారి టైటిల్ దక్కడంలో అతడు కీలకంగా వ్యవహరించాడు. అయితే, ఈ విజయం మెంటార్ గౌతం గంభీర్ ఖాతాలో పడింది. శ్రేయస్ అయ్యర్ కంటే ఎక్కువగా గౌతీకే క్రెడిట్ దక్కింది.

### రూ. 26.75 కోట్లు ఖర్చు చేసి

ఈ పరిణామాల నేపథ్యంలో మెగా వేలానికి ముందే కేకేఆర్ ఫ్రాంఛైజీతో శ్రేయస్ అయ్యర్ తెగదెంపులు చేసుకున్నాడు. ఈ క్రమంలో ఐపీఎల్-2025 వేలంపాటలోకి వచ్చిన అతడి కోసం ఫ్రాంఛైజీలన్నీ ఎగబడ్డాయి. అయితే, ఎంత ధరకైనా వెనుకాడని పంజాబ్ కింగ్స్ ఏకంగా రూ. 26.75 కోట్లు ఖర్చు చేసి ఆఖరికి అతడిని దక్కించుకుంది. కెప్టెన్‌గా అతడికి పగ్గాలు అప్పగించింది. ఈ క్రమంలో పైసా వసూల్ ప్రదర్శనతో శ్రేయస్ అయ్యర్ రాణిస్తుండటంతో పంజాబ్ కింగ్స్ యాజమాన్యం సంతోషంలో మునిగిపోయింది. ఇదే జోరులో వరుస విజయాలు సాధించి.. తొలి టైటిల్ గెలవాలని ఆకాంక్షిస్తోంది. కాగా శ్రేయస్ అయ్యర్ ఐపీఎల్‌లో ఇప్పటి వరకు 117 మ్యాచ్‌లు పూర్తి చేసుకుని 3276 పరుగులు సాధించాడు. ఇందులో 23 అర్ధ శతకాలు ఉన్నాయి.

### ఐపీఎల్-2025: లక్నో వర్సెస్ పంజాబ్ స్కోర్లు

లక్నో స్కోరు: 171/7 (20)

పంజాబ్ స్కోరు: 177/2 (16.2)

ఫలితం: ఎనిమిది వికెట్ల తేడాతో లక్నోపై పంజాబ్ విజయం

ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్: ప్రభ్‌సిమ్రన్ సింగ్ (34 బంతుల్లో 69).

## రిజ్వాన్, బాబర్ విఫలం.. పాకిస్తాన్‌ను చిత్తు చేసిన న్యూజిలాండ్




పాకిస్తాన్ క్రికెట్ జట్టు రాత మారటం లేదు. వరుస ఓటములతో చతికిల పడ్డ పాక్.. తాజాగా న్యూజిలాండ్‌తో రెండో వన్డేలోనూ పరాజయం పాలైంది. ఫలితంగా మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ఆతిథ్య జట్టుకు సిరీస్ సమర్పించుకుంది.కాగా ఐదు టీ20లు, మూడు వన్డేలు ఆడేందుకు పాకిస్తాన్ జట్టు న్యూజిలాండ్ లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో కొత్త కెప్టెన్ సల్మాన్ ఆఘా సారథ్యంలో టీ20 సిరీస్‌లో 4-1తో ఘోర పరాభవం చవిచూసింది. అనంతరం.. రిజ్వాన్ కెప్టెన్సీలో శనివారం తొలి వన్డే ఆడిన పాక్.. 73 పరుగుల తేడాతో ఓడిపోయింది.ఈ క్రమంలో బుధవారం ఇరుజట్ల మధ్య రెండో వన్డే జరిగింది. హామిల్టన్ వేదికగా టాస్ గెలిచిన పాకిస్తాన్ తొలుత బౌలింగ్ ఎంచుకోగా.. న్యూజిలాండ్ బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్లలో రైస్ మరియూ 18 పరుగులకు పరిమితం కాగా.. నిక్ కెల్లీ 31 పరుగులు చేశాడు. మిగతా వాళ్లలో హెన్రీ నికోల్స్(22), ముహమ్మద్ అబ్బాస్ (41) ఫర్వాలేదనిపించగా.. మిచెల్ హే దంచికొట్టాడు.

సెంచరీకి ఒక్క పరుగు దూరంలో

ఈ వికెట్ కీపర్ బ్యాటర్ 78 బంతులు ఎదుర్కొని ఏడు ఫోర్లు, ఏడు సిక్సర్ల సాయంతో 99 పరుగులతో అజేయంగా నిలిచాడు. సెంచరీకి ఒక్క పరుగు దూరంలో నిలిచిపోయినప్పటికీ.. కివీస్ మెరుగైన స్కోరు సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. మిచెల్ ధనాధన్ ఇన్నింగ్స్ కారణంగా కివీస్ నిర్ణీత 50 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 292 పరుగులు చేసింది. పాక్ బౌలర్లలో మొహమ్మద్ వసీం జూనియర్, సూఫియాన్ ముకీమ్ రెండేసి వికెట్లు తీయగా.. ఫాహిమ్ అష్రఫ్, అకిఫ్ జావేద్, హ్యారిస్ రవూఫ్ ఒక్కో వికెట్ దక్కించుకున్నారు.

పేకమేడలా కుప్పకూలిన టాపార్డర్

ఇక లక్ష్య ఛేదనలో పాకిస్తాన్ ఆరంభం నుంచే తడబడింది. కివీస్ పేసర్ల ధాటికి పాక్ టాపార్డర్ పేకమేడలా కుప్పకూలింది. ఓపెనర్లు అబ్దుల్లా షఫీక్ (1), ఇమామ్ ఉల్ హక్(1)తో పాటు బాబర్ ఆజం , కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ (5) సింగిల్ డిజిట్ స్కోర్లకే పెవిలియన్ చేరారు.సల్మాన్ ఆఘా 9 పరుగులకే నిష్క్రమించగా.. తయ్యబ్ తాహిర్ 13 పరుగులు చేశాడు. ఇలా బ్యాటర్లంతా విఫలమైన వేళ..బౌలింగ్ ఆల్‌రౌండర్ ఫాహిమ్ అష్రఫ్ బ్యాట్‌తో చెలరేగాడు. 80 బంతుల్లో ఆరు ఫోర్లు, మూడు సిక్స్‌ల సాయంతో 73 పరుగులు సాధించాడు. అతడికి తోడుగా పేసర్ నసీం షా రాణించాడు. కేవలం 44 బంతుల్లోనే 51 పరుగులతో అలరించాడు. వీరిద్దరి అర్ధ శతకాల కారణంగా పాక్ అవమానకర నుంచి తప్పించుకుంది. 41.2 ఓవర్లలో 208 పరుగులకు ఆలౌట్ అయి.. 84 పరుగుల తేడాతో పరాజయం పాలైంది.

ఐదేసిన బెన్ సీర్స్

కివీస్ బౌలర్లలో రైటార్మ్ పేసర్ బెన్ సీర్స్ ఐదు వికెట్లతో పాక్ బ్యాటింగ్ ఆర్డర్ పతనాన్ని శాసించగా.. జేకబ్ డఫీ మూడు, నాథన్ స్మిత్, విలియం ఓరూర్కీ ఒక్కో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు. కివీస్ బ్యాటర్ మిచెల్ హేకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

ఇక ఈ విజయంతో మరో వన్డే మిగిలి ఉండగానే బ్రేస్‌వెల్ బృందం పాక్‌పై వన్డే సిరీస్ గెలుపు నమోదు చేసింది. ఇరుజట్ల మధ్య ఏప్రిల్ 5 నాటి నామమాత్రపు వన్డేతో పాక్ కివీస్ టూర్ ముగుస్తుంది. కాగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025లో రిజ్వాన్ బృందం న్యూజిలాండ్, టీమిండియా చేతుల్లో ఓడింది. బంగ్లాదేశ్‌తో మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కావడంతో గెలుపు అన్నదే లేకుండా ఈ వన్డే టోర్నీని ముగించింది. తాజాగా న్యూజిలాండ్ పర్యటనలోనూ మరోసారి చెత్త ప్రదర్శనతో వన్డే సిరీస్ చేజార్చుకుంది.

## అంతర్జాతీయ హాకీకి వందన గుడ్‌బై

**భారత్ తరఫున అత్యధిక మ్యాచ్‌లు ఆడిన మహిళా క్రీడాకారిణిగా ఘనత**



న్యూఢిల్లీ: భారత్ తరఫున అత్యధిక మ్యాచ్‌లు ఆడిన మహిళా హాకీ ప్లేయర్‌గా గుర్తింపు పొందిన వందన కటారియా అంతర్జాతీయ కెరీర్‌కు వీడ్కోలు పలికింది. ఉత్తరాఖండ్‌కు చెందిన 32 ఏళ్ల వందన భారత్ తరఫున 320 మ్యాచ్‌లు ఆడి 158 గోల్స్ సాధించింది. తన 15 ఏళ్ల అంతర్జాతీయ కెరీర్‌లో వందన పలుమార్లు భారత విజయాల్లో ముఖ్యపాత్ర పోషించింది. 2020 టోక్యో ఒలింపిక్స్‌లో నాలుగో స్థానంలో నిలిచిన భారత జట్టులో... 2016 రియో ఒలింపిక్స్‌లో పోటీపడ్డ భారత జట్టులో వందన సభ్యురాలిగా ఉంది.

'బరువెక్కిన హృదయంతో నేను అంతర్జాతీయ హాకీ నుంచి రిటైర్మెంట్ తీసుకుంటున్నానని ప్రకటిస్తున్నా. నాలో ఇంకా ఆడే సత్తా లేదనిగానీ, నాలో ఆడాలనే కోరిక తగ్గిపోయిందనిగానీ వీడ్కోలు నిర్ణయం తీసుకోలేదు. కెరీర్‌పరంగా ఉన్నతస్థితిలో ఉన్నపుడే అంతర్జాతీయస్థాయిలో ఆటకు గుడ్‌బై పలకాలని భావించా. అయితే హాకీ ఇండియా లీగ్‌లో ష్రాచి రార్ బెంగాల్ టైగర్స్ క్లబ్ జట్టుకు ఆడతా. నేనీ స్థాయికి చేరుకోవడానికి వెన్నంటే నిలిచి ప్రోత్సహించిన వారందరికీ ధన్యవాదాలు' అని వందన వ్యాఖ్యానించింది.

2009లో భారత సీనియర్ జట్టు తరఫున అరంగేట్రం చేసిన వందన 2020 టోక్యో ఒలింపిక్స్‌లో 'హ్యాట్రిక్' సాధించింది. తద్వారా ఒలింపిక్స్‌లో హ్యాట్రిక్ నమోదు చేసిన తొలి భారతీయ హాకీ క్రీడాకారిణిగా ఘనత వహించింది. కేంద్ర ప్రభుత్వం నుంచి 2021లో 'అర్జున అవార్డు'... 2022లో 'పద్మశ్రీ' పురస్కారం అందుకున్న వందన వరుసగా మూడు (2014లో కాంస్యం, 2018లో రజతం, 2022లో కాంస్యం) ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన భారత జట్టులో సభ్యురాలిగా ఉంది.

# పంజాబ్ ఫటాఫట్



**172 పరుగుల లక్ష్యాన్ని 16.2 ఓవర్లలో ఛేదించిన పంజాబ్ కింగ్స్**

**లక్నో సూపర్ జెయింట్స్‌పై 8 వికెట్లతో ఘనవిజయం**

**ప్రభ్‌సిమ్రన్ సింగ్ మెరుపులు**

**రాణించిన అర్ష్ దీప్ , శ్రేయస్ అయ్యర్**

లక్నో: కొత్త కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఆధ్వర్యంలో ఐపీఎల్ 18వ సీజన్‌లో అడుగు పెట్టిన పంజాబ్ కింగ్స్ వరుసగా రెండో విజయం సాధించింది. లక్నో సూపర్ జెయింట్స్ జట్టుతో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ ఎనిమిది వికెట్ల తేడాతో ఘనవిజయాన్ని అందుకుంది. 172 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్ 16.2 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 177 పరుగులు సాధించి గెలిచింది. 171 వద్ద స్కోరు సమమైనపుడు లక్నో బౌలర్ అబ్దుల్ సమద్ వేసిన బంతిని కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (30 బంతుల్లో 52 నాటౌట్‌బీ 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) సిక్స్‌గా మలిచి పంజాబ్ కింగ్స్‌ను విజయతీరానికి చేర్చాడు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' ప్రభ్‌సిమ్రన్ సింగ్ (34 బంతుల్లో 69బీ 9 ఫోర్లు, 3 సిక్స్‌లు) లక్నో బౌలర్ల భరతం పట్టి మెరుపు అర్ధసెంచరీతో అలరించాడు. ప్రభ్‌సిమ్రన్ అవుటయ్యాక వచ్చిన నేహాల్ వధేరా (25 బంతుల్లో 43 నాటౌట్‌బీ 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) కూడా దూకుడుగా ఆడటంతో పంజాబ్ ఆడుతూ పాడుతూ లక్ష్యాన్ని అందుకుంది. అంతకుముందు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన రిషభ్ పంత్ సారథ్యంలోని లక్నో జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 171 పరుగులు సాధించింది. అర్ష్ దీప్ సింగ్ (3/43) మూడు కీలక వికెట్లు పడగొట్టగా... మ్యాక్స్‌వెల్, ఫెర్గూసన్, యాన్సెన్, చహల్‌లకు ఒక్కో వికెట్ దక్కింది. లక్నో జట్టుకు ఆశించిన ఆరంభం దక్కలేదు. పవర్‌ప్లే ఆరు ఓవర్లు ముగిసేసరికి లక్నో టాప్%-%3 బ్యాటర్లను కోల్పోయింది. మిచెల్ మార్ష్ (0) ఖాతా తెరవకుండానే వెనుదిరగ్గా... పంత్ 2 పరుగులతో నిరాశపరిచాడు. క్రీజులో నిలదొక్కుకున్న దశలో మార్క్‌రమ్‌ను ఫెర్గూసన్ బౌల్డ్ చేశాడు. ఆ తర్వాత పూరన్ (30 బంతుల్లో 44బీ 5 ఫోర్లు, 2 సిక్స్‌లు), ఆయుశ్ బదోని (33 బంతుల్లో 41బీ 1 ఫోర్, 3 సిక్స్‌లు) ఆటతో లక్నో స్కోరు 100 దాటింది. చివర్లో సమద్ (12 బంతుల్లో 27బీ 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) మెరిపించడంతో లక్నో జట్టు ప్రత్యర్థి కి గౌరవప్రద లక్ష్యాన్ని నిర్దేశించింది. ఛేజింగ్‌లో ఆరంభంలోనే ఆర్య వికెట్ కోల్పోయినా పంజాబ్ వెనక్కి తగ్గలేదు. లక్నో బౌలర్లపై ప్రభ్‌సిమ్రన్, అయ్యర్ ఎదురుదాడికి దిగి స్కోరు బోర్డును పరుగెత్తించారు. ముఖ్యంగా ప్రభ్‌సిమ్రన్ కళ్లు చెదిరే షాట్‌లతో అలరించాడు. శార్దుల్ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్లో 4,6 కొట్టిన ప్రభ్‌సిమ్రన్... రవి బిష్ణోయ్ వేసిన ఆరో ఓవర్లో 4,4,6తో మెరిశాడు. అదే జోరులో 23 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఇన్నింగ్స్‌లో 11వ ఓవర్ తొలి బంతికి ప్రభ్‌సిమ్రన్ ఇన్నింగ్స్‌కు తెరపడింది. దిగ్వేశ్ వేసిన బంతిని డీప్ మిడ్‌వికెట్ వైపు ప్రభ్‌సిమ్రన్ షాట్ ఆడగా... ఆయుశ్ బదోని క్యాచ్ తీసుకొని బౌండరీ లైను వద్ద బ్యాలెన్స్ కోల్పోయి బంతిని గాల్లోకి విసిరాడు.

డీప్ స్క్వేర్ లెగ్ వద్ద నుంచి వచ్చిన రవి బిష్ణోయ్ గాల్లో ఉన్న బంతిని పట్టుకోవడంతో ప్రభ్‌సిమ్రన్ పెవిలియన్ చేరుకున్నాడు. ప్రభ్‌సిమ్రన్ వెనుదిరిగాక వచ్చిన నేహల్ కూడా బ్యాట్ ఝుళిపించడంతో పంజాబ్ 17వ ఓవర్లోనే విజయాన్ని అందుకుంది.


స్కోరు వివరాలు

లక్నో సూపర్ జెయింట్స్ ఇన్నింగ్స్: మార్క్‌రమ్ (బి) ఫెర్గూసన్ 28బీ మిచెల్ మార్ష్ (సి) యాన్సెన్ (బి) అర్ష్ దీప్ సింగ్ 0బీ నికోలస్ పూరన్ (సి) మ్యాక్స్‌వెల్ (బి) చహల్ 44బీ రిషభ్ పంత్ (సి) చహల్ (బి) మ్యాక్స్‌వెల్ 2బీ ఆయుశ్ బదోని (సి) మ్యాక్స్‌వెల్ (బి) అర్ష్ దీప్ సింగ్ 41బీ డేవిడ్ మిల్లర్ (సి) ప్రభ్‌సిమ్రన్ సింగ్ (బి) యాన్సెన్ 19బీ అబ్దుల్ సమద్ (సి) ఆర్య (బి) అర్ష్ దీప్ సింగ్ 27బీ శార్దుల్ ఠాకూర్ (నాటౌట్) 3బీ అవేశ్ ఖాన్ (నాటౌట్) 0బీ ఎక్స్‌ట్రాలు 7బీ మొత్తం (20 ఓవర్లలో 7 వికెట్లకు) 171. వికెట్ల పతనం: 1%-1, 2-32, 3-35, 4-89, 5-119, 6-166, 7-%167. బౌలింగ్: అర్ష్ దీప్ సింగ్ 4%-0-43-%3, ఫెర్గూసన్ 3%-0-26-%1, మ్యాక్స్‌వెల్ 3%-0-22-%1, మార్కో యాన్సెన్ 4%-0-28-%1, స్టొయినిస్ 2%-0-15-%0, యుజువేంద్ర చహల్ 4%-0-36-1.

పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్: ప్రియాంశ్ ఆర్య (సి) శార్దుల్ ఠాకూర్ (బి) దిగ్వేశ్ రాఠి 8బీ ప్రభ్‌సిమ్రన్ సింగ్ (సి) రవి బిష్ణోయ్ (బి) దిగ్వేశ్ రాఠి 69బీ శ్రేయస్ అయ్యర్ (నాటౌట్) 52బీ నేహాల్ వధేరా (నాటౌట్) 43బీ ఎక్స్‌ట్రాలు 5బీ మొత్తం (16.2 ఓవర్లలో 2 వికెట్లకు) 177. వికెట్ల పతనం: 1%-26, 2-%110. బౌలింగ్: శార్దుల్ ఠాకూర్ 3%-0-39-%0, అవేశ్ ఖాన్ 3%-0-30-%0, దిగ్వేశ్ రాఠి 4%-0-30-%2, రవి బిష్ణోయ్ 3%-0-43-%0, మణిమారన్ సిద్ధార్థ్ 3%-0-28-%0, అబ్దుల్ సమద్ 0.2%-0-6-0.

# సినిమా చిత్రం

## మెగా హీరోల రెండు సినిమాలు.. క్లారిటీ వచ్చేదెప్పుడో?

మెగా ఫ్యామిలీకి చెందిన హీరోలంతా తమ సినిమాలతో బిజీ బిజీగా గడుపుతున్న విషయం తెలిసిందే. షూటింగ్స్ లో పాల్గొంటూ మూవీస్ ను కంప్లీట్ చేస్తున్నారు. థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. అదే సమయంలో తమ అభిమాన హీరోల చిత్రాల కోసం ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు ఫ్యాన్స్.

అయితే మెగా ఫ్యామిలీకి చెందిన ఇద్దరు బడా హీరోల రెండు సినిమాల రిలీజ్ విషయంలో ఇంకా క్లారిటీ రావడం లేదని చెప్పాలి. ఇప్పటికే ఆ సినిమాల రిలీజ్ వాయిదా పడినా.. కొత్త విడుదల తేదీలపై మాత్రం అందరిలో సందిగ్ధత నెలకొంది. అవే మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు చిత్రాలు.

వశిష్ట దర్శకత్వం వహిస్తున్న విశ్వంభర.. మూవీ నిజానికి సంక్రాంతి కానుకగా రిలీజ్ కావాల్సి ఉంది. కానీ కొన్ని కారణాల వల్ల వేసవికి వాయిదా పడింది. దీంతో టాలీవుడ్ లక్కీ డేట్ మే 9వ తేదీన సినిమా రిలీజ్ అవుతుందని అంచనా వేశారు. రీసెంట్ గా ప్రకటన కూడా వస్తుందని అనుకున్నారు. కానీ అలా ఏం జరగలేదు.ఇప్పటికే షూటింగ్ పూర్తి కాగా.. ప్రస్తుతం చిరు తన అప్ కమింగ్ మూవీతో బిజీ అయిపోయారు. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా పూజా కార్యక్రమాలు ఇటీవల జరిగాయి. కానీ విశ్వంభర రిలీజ్ పై క్లారిటీ లేదు. డిజిటల్ రైట్స్ డీల్ సెట్ అయ్యాకే మూవీ విడుదల తేదీ కన్ఫర్మ్ అవుతుందని ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతోంది.మరోవైపు, హరిహర వీరమల్లు మూవీ స్టార్ట్ అయ్యి చాలా ఏళ్లు అవుతుంది. పలు కారణాల వల్ల సినిమా బాగా లేట్ అయింది. ఆ తర్వాత పవన్ కళ్యాణ్.. ఆంధ్ర రాజకీయాల్లో బిజీగా మారడంతో మూవీ హోల్డ్ లోకి వెళ్ళిపోయింది. రీసెంట్ గా కొద్ది రోజుల క్రితం షూటింగ్ రీస్టార్ట్ అయింది. శరవేగంగా చిత్రీకరణను చేశారు మేకర్స్.కానీ పూర్తి చేయడానికి మరో 12 రోజుల పాటు పవన్ డేట్స్ ఇవ్వాల్సి ఉందట. అయితే నిజానికి హరిహర వీరమల్లు.. మార్చి 28న రిలీజ్ కావాల్సి ఉంది. కానీ మే9కి వాయిదా వేశారు మేకర్స్. ఇప్పుడు ఆ డేట్ న కూడా సినిమా రిలీజ్ అవ్వదేమోనని అంతా అనుమానపడుతున్నారు. మళ్లీ వాయిదా పడుతుందని అంటున్నారు.మే 9న నితిన్ తమ్ముడు, శ్రీ విష్ణు సింగిల్, బెల్లంకొండ శ్రీనివాస్ భైరవం సినిమాలు రిలీజ్ కానున్నాయి. దీంతో హరిహర వీరమల్లు.. మే నుంచి కూడా పోస్ట్ పోన్ అవుతుందని చెబుతున్నారు. మొత్తానికి విశ్వంభర, హరిహర వీరమల్లు చిత్రాల రిలీజ్ విషయంలో ఇంకా క్లారిటీ లేనట్లే. మరేం జరుగుతుందో వేచి చూడాలి.

## 60లో 30 ఆయనకే ఇచ్చారట..!




'తంగలాన్' నిరాశ పరచడంతో విక్రమ్ ఫ్యాన్స్ 'వీర ధీర శూర 2' సినిమాపై చాలా అంచనాలు పెంచుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా విక్రమ్‌కి టైం కలిసి రావడం లేదు. ఎంత కష్టపడ్డా ఫలితం దక్కడం లేదు. ప్రతి సినిమాకి పడ్డ కష్టం బూడిదలో పోసిన పన్నీరు అవుతుంది. దాంతో వీర ధీర శూర సినిమా ఫలితం ఎలా ఉంటుందా అనే అనుమానాలు కొందరు వ్యక్తం చేస్తే, కొందరు ఫ్యాన్స్ మాత్రం ఈ సినిమాపై చాలా నమ్మకంతో ఎదురు చూశారు. విక్రమ్ తన ప్రతి సినిమాకు ఎలా అయితే కష్టపడుతాడో ఈ సినిమా కోసం కూడా కష్టపడ్డాడు. అయితే మరోసారి విక్రమ్‌కి బ్యాడ్ టైం కంటిన్యూ అయింది. ఈ సినిమా ఆర్థిక ఇబ్బందుల కారణంగా విడుదల సమయంలో కాస్త ఇబ్బందులు ఎదుర్కొంది. 'వీర ధీర శూర 2' సినిమా ఆర్థిక ఇబ్బందుల కారణంగా విడుదల రోజు కోర్ట్ స్టేను ఎదుర్కోవాల్సి వచ్చింది. అయితే నిర్మాతలు వేగంగా స్పందించడంతో ఆ రోజు సాయంత్రం వరకు స్టే ఎత్తి వేయడం, థియేటర్‌లో సినిమా రిలీజ్ కావడం జరిగింది. వీర ధీర శూర 2 సినిమాకు ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదురయ్యాయి అనే ప్రచారం జరిగిన నేపథ్యంలో అసలు ఈ సినిమా బడ్జెట్ ఎంత అనే చర్చ మొదలైంది. చిత్ర యూనిట్ సభ్యులు ఇటీవల బడ్జెట్‌తో పాటు విక్రమ్ పారితోషికం, ఇతర సినిమా మేకింగ్ కాస్ట్ గురించి అనధికారికంగా చెప్పుకొచ్చారు. ఆఫ్ ది రికార్డ్ లెక్కల ప్రకారం వీర ధీర శూర 2 సినిమా కోసం నిర్మాతలు రూ.60 కోట్లు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. ఈ సినిమా కోసం ఖర్చు చేసిన మొత్తం రూ.60 కోట్లలో విక్రమ్‌కి పారితోషికంగా రూ.30 కోట్లు ఇచ్చారని తెలుస్తోంది. మిగిలిన రూ.30 కోట్లతో ఇతర నటీ నటుల పారితోషికాలు ఇవ్వడంతో పాటు, సినిమా మేకింగ్‌కి ఖర్చు చేశారని తమిళ మీడియాలో కథనాలు వస్తున్నాయి. కేవలం 30 కోట్లలో నటీనటుల పారితోషికాలు, మేకింగ్ ఎలా సాధ్యం అంటూ ప్రశ్నిస్తున్నారు. మొత్తానికి ఈ సినిమా మీడియం రేంజ్ బడ్జెట్‌తో రూపొందిన కారణంగా నిర్మాతలు సేఫ్ అని కోలీవుడ్ వర్గాల్లో బలంగా టాక్ వినిపిస్తుంది. తమిళనాట సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ వచ్చిన నేపథ్యంలో మంచి వసూళ్లు నమోదు అవుతున్నాయి.

మోహన్‌లాల్ నటించిన ఎల్ 2 : ఎంపురాన్ సినిమా ఉన్నప్పటి ఉన్నకీ ఈ సినిమాకు డీసెంట్ ఓపెనింగ్స్ నమోదు అయ్యాయట. ఈ సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ దక్కిన నేపథ్యంలో ప్రిక్వెల్‌ను చేస్తామంటూ దర్శకుడు ఎస్ యు అరుణ్ కుమార్ ప్రకటించాడు. విభిన్న మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన వీర ధీర శూర 2 సినిమా విక్రమ్ ఫ్యాన్స్‌కి సంతృప్తిని కలిగించింది అని తమిళ మీడియాలో కథనాలు వస్తున్నాయి. తెలుగులోనూ విడుదలైన ఈ సినిమాకు పెద్దగా పాజిటివ్ రెస్పాన్స్ రాలేదు, దాంతో వసూళ్లు సైతం అంతంత మాత్రమే ఉన్నాయి. వరుస ఫ్లాప్స్ పడ్డా విక్రమ్ రూ.30 కోట్ల పారితోషికం అందుకోవడం ఆశ్చర్యంగా ఉందని కొందరు కామెంట్ చేస్తుంటే, యంగ్ హీరోలకు సమానంగా విక్రమ్ మరిన్ని సినిమాలు చేయాలని అభిమానులు కోరు కుంటున్నారు.

## ప్రభాస్ తో మళ్లీ బాలీవుడ్ బ్యూటీ.. సో లక్కీ

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఓవైపు మారుతి దర్శకత్వంలో రాజా సాబ్ ను.. మరోవైపు హను రాఘవపూడి డైరెక్షన్ లో పీరియాడిక్ యాక్షన్ డ్రామా కంప్లీట్ చేస్తున్నారు. త్వరలోనే ఆ రెండు సినిమాలతో థియేటర్లలో సందడి చేయనున్నారు మన డార్లింగ్. అయితే హను రాఘవపూడి మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. వరుస షెడ్యూళ్లతో మేకర్స్ చిత్రీకరణను త్వరగా పూర్తి చేసే యోచనలో ఉన్నారు. ఇప్పటికే సినిమాలో హీరోయిన్ గా కొత్త అందం ఇమాన్వీని ఫిక్స్ చేసిన విషయం తెలిసిందే. ఇన్ స్టాగ్రామ్ ఇన్ఫ్లుయెన్సర్ అయిన ఆమె.. ప్రభాస్ మూవీతో ఎంట్రీ ఇస్తోంది. ఇప్పుడు ఆ మూవీలో మరో హీరోయిన్ గా బాలీవుడ్ బ్యూటీని ఫిక్స్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. రీసెంట్ గా దిశా పటానీని మేకర్స్ సంప్రదించినట్లు వార్తలు వస్తున్నాయి. ఆమెతో చర్చలు కూడా జరిగినట్లు తెలుస్తోంది. అదే సమయంలో ఆమెను ఇప్పటికే ఫిక్స్ చేశారని మరికొందరు కామెంట్లు పెడుతున్నారు. అయితే దీనిపై మేకర్స్ క్లారిటీ ఇవ్వాల్సి ఉంది. అదే సమయంలో దిశా పటానీ ఓకే చెబితే.. ఆమె మరోసారి ప్రభాస్ తో జత కట్టినట్లు అవుద్దన్న విషయం తెలిసిందే. ఇప్పటికే కల్కి మూవీలో ప్రభాస్, దిశా పటానీ స్క్రీన్ షేర్ చేసుకున్నారు. ఇప్పుడు హను రాఘవపూడి మూవీలో మళ్లీ జోడీగా నటించనున్నట్లు సమాచారం. ఆ సినిమా తర్వాత కల్కి 2898 ఏడీ సీక్వెల్ లో కూడా ప్రభాస్, దిశా పటానీ జోడీగా సందడి చేయనున్నారని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే అందుకు దిశా ఓకే చెప్పేసిందని టాక్ వినిపిస్తోంది. త్వరలో స్టార్ట్ కానున్న షూటింగ్ లో కూడా పాల్గొనుందని తెలుస్తోంది. అలా టాలీవుడ్ లో అమ్మడు బిజీ కానుందన్నమాట. దిశా విషయానికొస్తే.. మోడలింగ్ ద్వారా సినీరంగంలోకి ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ.. మిస్ ఇండియా పోటీల్లో పాల్గొని లైమ్ లైట్ లోకి వచ్చింది. ఆ తర్వాత మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ లోఫర్ సినిమాతో టాలీవుడ్ హీరోయిన్ గా పరిచయమైంది. కానీ ఈ సినిమా ఫ్లాప్ కావడంతో బాలీవుడ్ కు షిఫ్ట్ అయిన బ్యూటీ.. కల్కి మూవీతో మళ్లీ అడుగు పెట్టింది. ఇప్పుడు ఇక్కడ మంచి అవకాశాలు అందుకుంటోంది!



## దుమ్ముదులుపుతున్న చిన్న సినిమా

కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు స్టార్ హీరో సినిమానా?, స్టార్ డైరెక్టర్ సినిమానా? అని చూడటం లేదు. చిన్న సినిమా అయినా సరే కంటెంట్ ఆలోచింపజేసే విధంగా ఉంటే ఆ సినిమాలకు బ్రహ్మరథం పడుతున్నారు. బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్నారు. ఇది చాలా సినిమాల విషయంలో రుజువైంది కూడా. తాజాగా మరోసారి చిన్న సినిమాలకు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతూ కలెక్షన్‌ల వర్షం కురిపిస్తుండటం ఆసక్తిని రేకెత్తిస్తోంది. నేచురల్ స్టార్ నాని వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై నిర్మించిన తాజా చిత్రం %-%కోర్ట్ : స్టేట్ వర్సెస్ నోబడీ%-%. ప్రియదర్శి కీలక పాత్రలో నటించగా హర్షా రోషన్, శ్రీదేవి, శివాజీ ప్రధాన పాత్రల్లో నటించారు. థియేటర్‌కి తక్కువ.ఓటీటీకి ఎక్కువ అనే కామెంట్‌లు నిర్మాణం నుంచే వినిపించినా సినిమాపై నమ్మకంతో హీరో నాని ఈ మూవీని థియేట్రికల్ రిలీజ్ చేయడం తెలిసిందే. ఎలాంటి అంచనాలు లేకుండా మార్చి 14న విడుదైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తూ విమర్శకులని విస్మయానికి గురి చేస్తోంది. పది కోట్లలోపు బడ్జెట్‌తో కొత్త దర్శకుడు రామ్ జగదీష్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఇప్పటి వరకు రూ.50 కోట్లకు పైనే రాబట్టింది. ఓవర్సీస్‌లోనూ సత్తాచాటుతూ వన్ మిలియన్‌మార్కుని దాటేసి అక్కడ కూడా దుమ్ముదులిపేస్తోంది. ఇక ఇదే తరహాలో మరో చిన్న సినిమా కూడా బాక్సాఫీస్‌ని రఫ్ఫాడించేస్తోంది. నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ నటించిన మూవీ %-%మ్యాడ్ స్క్వేర్‌ది.%-%. మ్యాడ్ మూవీకి సీక్వెల్‌గా రూపొందిన ఈ సినిమా మార్చి 28న ప్రేక్షకుల ముందుకొచ్చిం లాజిక్‌లతో సంబంధంలేకుండా ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంటూ బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. లడ్డుగాని పెళ్లి నేపథ్యంలో సాగే వినోదాత్మక కథగా ఆద్యంత యూత్ ఫుల్ ఎంటర్ టైనర్‌గా దర్శకుడు కళ్యాణ్ శంకర్ రూపొందించారు. రిలీజ్ రోజు మిక్స్డ్ టాక్‌ని సొంతం చేసుకున్న ఈ మూవీ తొలి రోజు వసూళ్లతో ఆశ్చర్యపరిచింది. ఇప్పటి వరకు ఈ సినిమా వరల్డ్ వైడ్‌గా 60 కోట్లకు పైనే రాబట్టడం విశేషం. ఇలా చిన్న సినిమాలుగా విడుదలై వరల్డ్ వైడ్‌గా ఈ రెండు సినిమాలు కాసుల వర్షం కురిపిస్తుండటంతో చిన్న సినిమాల నిర్మాతలు మరింత జోష్‌తో మరిన్ని చిన్న చిత్రాలని నిర్మించడానికి ముందుకొస్తుండటం విశేషం.




## అందమైన స్టైలిష్ బేబమ్మ!



ఉప్పెన సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతి శెట్టి. మొదటి సినిమా సూపర్ హిట్ కావడంతో ఒక్కసారిగా టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్స్ సరసన నిలిచింది. మొదటి సినిమా సూపర్ హిట్ కావడంతో అర డజనుకు పైగా సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకుంది. ఉప్పెన తర్వాత కూడా ఈమె నటించిన రెండు మూడు సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. కానీ ఆ తర్వాత నుంచి ఈమె డౌన్ ఫాల్ మొదలైంది. తక్కువ సమయంలోనే ఈ అమ్మడి యొక్క క్రేజ్ తగ్గింది. ఇటీవల ఈమెకు తెలుగులో సినిమా ఛాన్స్‌లే దక్కడం లేదు. అయితే తమిళ్, మలయాళంలో ఈమె సినిమాలు చేస్తోంది. తెలుగులో చివరగా ఈమె శర్వానంద్‌తో కలిసి మనమే సినిమాతో వచ్చింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరచింది. అయితే ఓటీటీలో ఈ సినిమాకు మంచి స్పందన దక్కింది. సోషల్ మీడియాలో కృతి శెట్టికి మంచి ఫాలోయింగ్ ఉంది. ఈమె నటించిన సినిమాల వల్ల కంటే సోషల్ మీడియాలో అందమైన ఫోటోలను షేర్ చేయడం వల్ల వార్తల్లో నిలుస్తుంది. దాదాపుగా 9 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో కలిగి ఉన్న ఈమె తన ఫాలోవర్స్ కోసం అందమైన ఫోటోలను రెగ్యులర్‌గా షేర్ చేయడం మనం చూస్తూనే ఉంటాం. తాజాగా మరోసారి ఈమె తన అందమైన స్టైలిష్ లుక్ ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలిచింది. ఒక అవార్డ్ వేడుకలో కృతి శెట్టి ఈ స్టైలిష్ ఔట్ ఫిట్‌లో కనిపించింది. బోల్డెన్ కలర్‌లో టాప్‌తో బ్లాక్ కలర్ బోటమ్‌తో కృతి శెట్టి ఆకట్టుకుంది. పెద్దగా స్కిన్ షో చేయకుండానే చూపించాల్సినంత చూపిస్తూ ఆకట్టుకున్న కృతి శెట్టి ఫోటోలు ఎప్పటిలాగే వైరల్ అవుతున్నాయి. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ ఈమె సొంతం అంటూ ఉంటారు. ఈ ఫోటోల్లో మరోసారి కృతి శెట్టి తన అందమైన రూపంతో సర్‌ప్రైజ్ చేసింది. ఆకట్టుకునే ఈ ఫోటలతో కృతి శెట్టి మళ్లో ఆఫరికొన్ని సినిమార్లు దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి అంటూ నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు.

ఉప్పెన సినిమాలో బేబమ్మ పాత్రలో కనిపించిన కృతి శెట్టి తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లో మంచి గుర్తింపు దక్కించుకుంది. అంతలోనే వరుస ఫ్లాప్స్ కారణంగా ఆఫర్లు కోల్పోయింది. ప్రస్తుతం మలయాళం, తమిళ్‌లో చేస్తున్న సినిమాల కారణంగా మరోసారి టాలీవుడ్‌లో ఆఫర్లు దక్కించుకుంటుందేమో చూడాలి. ఇలాంటి అందమైన ఫోటో షూట్స్ కారణంగా చాలా మంది హీరోయిన్స్ పోయిన ఆఫర్లను సొంతం చేసుకున్నారు. కనుక ఈమె సైతం మళ్లీ టాలీవుడ్ నుంచి పిలుపు రావాలంటే ఇలాంటి అందమైన స్టైలిష్ ఫోటో షూట్స్‌ను షేర్ చేయాల్సిన అవసరం ఉందని అభిమానులు కామెంట్ చేస్తున్నారు.

## నానికి రిస్క్ లు అలవాటే కదా..?

ఈ మధ్యనే నిర్మాతగా కోర్ట్ సినిమాతో సూపర్ హిట్ అందుకున్నాడు న్యాచురల్ స్టార్ నాని. ఓ పక్క హీరోగా సక్సెస్ ఫుల్ సినిమాలు అందిస్తూ మరోపక్క నిర్మాతగా కూడా తన అభిరుచికి తగిన సినిమాలు చేస్తుంది. హీరోగా నిర్మాతగా నాని డబుల్ రోల్ పరిశ్రమకు ఎంతో సపోర్ట్ గా ఉంటుంది. సినిమా విషయంలో నాని తీసుకునే కొన్ని నిర్ణయాలు కాస్త సాహసోపేతంగా ఉన్నా అందుకు తగినట్టుగానే ఫలితాలు ఉంటాయి.కోర్ట్ సినిమా ఈ రేంజ్ సక్సెస్ అయ్యింది అంటే అది నాని వల్లే. ఎందుకంటే నాని నిర్మించాడు కాబట్టే ఆ సినిమా ఇంతగా జనాల్లోకి వెళ్లింది. ప్రియదర్శి తప్ప అందులో పెద్దగా తెలిసిన నటులు కూడా లేరు కానీ నాని బ్రాండ్ తో వచ్చిన సినిమా కాబట్టి 50 కోట్ల మార్క్ కలెక్షన్స్ రాబట్టింది. ఇక నిన్నటి దాకా కోర్ట్ పనుల్లో బిజీగా ఉన్న నాని నెక్స్ట్ రిలీజ్ హిట్ 3 మీద ఫోకస్ పెట్టాడు. శైలేష్ కొలను డైరెక్ట్ చేసిన హిట్ థర్డ్ ఫ్రాంచైజ్ సినిమాకు ఆడియన్స్ లో మంచి బజ్ ఉంది. రీసెంట్ గా రిలీజైన ఈ సినిమా టీజర్ అంచనాలు పెంచింది. ఐతే ఈ సినిమా తర్వాత నాని శ్రీకాంత్ ఓదెలతో చేస్తున్న ప్యారడైజ్ సినిమా విషయంలో మరోసారి రిస్క్ చేస్తున్నట్టు తెలుస్తుంది. నానికి రిస్క్ అలవాటేగా అనుకోవచ్చు.. ఇంతకీ ప్యారడైజ్ విషయంలో నాని ఏం చేస్తున్నాడు అంటే. పాన్ ఇండియా లెవెల్లో రిలీజ్ ప్లాన్ చేస్తున్న ఈ సినిమాలో హీరోయిన్ గా ఒక కొత్త అమ్మాయికి ఛాన్స్ ఇస్తున్నారట.యికి ఛాన్స్ అంటే తెలుగులో కొత్త కానీ ఆల్రెడీ వేరే భాషల్లో సక్సెస్ ఫుల్ సినిమాలు చేసిన కథానాయికనే తెస్తున్నారట. ప్యారడైజ్ సినిమా నాని కెరీర్ లోనే హైయెస్ట్ బడ్జెట్ తో వస్తున్న సినిమా. ఈ సినిమా విషయంలో ప్రతి నిర్ణయం సినిమా మీద ఎఫెక్ట్ పడేలా చేస్తుంది. అలాంటిది నాని ఇలా కొత్త హీరోయిన్ తో చేయడం కాస్త రిస్కే అని చెప్పొచ్చు. ఐతే ఆల్రెడీ సౌత్ లో ఉన్న హీరోయిన్స్ అందరితో జత కట్టిన నాని మళ్లీ వాళ్లను రిపీట్ చేయడం ఇష్టం లేకనే ఈ నిర్ణయం తీసుకున్నాడని తెలుస్తుంది. ఐతే కంటెంట్ మీద నమ్మకంతో సినిమాలు చేసే నాని ఎలాంటి డెసిషన్ తీసుకున్నా నెక్స్ట్ లెవెల్ అనేలా ఉంటుంది. మరి ప్యారడైజ్ విషయంలో తన నిర్ణయం ఎలా ఉండబోతుందో చూడాలి.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620